
www.andhrajyothy.com
# ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
గురువారం 3 ఆగస్టు 2017



# ఆయకట్టు ఫర్ సేల్!

- హెచ్చెల్సీ భూములకు నీటి కష్టాలు
- రెండేళ్లుగా టీబీ డ్యామ్‌లో క్షీణించిన లభ్యత
- పొలాలకు తగ్గుతున్న డిమాండ్
- సాగుకు ముందుకురాని కౌలు రైతులు
- పడిపోతున్న భూముల ధరలు
- అమ్మేందుకు సిద్ధపడుతున్న యజమానులు
- కొనేందుకు ఆసక్తి చూపని రైతులు

9



## సాంకేతిక సమస్యలతో..

# బ్రేక్

ఆలస్యానికి చెక్ పెట్టాల్సిన సాంకేతికత.. అమలులో చతికిలపడుతోంది. వేగాన్ని అందిపుచ్చుకోవడానికి చేస్తున్న ప్రయత్నం.. నీరుగారిపోతోంది. ఆరంభ శూరత్వం లాగా తయారవుతోంది. అధికారుల పర్య వేక్షణ లేకపోవడంతో కింది స్థాయి సిబ్బంది ఇష్టారాజ్యంగా మారుతోంది. పింఛన్ల పంపిణీ, రేషన్ పంపిణీ.. ఏదైనా సమస్య ఒకటే. సర్వర్ డౌన్. కొత్త వర్షన్ తెచ్చినా సాంకేతిక సమస్య తలెత్తుతోంది. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని అంచనా వేయకుండానే కొత్త వర్షన్ తెస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. చివరికి లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నారు. నిన్న పింఛన్ల పంపిణీలోనూ, తాజాగా రేషన్ పంపిణీలోనూ సర్వర్ సమస్య తలెత్తింది. రైతు రథం పథకానికి బ్రేక్ పడింది.

## సర్వర్ డౌన్

- సరుకుల సరఫరాకు అంతరాయం
- తొలి రెండు రోజుల్లో లబ్ధిదారులకు నరకం
- డీలర్లపై శాపనార్థాలు
- వర్షన్ అప్‌డేట్ చేసినా ఫలితం శూన్యం
- పట్టించుకోని ఉన్నతాధికారులు



**అనంతపురం కలెక్టరేట్:** నిత్యావసర సరుకుల పంపిణీకి బ్రేక్ పడింది. సర్వర్ పూర్తిస్థాయిలో డౌన్ కావడమే ఇందుకు కారణం. ప్రతి నెలా మొదటి పక్షం రోజుల్లోగా పూర్తిస్థాయిలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాల్సి ఉంది. అందులోనూ తొలి రెండు, మూడు రోజుల్లో 50 శాతానికిపైగా సరుకులు పంపిణీ చేస్తూ వస్తున్నారు. రెండు నెలలుగా సవ్యంగా సాగిన సరుకుల పంపిణీ ఈ నెలారంభం నుంచి ఆగిపోయింది. జిల్లావ్యాప్తంగా 2,970 ఎఫ్‌పీ షాపులు నడుస్తున్నాయి. వీటి పరిధిలో 12.62 లక్షల రేషన్‌కార్డులున్నాయి. ప్రతి నెలా జిల్లాకు 14,805 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం, ఏఏవై కార్డులకు 3,737 మెట్రిక్ టన్నులు, ఏపీ రైస్ కింద 8.3 మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా అవుతోంది. సర్వర్ వర్షన్ మార్చడంతోనే సమస్య ఉత్పన్నమైందని సంబంధిత అధికారులు ... మిగతా 6లో

## 'రైతు రథం' దరఖాస్తుల స్వీకరణ నిలిపివేత

- ఆన్‌లైన్‌లో సబ్సిడీ ధర, రైతు కట్టాల్సిన సొమ్ము వివరాల గల్లంతు
- అదనపు పరికరాల ఊసేలేని వైనం
- పునరుద్ధరణలో తీవ్ర జాప్యం..
- ఆందోళనలో అన్నదాతలు



**అనంతపురం కలెక్టరేట్:** వ్యవసాయ ఉన్నతాధికారుల అనాలోచిత నిర్ణయాల మూలంగా 'రైతు రథం' దరఖాస్తుల స్వీకరణకు బ్రేక్ పడింది. జిల్లాకు 520 ట్రాక్టర్లు మంజూరు చేశారు. నియోజకవర్గాల వారీగా ట్రాక్టర్లు కేటాయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అనంతపురం నియోజకవర్గంలో రైతులు లేరు. కాబట్టి ఈ నియోజకవర్గాన్ని మినహాయించారు. మిగిలిన 13 నియోజకవర్గాలకు ఒక్కో నియోజకవర్గానికి 40 చొప్పున ట్రాక్టర్లు కేటాయించారు. ఎనిమిది రోజుల క్రితం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. సాంకేతిక సమస్యల వల్ల మూడు రోజులుగా ఆ కేంద్రాల్లో రైతు రథం దరఖాస్తుల స్వీకరణ నిలుపుదల చేశారు. రైతులకు ఇష్టమైన కంపెనీ ట్రాక్టర్, అదనపు పరికరాన్ని ఎన్నుకోవచ్చుననే వెసులుబాటు కల్పించారు. అయితే ఆన్‌లైన్‌లో ... మిగతా 6లో

## రోడ్డు ప్రమాదాలతో
# కుటుంబాలు ఛిన్నాభిన్నం

- నిలువరిద్దాం.. ప్రాణాలు కాపాడదాం
- డీఐజీ ప్రభాకర్‌రావు
- రోడ్డు భద్రతపై అధికారులతో సమీక్ష

12



మాట్లాడుతున్న డీఐజీ ప్రభాకర్‌రావు

## నీ(వ్‌)ళ్ల చదువులిలా..!



తనకల్లు మండలం చెన్నరాయస్వామి గుడి ప్రాజెక్టు వద్ద ఉన్న గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నీళ్ల కోసం బారులు తీరిన విద్యార్థినులు

16

7,041 మంది ఉపాధ్యాయులకు
## స్థానచలనం

12

- జడ్పీ టీచర్లు 6,808 మంది..
- ప్రభుత్వ టీచర్లు 233 మంది బదిలీ

నేడు పండిట్లకు ప్రమోషన్లు : డీఈఓ

వివరాలు 3లో...

### సీమ వార్తా కథనాలకు
## హనుమంతరావు అవార్డు
### సెప్టెంబరు 1 లోగా దరఖాస్తులు పంపాలి

**తిరుపతి:** జర్నలిజంలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన కథనాలకు ఏటా ఇచ్చే పరిగి హనుమంతరావు అవార్డు కోసం 2017 సంవత్సరానికి దరఖాస్తులు కోరుతున్నట్టు పరిగి హనుమంతరావు ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది. రాయలసీమ ప్రాంతానికి చెందిన మానవీయ కథనాలు, బతుకు పోరాటం, పర్యావరణం, గ్రామీణ పేదరికం వంటి అంశాలమీద రాసిన వార్తా కథనాలను పరిశీలనకు పంపవచ్చు. 2016లో ప్రచురితమైన కథనాలను మాత్రమే అవార్డు పరిశీలనకు అర్హమైనవిగా పరిగణిస్తారు. అచ్చు లేదా ఆన్‌లైన్ పత్రికల్లో ప్రచురితమైన కథనాలు పరిశీలనకు పంపవచ్చు. అవార్డు కింది 50 వేల రూపాయల నగదు, జ్ఞాపిక ఇస్తారు. సెప్టెంబరు 1 లోగా కథనాలను కింది చిరునామాకు పంపాలి. పిఆర్ రావు, 131/1, ఫస్ట్ ఫ్లోర్, బిట్వీన్ నైన్త్ అండ్ టెన్త్ క్రాస్, మార్గోసా రోడ్, మల్లేశ్వరం, బెంగళూరు 560003. ఇతర వివరాల కోసం journalismawards2017@gmail.com ను సంప్రదించవచ్చు.

### ఓటు నమోదుకు
### 29,099 మంది దరఖాస్తు

**అనంతపురం కలెక్టరేట్:** ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 29,099 మంది యువత ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు.. గత నెలలో జిల్లాలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు కలిగిన 29,099 మంది, 19 సంవత్సరాలపైబడిన వారు 24,718మంది, ఫారం -7 అభ్యంతరాలు 6,905మంది, ఫారం -8 తప్పుల సవరణలకు 4713మంది, ఫారం 8ఏ ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి బదిలీ కోసం 751 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈనెలాఖరు వరకు వచ్చిన దరఖాస్తులపై విచారణ చేసి జాబితాలోకి ఎక్కించనున్నట్లు డీఆర్‌ఓ మల్లీశ్వరి తెలిపారు.

### రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో...
# మజ్దూర్ యూనియన్ జయకేతనం
### కార్యదర్శిగా మేఘశ్యాం ఎన్నిక

**గుంతకల్లు:** స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ జయకేతనం ఎగురవేసింది. బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ రైల్వే ఇన్‌స్టిట్యూట్ పాలక వర్గం ఏర్పాటుకు ఎన్నికలు నిర్వహించారు. సాయంత్రం నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించగా మజ్దూర్ యూనియన్ అభ్యర్థులైన మేఘశ్యాం కార్యదర్శిగా, గిరిమోహన్ కోశాధికారిగా గెలుపొందారు. రెండేళ్లపాటు అధికారంలో ఉండే పాలకవర్గానికి ఎన్నికలు నిర్వహించగా మజ్దూర్ యూనియన్, ఎంప్లాయీస్ సంఘ్ నాయకులు వాటిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహించాయి. సంయుక్త కార్యదర్శి, నాలుగు కార్యవర్గ సభ్యుల పదవులు ఏకగ్రీవం కాగా, కార్యదర్శి, కోశాధికారి, ఇద్దరు కార్యవర్గ సభ్యుల పదవుల కోసం ఓటింగ్ నిర్వహించారు. బుధవారం ఉదయం నియమిత ఎన్నికల ముఖ్య అధికారి ఏపీఓ సెంథిల్ కుమార్ పర్యవేక్షణలో పోలింగ్ ప్రారంభించి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించారు. మొత్తం 1,243 ఓట్లుండగా, 1015 ఓట్లు పోలయ్యాయి. కీలకమైన కార్యదర్శి పోస్టుకు 1015 ఓట్లకుగానూ యూనియన్ అభ్యర్థి అయిన మేఘశ్యాంకు 628 ఓట్లురాగా, సంఘ్ అభ్యర్థి సోమశేఖర్‌కు 372 ఓట్లు వచ్చాయి. 15 ఓట్లు ఇన్‌వ్యాలిడ్ కాగా మేఘశ్యాం తన పోటీదారుడిపై 256 ఓట్ల మెజారిటీతో



గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తున్న యూనియన్ నాయకులు

గెలుపొందారు. కోశాధికారి పదవికి 1011 ఓట్లు పోల్‌కాగా, యూనియన్ అభ్యర్థి గిరిమోహన్‌కు 546 ఓట్లు, ఆయన ప్రత్యర్థి మల్లికార్జునకు 448 ఓట్లు లభించాయి. పదిహేడు ఓట్లు ఇన్‌వ్యాలిడ్ కాగా గిరిమోహన్ 98 ఓట్ల మెజారిటీతో గెలుపు సాధించారు. కార్యవర్గ సభ్యుడి పదవికి పోటీచేసిన సంఘ్ అభ్యర్థి ముజఫర్ 12 ఓట్లతో గెలుపొందారు. రైల్వే ఇన్‌స్టిట్యూట్ ఎన్నికల్లో తమ అభ్యర్థులు ఘనవిజయం సాధించడంతో మజ్దూర్ యూనియన్ నాయకుల ఆనందానికి అవధుల్లేకుండాపోయింది. ఎన్నికల ఫలితాలు వెలువడగానే ఔట్లు పేల్చి, డ్రమ్ములు మోగించి తమ సంతోషం వెలిబుచ్చారు. గెలుపు డిక్లరేషన్లు తీసుకుని కౌంటింగ్ హాల్ నుంచి బయటికి వచ్చిన వీరికి యూనియన్ డివిజన్ కార్యదర్శి విజయకుమార్ ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి అభినందనలతో ముంచెత్తారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ డివిజన్ ఏడీఎస్‌లు మహమ్మద్ గౌస్, మస్తాన్ వలి, బాలాజీ సింగ్, కోశాధికారి ప్రకాశ్ బాబు, నాయకుడు గరీబన్నవాజ్, ఎన్నికల అధికారులైన వెల్ఫేర్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసన్, జే శ్రీనివాసులు, బాలసుబ్రహ్మణ్యం, విజయ్, ఓఎస్‌లు సత్తార్, డేవిడ్ పాల్గొన్నారు.

#### నూతన కార్యవర్గం ఇదే..

స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు కొత్తగా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల పేర్లను డివిజన్ పర్సనల్ శాఖాధికారులు అధికారికంగా ప్రకటించారు. ఇన్‌స్టిట్యూట్ కార్యదర్శిగా మేఘశ్యాం, సంయుక్త కార్యదర్శిగా పీ ఇంతియాజ్ ఖాన్, కోశాధికారిగా కే గిరిమోహన్, కార్యవర్గ సభ్యులుగా కే ఏరీషా, పీ రాజ్‌కిరణ్, సయ్యద్ ముజఫర్, కే లక్ష్మీనారాయణ, ఎల్ శ్రీధర్, బీ ఏడుకొండలు పేర్లు ప్రకటించారు. ఈ మేరకు గెలుపొందిన అభ్యర్థులకు డిక్లరేషన్లు అందజేశారు.

## వీఆర్‌కు ఎస్‌ఐ శ్రీరామ్

**ఆంధ్రజ్యోతి, అనంతపురం:** నాలుగవ పట్టణ ఎస్‌ఐ శ్రీరామ్‌ను వీఆర్‌కు పంపారు. ఈ మేరకు డీఐజీ ప్రభాకర్ రావు బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీచేశారు. కళ్యాణదుర్గం రోడ్డులో ఓ వ్యక్తికి వ్యాపార సముదాయాలున్నాయి. అందులో ఓ దుకాణం అద్దెకు తీసుకున్న వ్యక్తి 7 నెలలుగా అద్దె చెల్లించకపోవడంతో ఆ వ్యాపార సముదాయాల యజమాని నాలుగవ పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. అతడి ఫిర్యాదు మేరకు అద్దెకు ఉంటున్న దుకాణదారుడిని స్టేషన్‌కు పిలిపించి తనదైన శైలిలో హెచ్చరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఆ దుకాణదారుడు ఎస్‌ఐపై డీఐజీకి ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్‌ఐపై విచారణ చేపట్టి.. వీఆర్‌కు పంపుతూ నిర్ణయం తీసుకున్నారు.

### ప్రభుత్వ వైద్యకళాశాలలో 88 మందికి ప్రవేశం
#### చివరి రోజు 8 మంది చేరిక
#### మిగిలిన 12 సీట్లు తదుపరి కౌన్సెలింగ్‌లో భర్తీ

**అనంతపురం వైద్యం:** స్థానిక ప్రభుత్వ వైద్యకళాశాలలో 2017-18 ఎంబీబీఎస్ వైద్య విద్యాసంవత్సరానికి సంబంధిదించి కళాశాలలో 100 సీట్లు ఉండగా.. 88 మంది మాత్రమే గడువులోపు ప్రవేశం పొందారు. చివరి రోజు బుధవారం 8 మంది చేరగా.. మొత్తం 88 మంది ప్రవేశం పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. అందులో భాగంగా మిగిలిన 12 సీట్లు తదుపరి కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేస్తారన్నారు. కళాశాలలో ప్రవేశం పొందిన వైద్యవిద్యార్థుల వివరాలను ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి పంపినట్లు ఆయన తెలియజేశారు.

### కసాపురంలో...
## పవిత్రోత్సవాలు ప్రారంభం

**గుంతకల్లురూరల్:** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం సాయంత్రం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మూలవిరాట్టుకు గంగాభిషేకం, పంచామృతాభిషేకాలు, విశేషపుష్పాలతో అలంకరణ, బంగారు కవచ ధారణ, వజ్ర కిరీటంతో ప్రత్యేక అలంకరణ చేశారు. తమిళనాడు రాష్ట్రం కుంభకోణం నుంచి తీసుకువచ్చిన పవిత్రాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మూలవిరాట్టు వద్ద వాటిని ఉంచి పూజలు చేశారు. అనంతరం యాగశాలలో పవిత్రోత్సవ పూజలు చేశారు. ఈ ఉత్సవాలను ఏడాదికి ఒకసారి నిర్వహించి ఆలయ దోష పరిహరణ, అంటు తొలగించడం ఆనవాయితీ అని ఆలయ ప్రధాన అర్చకుడు గరుడాచార్యులు పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ఈ పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్‌గౌడ్, ఆలయ ఈఓ ముత్యాలరావు, ఏఈఓ మధు, సూపరిటెండెంట్ వెంకటేశ్వర్లు, వేదపండితులు అనంత పద్మనాభశర్మ, రామకృష్ణ అవధాని, అర్చకులు అనంతచార్యులు, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సుగుణమ్మ, సభ్యులు తలారి రామలింగ, జగదీష్ ప్రసాద్, కందుల ప్రసాద్‌రెడ్డి, విజయలక్ష్మి, చెల్లూరి నరసింహులు, గుడిపాటి ఆంజనేయులు, కౌన్సిలర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ వేమన, తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం ఆలయ సమాచారం ఖాద్రి

**కసాపురం:** శ్రావణమాసాన్ని పురస్కరించుకుని కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మధ్యాహ్నం ఆలయం మూసివేత. 2 గంటలకు ఆలయంలో పూజల పునఃప్రారంభం. సాయంత్రం స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయి. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.



**ఖాద్రి:** శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 3 న గురువారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. 7.30 నుంచి 10 గంటల వరకు అభిషేకాలు ఉంటాయి. 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు స్వామివారి దర్శనం ఉంటుంది.



### మినీ లోకం




## పురం ట్రాఫిక్‌పై డీఎస్పీ ఆరా
### పటిష్టం చేయాలంటూ ఆదేశాలు

[ ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్ ]

**హిందూపురం అర్బన్:** రాష్ట్రంలోనే పారిశ్రామిక అభివృద్ధిలో ముందున్న హిందూపురం.. ట్రాఫిక్‌లో మాత్రం వెనుకవరుసలో ఉంది. గత నెల 30న 'ఈ పట్టణం పట్టేదెవరికి?' శీర్షికన ఆంధ్రజ్యోతిలో వెలువడిన కథనానికి స్పందించిన డీఎస్పీ కరీముల్లాషరీఫ్ హిందూపురంపై ప్రత్యేక దృష్టి సారించారు. ట్రాఫిక్ ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డిని పెనుకొండకు పిలిపించి సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్‌పై సమీక్షించారు. హిందూపురంలో ఎన్ని ట్రాఫిక్ జంక్షన్లున్నాయి?, ఏ సమయంలో ఎక్కువగా ట్రాఫిక్ స్తంభిస్తుంది?, దారి మళ్లింపునకు అవకాశాలున్నాయా? లేవా? అని తెలుసుకోవడంతో పాటు ఆటోలు, తోపుడు బండ్లు నడిరోడ్డుపై నిలపకుండా, భారీ వాహనాలు పగటిపూట పట్టణంలోకి ప్రవేశించకుండా చూడాలని ఆదేశించారు. ముందుగా మున్సిపల్ సిబ్బందితో కలిసి రోడ్డు అక్రమణ జరిగిన ప్రాంతాల్లో ఏవిధంగా చర్యలు తీసుకోవాలో చర్చించాలని సూచించారు. ముఖ్యంగా హిందూపురంలో 19ట్రాఫిక్ పాయింట్లు ఉండగా నలుగురు సిబ్బంది, ఆరుగురు హోమ్‌గార్డ్‌లు మాత్రమే పనిచేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడం ఇబ్బందికరంగా మారింది.

ఆర్భాటంగా

# మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

## బెస్త చలపతి ఏకగ్రీవం

**పుట్టపర్తి:** మున్సిపల్ చైర్మన్ ఎన్నికలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్భాటంగా నిర్వహించారు. చైర్మన్‌గా బెస్త చలపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో మొదట ర్యాలీ నిర్వహించారు. విద్యాధరి నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు చైర్మన్ అభ్యర్థి బెస్త చలపతితో పాటు నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. టపాసులు పేల్చుతూ, బ్యాండుమేళం వాయిస్తూ, కోలాటం ప్రదర్శిస్తూ ఆర్భాటంగా ర్యాలీ నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ఎన్నికల అధికారి, కదిరి ఆర్డీఓ వెంకటేశు కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. చైర్మన్ అభ్యర్థిగా బెస్త చలపతి పేరును వైస్ చైర్మన్ కడియాల రాము ప్రతిపాదించారు. ఆయన అభ్యర్థిత్వాన్ని 20వ వార్డు కౌన్సిలర్ సుబ్బమ్మ బలపరిచారు. మరొకరు పోటీలో లేకపోవడంతో బెస్త చలపతి చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఆర్డీఓ ప్రకటించారు. నిబంధనల ప్రకారం చైర్మన్‌గా వ్యవహరిస్తానంటూ బెస్త చలపతి ప్రమాణం చేశారు. ఒకేమాట ఒకే బాటగా కలిసిమెలిసి పుట్టపర్తి అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లె రఘునాథ రెడ్డి సూచించారు. సమావేశానికి 14 మంది టీడీపీ కౌన్సిలర్లు, ముగ్గురు వైసీపీ కౌన్సిలర్లు, ఒక కాంగ్రెస్ కౌన్సిలర్ హాజరయ్యారు. అనంతరం సదస్సు నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో పుడా చైర్మన్ కడియాల సుధాకర్, చెన్నకేశవులు, ఆదినారాయణరెడ్డి, కేశవ రెడ్డి, రామాంజనేయియులు, రామ్, లక్ష్మణ్, బెస్త సంఘం నాయకులు డాక్టర్ నాగేశ్‌బాబు, జ్యోతి కేశవ, బయన్న తదితరులు పాల్గొన్నారు.

6న అండర్-14

# జిల్లా జట్టు ఎంపిక

**అనంతపురం స్పోర్ట్స్:** ఆంధ్రా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్-14 అంతర్ జిల్లా క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్టును ఈనెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు అనంత క్రీడా గ్రామంలో ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి కేఎస్ షాహాబుద్దీన్ తెలిపారు. 1.9.2003 తరువాత పుట్టిన వారు అర్హులన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు తమ వయస్సు ధృవీకరణ పత్రం వెంట తీసుకుని, క్రికెట్ యూనిఫాం, సొంత క్రికెట్ కిట్టుతో హాజరుకావాలని తెలిపారు.

## నేడు పండిట్లకు ప్రమోషన్లు

### డీఈఓ లక్ష్మినారాయణ

**అనంతపురం అర్బన్:** పండిట్ల అప్‌గ్రేడ్ పోస్టులకు గురువారం ప్రమోషన్లు నిర్వహిస్తున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఎల్‌పీ తెలుగు, ఎల్‌పీ హిందీ, ఉర్దూ, సంస్కృతం ఉపాధ్యాయులకు సీనియారిటీ ప్రకారం ఉద్యోగోన్నతులు కల్పించనున్నట్లు తెలిపారు. జిల్లా సైన్స్‌సెంటర్‌లో ఉదయం 10 గంటలకు కౌన్సెలింగ్ ప్రారంభమవుతుందన్నారు. సీనియారిటీ జాబితాలో ఉన్న ఎల్‌పీ తెలుగు, హిందీ, సంస్కృతం, కన్నడ పండిట్లు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. శుక్రవారం రీ కౌన్సెలింగ్ నిర్వహించి బదిలీ అయిన టీచర్లకు ప్లేస్‌మెంట్లు కేటాయించనున్నట్లు తెలిపారు.

# సమస్యలు మా దృష్టికి తేకపోతే ఎలా..?

వార్డుల్లో సమస్యలకు హెచ్‌ఓడీలదే బాధ్యత

రోగులకు వసతులు కల్పిస్తాం

ఏసీలు తక్షణమే మరమ్మతు చేయిస్తాం

సూపరింటెండెంట్ జగన్నాథ్

[ ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్ ]



ఆదేశాలు జారీ చేస్తున్న సూపరింటెండెంట్ జగన్నాథ్

**అనంతపురం వైద్యం:** స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రిలోని వార్డుల్లో నెలల తరబడి సమస్యలు నెలకొని ఉంటే.. తమ దృష్టికి తీసుకురాకపోతే ఎలా అని సర్జికల్ విభాగాల వైద్యులు, వార్డు ఇన్‌చార్జిలను ఆస్పత్రి సూపరింటెండెంట్ జగన్నాథ్ హెచ్చరించారు. ఇలాగైతే చికిత్స పొందే రోగుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. 'నరకం.. అనంత సర్వజనాస్పత్రిలో బర్నింగ్ బాధ..' శీర్షికన బుధవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆయన తీవ్రంగా స్పందించారు. ఈమేరకు బుధవారం ఆయన సర్జికల్, బర్నింగ్ వార్డుల ఇన్‌చార్జి వైద్యులు, హెచ్‌ఓడీలతో ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వాస్పత్రికి అనారోగ్యంతో వచ్చేవారికి తగిన వైద్యంతో పాటు వసతులు కల్పించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాబట్టి వార్డుల్లో ఏవైనా సమస్యలుంటే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. వార్డుల్లో నెలల తరబడి ఏసీలు పనిచేయకపోవడం తదితర సమస్యలుంటే తమ దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు. బాధిత రోగులకు సకాలంలో తగిన వైద్యం అందజేయడంతో పాటు ఇతర వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏసీలకు తక్షణమే మరమ్మతులు చేయించి.. వినియోగంలోకి తెస్తామన్నారు. అలాగే అపరిశుభ్రత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఆర్‌ఎంఓ విజయమ్మ, మేనేజర్ శ్వేత పలు విభాగాల హెచ్‌ఓడీలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలి

ఏపీఎస్ఈఈ యూనియన్-372

జిల్లా అధ్యక్షకార్యదర్శులు రాఘవరెడ్డి, హర్ష

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలోని కాంట్రాక్ట్ కార్మికుల సర్వీసులను క్రమబద్ధీకరించి, తెలంగాణ తరహాలో విద్యుత్ శాఖలో విలీనం చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల 327 యూనియన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రాఘవరెడ్డి, రాఘవేంద్ర హర్ష డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఆ యూనియన్ కార్యాలయంలో యూనియన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జూలై 17న ఏపీఎస్ఈఈ యూనియన్ 327 కార్యవర్గ సమావేశం తిరుపతిలో జరిగిందన్నారు. సమావేశంలో కార్మికులు, ఉద్యోగుల సమస్యలపై చర్చించారన్నారు. ఐఆర్‌ఓ, సబ్‌స్టేషన్లలో కేవలం ఒక వాచ్‌మన్ మాత్రమే ఉన్నారన్నారు. ఒక్కరే రాత్రి, పగలు ఎంతకాలం పని చేస్తారన్నారు. తక్షణలే ప్రతి ఐఆర్‌ఓకు అదనపు వాచ్‌మన్‌ను మంజూరు చేయాలన్నారు. క్యాష్‌బాక్స్, క్యాష్ కౌంటింగ్ పరికరాలు మంజూరు చేయాలన్నారు. జూనియర్ అసిస్టెంట్, జూనియర్ లైన్‌మెన్ల కొరత కారణంగా 10 మంది చేయాల్సిన పని ఒకరితో చేయించుకుంటున్నారన్నారు. వెంటనే జూనియర్ అసిస్టెంట్, జూనియర్ లైన్‌మెన్ పోస్టులను కాంట్రాక్ట్ కార్మికులతో భర్తీ చేయాలన్నారు. ఈ డిమాండ్లపై ఈనెల 4న తిరుపతిలో ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నామన్నారు. జిల్లాలోని నాయకులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాబకాష్, కోశాధికారి శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులకు నాన్‌టేరబుల్ పట్టాలు



విద్యార్థులకు ధృవపత్రాలు అందిస్తున్న వీసీ

**జేఎన్‌టీయూ:** ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇకనుంచి నాన్ టేరబుల్ పట్టాలు ఇవ్వనున్నట్లు జేఎన్‌టీయూ ఇన్‌చార్జి వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూ అనంతపురం విశ్వవిద్యాలయంలో బుధవారం ఇన్‌చార్జి వీసీ ఆచార్య రాజగోపాల్ నూతన స్నాతకోత్సవ పట్టాల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులకు ఇవ్వబోయే స్నాతకోత్సవ పట్టాలు నూతనంగా తయారు చేయించామన్నారు. ఈ పట్టాల్లో 16 సెక్యూరిటీ ఫ్యూచర్స్ ఉన్నాయని, నాణ్యత ప్రమాణాలు పెంచామని, నీళ్లలో తడిసినా, చింపినా చిరగని విధంగా రూపొందించామన్నారు. విద్యార్థి ఫొటో, ఆధార్ నెంబర్, తల్లిదండ్రుల పేర్లు పొందుపరిచినట్లు పేర్కొన్నారు. ఆధార్ లింక్‌డ్ పట్టాగా యూజీసీ మార్గదర్శకాల ప్రకారం రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కృష్ణయ్య, డైరెక్టర్లు డీఈ ఆచార్య రామానాయుడు, పరీక్షల విభాగాధిపతి ఆచార్య సీ శశిధర్, ఆచార్య శంకర్, సుదర్శన్ రావు, సత్యనారాయణ, కేబీ చంద్రశేఖర్, ప్రశాంతి, మాధవి, భవాని, సురేష్‌బాబు, మధుసూదన్‌రెడ్డి, పౌరసంబంధాల అధికారి అంకారావు తదితరులు పాల్గొన్నారు.

# సహకార శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి

## ప్రిన్సిపాల్ రాజారెడ్డి

**అనంతపురం సెంట్రల్:** సహకార శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సహకార శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ రాజారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ వారి సౌజన్యంతో నిర్వహించే డిప్లమో ఇన్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ అప్లికేషన్స్ 2వ బ్యాచ్ 20 వారాల శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరించనున్నామన్నారు. సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం సహకార సంఘాల్లో పనిచేసే సిబ్బంది సహకార శిక్షణ(డీసీఎం, సీఏ)తప్పనిసరిగా పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గల సహకార సంస్థల్లో శిక్షణ పూర్తిచేయని సిబ్బందిని ఈ శిక్షణకు పంపాలన్నారు. డిప్లమో కోర్సు చేసేందుకు ఇంటర్, సమాన అర్హత గల వారు, సహకార రంగంపై ఆసక్తి కలిగినవారు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం రాయలసీమ శిక్షణ కేంద్రం, రామ్‌నగర్, అనంతపురం చిరునామాలో స్వయంగా సంప్రదించవచ్చునన్నారు. 9490540224 నెంబర్ ద్వారానయినా వివరాలు తెలుసుకోవచ్చునన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు ఉద్యోగ మేళా

**కంబదూరు:** వెలుగు ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉద్యోగ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెలుగు జాబ్స్ కోఆర్డినేటర్ ఓబుళేషు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రముఖ తోషిబా ల్యాప్‌ట్యాప్ కంపెనీ హైదరాబాద్ నందు పనిచేయడానికి ఆసక్తి గల అభ్యర్థులను 4వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికచేయడం జరుగుతుందన్నారు. 18 నుండి 24సంవత్సరాల యువకులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. అనంతపురం టీటీడీసీ సెంటర్‌లో ఈనెల 4న ఉదయం 10గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, కళ్యాణదుర్గం, బ్రహ్మసముద్రం, బెళుగుప్ప మండలాల్లోని నిరుద్యోగ యువతకు మంచి అవకాశమన్నారు. వివరాలకు 7702100246, 7702100254 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# నత్తనడకన మరుగుదొడ్ల నిర్మాణాలు

### నిర్మాణాలు పూర్తయినా బిల్లులు రాని వైనం - కంబదూరులో ఉపాధిహామీ బకాయిలు రూ. కోటి 50లక్షలు

**కంబదూరు:** ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండాలన్న ఉద్దేశంతో ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించాలన్న ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. అయితే పథకం బాగానే ఉన్నప్పటికీ బిల్లులు మంజూరుకాక బాధితులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మండల వ్యాప్తంగా కురాకులపల్లి, చెన్నంపల్లి, రాళ్లఅనంతపురం, గొల్లపల్లి పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టారు. అయితే ఏడు నెలలు కావస్తున్నా ఇంతవరకు బిల్లులు మంజూరుకాకపోవడంతో ఈ పథకం నిస్తేజంగా మారింది. క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ సిబ్బంది పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు భరోసా ఇవ్వలేకపోతున్నారు. వంద గంటల్లో 500 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలని ఎంతో ప్రచారం చేశారే తప్పా ఆచరణకు నోచుకోలేదు. కురాకులపల్లి, చెన్నంపల్లిలో ఆదర్శంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టినప్పటికీ బిల్లులు ఇంత వరకు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు డీలాపడ్డారు. నిధుల సమస్య వెంటాడుతోందని, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు సిబ్బంది చెబుతున్నప్పటికీ అప్పులు చేసి నిర్మించుకున్నామని, ఇలాగైతే ఎలా అంటూ సిబ్బందిని నిలదీస్తున్నారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు ఉపాధి కూలీలకు రూ. కోటి 50లక్షలు బకాయిలు ఉన్నట్లు సిబ్బంది బాహాటంగా చెబుతున్నారు. దీన్ని బట్టి చూస్తే ఉపాధి పనులు ఎంతవరకు సాగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. లబ్ధిదారుల్లో ఉత్తేజం నింపేందుకు వెలుగు ఆధ్వర్యంలో పాత ఐపార్సపల్లి, కొత్త ఐపార్సపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ముందుగానే నగదు రూపంలో చెల్లించారు. అయినప్పటికీ ఈ పథకం పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బకాయిలు చెల్లించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



గుంతలు పూడ్చకుండా అలాగే వదిలేసిన దృశ్యం - బిల్లు కాని మరుగుదొడ్డి - అర్ధాంతరంగా ఆగిన మరుగుదొడ్డి

### రెండు నెలలుగా ఎదురుచూస్తున్నా...



వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం బిల్లు కోసం రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాం. అయినా ఇంతవరకు బిల్లులు మంజూరుకాలేదు. అప్పులు చేసి నిర్మించుకున్నాం. అధికారులు కాలయాపన చేస్తున్నారు. బిల్లులు సత్వరమే మంజూరుచేస్తే పథకం క్షేత్రస్థాయిలో విజయవంతం అవుతుంది. అంతేకానీ మాటలతో నిర్మాణాలు చేపడితే పథకం అపహాస్యమవుతుంది.

\- నరసింహులు, రాళ్ల అనంతపురం

## లోకల్ గైడ్ (localguide)

### ఎమ్మెల్యే డైరీ

**కళ్యాణదుర్గం టౌన్:** శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

### కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 50, పచ్చిమిర్చి 50, వంకాయలు 60, లావుమిర్చి 60, ఎర్రగడ్డలు 20, ఆలుగడ్డలు 20, బెండ 40, బీరకాయలు 30, బీన్స్ 80, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 80

### కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

### కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : ఫిదా, వెంకటేశ్వర : వాసుకి
నూర్‌ముబారక్ : గౌతమ్‌నంద

## ఇన్‌పుట్ సబ్సిడీ కోసం వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్:** అర్హులైన రైతులందరికి 2016సంవత్సరానికి సంబంధించిన ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అక్కులప్ప ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాసులుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తిమ్మరాజు, నాయకులు వన్నూరుస్వామి, లక్ష్మణమూర్తి, పెద్దన్న, ముత్యాలు, ముత్యాలప్ప, మారుతి, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల విలీనాన్ని ఆపాలి


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

**కళ్యాణదుర్గం టౌన్:** మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల విలీన ప్రక్రియను వెంటనే ఆపాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రామాంజి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు అంగన్‌వాడీ కేంద్రాలను ఒక అంగన్‌వాడీ కేంద్రంలో విలీనం చేయడం వల్ల గర్భిణీలు, బాలింతలు పౌష్ఠికాహారాన్ని తీసుకోవడానికి ఇబ్బందులకు గురవుతారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ అసోసియేషన్ సభ్యులు పాతక్క, తులసి, లక్ష్మి, పద్మ,పార్వతి, భారతి, వరలక్ష్మి, పాల్గొన్నారు.


భూసార పత్రాలను అందజేస్తున్న దృశ్యం

## భూసార పరీక్ష పత్రాల పంపిణీ

**శెట్టూరు:** మండలవ్యాప్తంగా సుమారు 2వేల మంది రైతులకు భూసార పరీక్షా పత్రాలను అందజేసినట్లు వ్యవసాయాధికారి దిలీప్ కుమార్ బుధవారం తెలిపారు. ఇప్పటివరకు 1900 హెక్టార్లలో పంటలను ఈక్రాపింగ్ నమోదు చేశామన్నారు.

## హోంగార్డు నిజాయితీ

**శెట్టూరు:** మండల కేంద్రానికి చెందిన రమేష్ అనే వ్యక్తి కళ్యాణదుర్గం సర్కిల్ కార్యాలయంలో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. అతనికి బుధవారం ములకలేడు సమీపంలో రూ.15వేలు విలువచేసే సెల‌ఫోన్ దొరికింది. దానిని శెట్టూరు పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. శెట్టూరు ఎస్ఐ శ్రీకాంత్ వివరాలు సేకరించి కుందుర్పి మండలం బసాపురానికి చెందిన మంజునాథకు సెల్‌ఫోన్‌ను అందించారు.


సెల్‌ఫోన్‌ను ఇస్తున్న హోంగార్డు రమేష్

## తల్లిపాలు అమృతంతో సమానం

**శెట్టూరు:** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మంగంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వల్ల వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ఆరు నెలల వరకు బిడ్డకు విధిగా తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుధామణి, గర్భవతులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

**బ్రహ్మసముద్రం:** తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సూపర్‌వైజర్ చంద్రమ్మ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని వేపులపర్తి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ చంద్రమ్మ మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగితే ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రతిఒక్కరు బిడ్డకు తల్లిపాలు క్రమం తప్పకుండా తాపాలని కోరారు. అనంతరం గ్రామంలోని 25మంది గర్భిణీలకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, పాల్గొన్నారు.


తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

## అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**కళ్యాణదుర్గం రూరల్:** అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి అజాగ్రత్తలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ చిన్నప్పయ్య తెలిపారు. బుధవారం స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నప్పుడు వాటిని నివారించడానికి ఆ శాఖ పరిధిలో ఉపయోగించే పరికరాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. ప్రధానంగా గ్యాస్ లీకేజీతో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, గాలి, వెలుతురు ఉన్న గదుల్లోనే గ్యాస్ ఉండేలా చూడాలన్నారు. గ్యాస్ లీకేజీని గుర్తించి వెంటనే సంబంధిత ఏజెన్సీ అధికారులకు సమాచారం చేరవేయాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది లక్ష్మినారాయణ, నాగభూషణం, ప్రసాద్, అనిల్‌కుమార్, తిప్పేస్వామి, నగేష్, వన్నూరప్ప, తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఫైర్ అధికారులు

## విద్యుత్ స్తంభాల తొలగింపు

**కుందుర్పి:** మండల కేంద్రంలోని దళితుల కాలనీలో విద్యుత్ స్తంభాలను తొలగించామని ట్రాన్స్‌కో ఏఈ జయకృష్ణ తెలిపారు. వెనుకబడిన దళితుల కోసం ఆర్డీటీ సంస్థ 143 మందికి ఇళ్లను మంజూరుచేసింది. అదేవిధంగా ప్రభుత్వం కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలను చూపించి రెవెన్యూ శాఖ అధికారులు పట్టాలు కూడా మంజూరుచేశారు. దళితులు ఆ కాలనీలో ఇల్లు నిర్మించుకోవాలంటే విద్యుత్ స్తంభాలు అడ్డంగా ఉన్నాయని ఎమ్మార్పీఎస్ నాయకులు ఓబయ్య, శ్రీనివాసులు ట్రాన్స్‌కో అధికారులకు తెలిపారు. ఏఈ కలుగజేసుకుని తన సిబ్బందితో కలిసి దళితుల ఇళ్ల నిర్మాణాలకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు తొలగించామన్నారు. విద్యుత్ స్తంభాలను దళితులు నాగరాజు, పూలవెంకటేశు, చెలిమేష్, నాగేంద్రలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన ఓటర్ల నమోదు కార్యక్రమం

**కణేకల్లు :** నూతన ఓటర్లను చేర్చుకోవడంతో పాటు ఓటర్ జాబితాలో చేర్పులు మార్పులు, తొలగింపులు తదితర ప్రక్రియ చేపట్టేందుకు నెల రోజులుగా జరిగిన కార్యక్రమం ముగిసినట్లు తహసీల్దార్ శ్రీవాణి తెలిపారు. రెవెన్యూ అధికారులతో పాటు బీఎల్వోలు ఆయా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన యువతీయువకుల చేత ఓటు హక్కు కోసం దరఖాస్తులు స్వీకరించగా మండల వ్యాప్తంగా 1105 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అలాగే తొలగింపుల కోసం 651, సవరణల కోసం 261, పోలింగ్ స్టేషన్ల మార్పు కోసం నాలుగు దరఖాస్తులు వచ్చాయన్నారు. వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

## టీడీపీ బూత్ కమిటీల ఏర్పాటు

**గుమ్మఘట్ట:** మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం మండల కన్వీనర్ గిరిమల్లప్ప ఆధ్వర్యంలో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. మారెంపల్లి, భూపసముద్రం, ఎస్ హోసళ్లి, దేవరెడ్డి పల్లి, నేత్రపల్లి, బేలోడు గ్రామాల్లో టీడీపీ నాయకులను, కార్యకర్తలను సమావేశ పరచి బూత్ కమిటీలను ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ గిరిమల్లప్పతో పాటు ప్రధాన కార్యదర్శి రంగస్వామి, ఉపాధ్యక్షులు ఆనందరెడ్డి, ప్రచార కార్యదర్శి కాలవ సన్నణ్ణ, సీనియర్ నాయకులు దానవేంద్ర పాల్గొన్నారు.

## ప్రేమికుల ఆత్మహత్యాయత్నం

**కళ్యాణదుర్గం:** పెద్దలను ఎదిరించి కులాంతర వివాహం చేసుకోలేక, విడిపోవడానికి మనసొప్పక, చివరికి ఆత్మహత్యాయత్నాలకు పాల్పడిన యువతీయువకుల భాగోతం ఆలస్యంగా వెలుగుచూసింది. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు బ్రహ్మసముద్రం మండలం ఎస్ కొనాపురం గ్రామానికి చెందిన భీమరాజు, అదే గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన ఓ యువతిని ప్రేమించారు. అయితే వీరి ప్రేమ వ్యవహారం బహిర్గతం కావడంతో ఇరు కుటుంబాల పెద్దలు ప్రేమికులకు నచ్చచెప్పి, ఎవరి ఇళ్లకు వారిని తీసుకెళ్లారు. ఇదిలా ఉండగా మంగళవారం ప్రేమికులు ఇద్దరూ పెట్రోల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీన్ని గమనించిన వారి బంధువులు చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గానికి తరలించారు. చికిత్స అనంతరం వారి స్వగ్రామానికి వెళ్లిపోయినట్లు తెలిసింది.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : ఎమ్మెల్యే



విద్యార్థినికి ఆర్థికసాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ఉన్నం

**కళ్యాణదుర్గం టౌన్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్రీడాకారిణి శోభకు ఎమ్మెల్యే రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం లాంటి వెనుకబడిన ప్రాంతాల పేరు జాతీయస్థాయిలో వినబడాలంటే ప్రతిభకు పదును పెట్టాలన్నారు. కళ్యాణదుర్గానికి చెందిన విద్యార్థిని శోభ క్రీడల్లో రాణించి ఆల్ఇండియా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమన్నారు. పీవీ. సింధు, కోనేరు హంపి, తదితర క్రీడాకారిణిలను స్ఫూర్తిగా తీసుకుని రాణించి తల్లిదండ్రులతో పాటు కళ్యాణదుర్గం ప్రాంతానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం కార్మిక శాఖ అధికారి సత్యనారాయణ కూడా క్రీడాకారిణికి రూ. 1,116ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓబుళరాజు, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎస్వీజీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యనభ్యసిస్తున్న ఆర్.శోభ ఆల్ఇండియా ఫుట్‌బాల్ జట్టుకు ఎంపిక కావడంపై పలువురు క్రీడా అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ తోడ్పాటు, కోచ్ దాదాఖలందర్ సహకారంతో ఏడు సార్లు జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. జూన్ చివరి వారంలో ముంబైలో జరిగిన నేషనల్ మీట్ అనంతరం ప్రాపబుల్ హోంలెస్ ఫుట్‌బాల్ వరల్డ్ కప్ పోటీల్లో ప్రతిభను చాటి ఆల్ఇండియా జట్టుకు ఎంపికైంది. ఆగస్టు 28నుంచి సెప్టెంబర్ 5వరకు నార్వేలో జరిగే హోంలెస్ వరల్డ్ కప్ ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభను చాటనుంది. క్రీడా వికాస్ సంస్థ ఆధ్వర్యంలో 20రోజుల పాటు నాగ్‌పూర్ క్యాంపులో శిక్షణ అనంతరం నార్వేలో జరిగే క్రీడా పోటీలకు హాజరవుతారన్నారు.

# ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ





పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం రూరల్:** ప్రాణాంతకమైన మీజిల్స్ (తట్టు) రూబెల్లా వ్యాధులను నివారించడానికి ఇస్తున్న వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వై. వెంకటలక్ష్మయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక లయన్స్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనతో పాటు లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కోశాధికారి మాచన్న, తదితరులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ లయన్స్‌క్లబ్, శ్రీలోచన నేత్ర వైద్యశాల భాగస్వామ్యంతో మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయడంలో లయన్స్‌క్లబ్ సిబ్బంది పాల్గొంటారన్నారు. న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు, గర్భంతో ఉన్న మహిళలకు సోకే రూబెల్లా పుట్టబోయే బిడ్డపై ప్రభావం చూపుతుందని, మెదడు, గుండె సంబంధిత లోపాలు ఉంటాయని, ఈ టీకాలను తప్పక వేయించుకోవాలన్నారు. పాఠశాలల్లోనే కాకుండా ఇంటి వద్ద కూడా ఈ టీకాలు వేస్తారని, టీకాలు వేయించని వారు లయన్స్‌క్లబ్ సభ్యులను సంప్రదించాలన్నారు. తొమ్మిది నెలల నుండి 15సంవత్సరాల మధ్యగల వారికి ఆగస్టు 1నుండి సెప్టెంబర్ 8వరకు ఈ టీకాలు వేస్తారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ నాగరాజు, లయన్స్‌క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గృహనిర్మాణ పథకం లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు

**కళ్యాణదుర్గం రూరల్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన మరియు గ్రామీణ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులను ఎంపికచేసేందుకు గురువారం నుండి గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. 3వ తేదీన భట్టువానిపల్లి, పాలవాయి, బ్యాడగహళ్లి, 4న చాపిరి, గోళ్ల, నారాయణపురం, 5న దురదకుంట, మానిరేవు, హులికల్లు, 7న తూర్పు కోడిపల్లి, గరుడాపురం, తిమ్మసముద్రం, 8న కొండాపురం, ముద్దినాయనపల్లి, కొత్తూరు, 9న బోరంపల్లిలలో నిర్వహిస్తామన్నారు. ఉదయం 10గంటలకు ఆయా గ్రామాల్లో రచ్చకట్ట వద్ద నిర్వహించే సమావేశానికి లబ్ధిదారులు హాజరుకావాలన్నారు.

**బ్రహ్మసముద్రం:** సర్వేలో ప్రజల నుండి గృహ నిర్మాణాలకు పలు వినతులు రావడంతో వాటిపై గ్రామసభలు నిర్వహించి అర్హులా కాదా అనే దానిపై గ్రామసభలో చర్చిస్తున్నట్లు హౌసింగ్ ఏఈ రాజేంద్రప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు బృందాలు గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. 3న కన్నేపల్లి, భైరసముద్రం, సంతేకొండాపురం, 4న గుండిగానిపల్లి, పాలవెంకటాపురం, నాగిరెడ్డిపల్లి, 5న తీటకల్లు, బొమ్మగానిపల్లి, ఎరడికెర, 7న రాయలప్పదొడ్డి, ముప్పలకుంట, బ్రహ్మసముద్రం, 8న భైరవానితిప్ప, పిల్లలపల్లి, వేలపుపర్తి, 9న పడమటి కోడిపల్లి గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు.

## బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

**కుందుర్పి:** మండలంలో ఎక్కడైనా బెల్టుషాపులు నిర్వహిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కంబదూరు ఎక్సైజ్ సీఐ విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం బెస్తరపల్లి గ్రామానికి చేరుకుని ప్రజలువురితో చర్చించారు. మండలంలోని ప్రతి గ్రామంలో అనధికారికంగా బెల్టుషాపులు నిర్వహించి మద్యం విక్రయిస్తే, అలాంటి బెల్టుషాపులపై దాడిచేసి వారిని అదుపులోకి తీసుకుని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వానికి వ్యతిరేకగా మద్యం విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. జంబుగుంపల, బెస్తరపల్లి, ఎస్ మల్లాపురం, తదితర గ్రామాల్లో నాటుసారా విక్రయిస్తే వారిని అదుపులోకి తీసుకుని నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామన్నారు. గీత కార్మికులు కూడా ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో కల్లు అమ్మాలని ఆయన తెలిపారు.

## బెస్త చలపతిని సన్మానించిన మత్స్యకార సంఘం నాయకులు



బెస్త చలపతిని సత్కరిస్తున్న అచ్యుత్‌ప్రసాద్, భాస్కర్.

**కళ్యాణదుర్గం:** పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బెస్త చలపతిని కళ్యాణదుర్గం నియోజకవర్గ మత్స్యకార సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. బుధవారం పుట్టపర్తికి వెళ్లి ఆ సంఘం నాయకులు భాస్కర్, అచ్యుత్‌ప్రసాద్, అనంతపురం పుల్లయ్య తదితరులు చలపతిని దుశ్శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నగేష్ బాబు, చలపతిలు మాట్లాడుతూ అణగారిన బెస్త, గంగపుత్రుల అభ్యున్నతికి కృషిచేస్తామన్నారు. బెస్త కులస్థులు ఎదుర్కొంటున్న సమ స్యలను తమ దృష్టికి తేవాలని సూచించారు.

## వర్షం కోసం 30 కిలోమీటర్లు గంగాజలంతో పాదయాత్ర



**కణేకల్లు:** వర్షం కోసం మండలంలోని బిదరకుంతం గ్రామస్థులు కణేకల్లులోని చిక్కణ్ణేశ్వర దేవాలయం నుంచి గంగాజలాన్ని 30 కిలోమీటర్ల దూరం గల బిదరకుంతకు తీసుకెళ్లారు. బుధవారం ఉదయం దాదాపు 30 మంది గ్రామస్థులు కణేకల్లుకు చేరుకుని శ్రీ చిక్కణ్ణేశ్వర స్వామి దేవాలయంలో వర్షం కోసం భజనలు చేశారు. అలాగే ఆలయ ఆవరణంలో ఉన్న గంగా జలాన్ని నింపుకుని బిదరకుంతంకు పాదయాత్రగా బయలుదేరారు. అనంతరం అక్కడి ఈశ్వర దేవాలయంలో ఈ నీటితో అభిషేకం గావించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గ్రామస్థులు వీరభద్ర గౌడ్, నాగన్న గౌడ్, రాజన్న, నాగభూషణం, మల్లికార్జున తదితరులు తెలిపారు.

← గంగాజలాన్ని తీసుకెళుతున్న బిదరకుంతం గ్రామస్థులు

## వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోండి : పీడీ



గుంతలను పరిశీలిస్తున్న ఏపీడీ

**కంబదూరు:** ప్రతి ఇంటిక వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకుని స్వచ్ఛభారత్ ఆశయాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత ఉపాధి హామీ అధికారులదేనని అడిషనల్ పీడీ విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కురాకులపల్లి, చెన్నంపల్లి, గొల్లపల్లిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులకు సలహాలు, సూచనలు అందించారు. బిల్లులు కూడా సత్వరమే చెల్లిస్తామన్నారు. ఉపాధి హామీ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. అప్పుడే ఈ పథకం కార్యరూపం దాల్చుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏపీఓ హనుమంతరాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు సూర్యప్రకాష్, పరంధామ, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



శింగనమల ఆర్టీసీ బస్టాండు వద్ద దంపతులు

### మహాప్రభో.. మా భూములు

## ఆన్‌లైన్‌లో నమోదు చేయండి

**తహసీల్దార్ కార్యాలయం చుట్టూ వృద్ధ దంపతుల ప్రదక్షిణలు**

**ఖర్చులకు డబ్బు లేక శింగనమల బస్టాండులోనే మకాం**

**శింగనమల:** తమ భూములు ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవడం కోసం ఆ వృద్ధ దంపతులు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీ కావు. పదేపదే తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగడానికి చార్జీలకు డబ్బులు లేక శింగనమల బస్టాండులోనే వారు మకాం పెట్టారు. తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకునేందుకు వారం రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడని వారు కన్నీటి పర్యంతమయ్యారు. వివరాల్లోకి వెళితే.. మండలానికి చెందిన వృద్ధ దంపతులు ముత్యాల పెద్దనారాయణ, ముత్యాల అశ్వర్థమ్మకు సలకంచెరువు రెవెన్యూ గ్రామంలో పెద్దనారాయణ పేరుమీద ఖాతా నెంబర్ 628లో సర్వే నెంబర్ 189-2లో 0.08 ఎకరాలు, 331 సర్వే నెంబర్‌లో 1.01 ఎకరాల భూమి ఉండేది. వాటికి పట్టాదారు పాస్‌పుస్తకాలున్నా ఆన్‌లైన్‌లో తొలగించారు. ఇది తెలుసుకుని శింగనమల తహసీల్దార్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవడం కోసం వారం రోజులుగా వారు తిరుగుతున్నారు. అయితే రెవెన్యూ అధికారులు అర్జీ తీసుకుని ఇంతవరకూ ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. దీంతో ప్రతిరోజూ గ్రామానికి వెళ్లిరాలేక శింగనమల ఆర్టీసీ బస్టాండు వద్దనే మకాం వేశారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి ఇతరుల ఇళ్ల వద్దకు వెళ్లి అన్నం పెట్టించుకుని వచ్చి కాలం గడుపుతున్నారు. విషయం తెలిసి అక్కడికి వెళ్లి వారిని పలకరించగా ఆన్‌లైన్ కోసం రోజూ తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరగడానికి తమ వద్ద డబ్బులు లేవని, అందుకే తమ పని అయ్యేంత వరకూ ఇక్కడే ఉండాలనుకున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వేడుకుంటున్నామని కంట తడిపెట్టుకున్నారు.



కళాశాల వద్ద దుస్తులు ఆరవేస్తున్న వృద్ధురాలు

# సాంకేతిక సమస్యలతో బ్రేక్

## 'రైతు రథం' దరఖాస్తుల స్వీకరణ నిలిపివేత

(మొదటి పేజీ తరువాయి)

ట్రాక్టర్ మొత్తం ధర మాత్రమే చూపిస్తోంది. ఆ ట్రాక్టర్‌కు వర్తించే సబ్సిడీ, రైతు కట్టాల్సిన సొమ్ము చూపించడం లేదు.

అదనపు పరికరాల ఊసేలేని వైనం..

రైతు రథం పథకం కింద ట్రాక్టర్‌తోపాటు నిర్దేశించిన పరికరాలు తీసుకుంటే... ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టర్‌కు రూ.2.50 లక్షలు, టూవీల్ డ్రైవ్ ట్రాక్టర్‌కు రూ.2 లక్షల రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించారు. ట్రాక్టర్‌తో పాటు రొటావేటర్, రివర్సబుల్ హైడ్రాలిక్ ప్లౌ, రోటో ప్లడ్లర్లలో ఒకటి తీసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ట్రాక్టర్ పరికరాలు తీసుకోకపోతే ఫోర్ వీల్ డ్రైవ్ ట్రాక్టర్‌కు రూ.2 లక్షలు, టూవీల్ డ్రైవ్ ట్రాక్టర్‌కు రూ.1.50 లక్ష రాయితీ వర్తింపజేస్తారు. రైతులు ఏ కంపెనీ ట్రాక్టర్‌నైనా ఎంపిక చేసుకోవచ్చు. కాగా, అదనపు పరికరం తీసుకునేందుకు ఆన్‌లైన్‌లో సదుపాయం కల్పించకపోవడం గమనార్హం. కేవలం ట్రాక్టర్‌ను ఎంచుకునే అవకాశం కల్పించారు. ఈ క్రమంలోనే మీసేవలో దరఖాస్తుల స్వీకరణను బంద్ చేసినట్లు వ్యవసాయ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఆ మేరకు తగిన వివరాలు అప్‌లోడ్ చేసి సర్వర్‌ను పునరుద్ధరించడంలో సంబంధిత ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ప్రతి రోజూ రైతు రథం ట్రాక్టర్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీసేవ కేంద్రాలకు వెళ్లి నిరాశతో తిరిగి రావడం రైతుల వంతవుతోంది. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి సారించి సాంకేతిక సమస్యలను తొలగించాల్సిన అవసరం ఉంది. మరి ఏ మేరకు వారు స్పందిస్తారో వేచిచూడాల్సిందే.

## సర్వర్ డౌన్...

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొంటున్నారు. ఇదివరకు 4.5 వర్షన్‌లో సర్వర్ పనిచేస్తోంది. తాజాగా 4.6 వర్షన్‌కు అప్‌డేట్ చేశారు. ఇంతవరకూ బాగానే ఉంది. సర్వర్ మారిస్తే సర్వర్ మరింత వేగవంతం కావాల్సి ఉండగా.. అందుకు భిన్నంగా పూర్తిస్థాయిలో సర్వర్ పడిపోవడం గమనార్హం. ప్రతి నెలా 1వ తేదీ నుంచి బియ్యంతోపాటు ఇతర సరుకులు పంపిణీ చేస్తూ వస్తున్నారు. దీంతో లబ్ధిదారులు మంగళవారం ఉదయం నుంచే చౌకధాన్యాపు డిపోల వద్ద క్యూ కట్టారు. అయితే సర్వర్ పూర్తిగా డౌన్ కావడంతో సరుకుల పంపిణీ నిలిచిపోయింది. దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రెండవ రోజయినా ఇవ్వకపోతారా అని ఎఫ్‌పీ షాపు వద్దకు వెళితే.. ప్రయోజనం లేకుండాపోయింది. ఈసారి కూడా అదే పరిస్థితి పునరావృతం కావడంతో గంటల తరబడి షాపుల వద్దే పడిగాపులు కాయాల్సిన దుస్థితిని ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదెక్కడి మాయదారి సర్వర్ అంటూ.. అక్కడే ఉన్న డీలర్లపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు అధికారులపైనా శాపనార్థాలు పెట్టారు. సర్వర్ డౌన్ కావడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. సంబంధిత ఉన్నతాధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత యంత్రాంగం స్పందించి సర్వర్ సమస్యను పరిష్కరించి యథావిధిగా సరుకుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. మరి ఏమేరకు స్పందిస్తారో వేచిచూడాల్సిందే. దీనిపై డీఎస్‌ఓ శివరాంప్రసాద్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా.. సర్వర్ సమస్య తలెత్తిన మాట వాస్తమేనని, ఇదివరకే రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. వర్షన్ మార్పు చేసిన సమయంలో సాంకేతిక సమస్య తలెత్తిందని, దాన్ని పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు చెప్పారన్నారు.





మాట్లాడుతున్న కలెక్టర్ వీరపాండ్యన్, హాజరైన విద్యార్థులు

# ర్యాగింగ్‌తో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

**ప్రతిఒక్కరూ స్నేహభావంతో మెలగాలి**

**జూనియర్లకు సీనియర్లు ఆదర్శంగా నిలవాలి**

**క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నతస్థాయికి ఎదగాలి**

**సమస్యలుంటే టోల్‌ఫ్రీ నెంబర్ 100కు తెలియజేయండి**

**జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్**

**అనంతపురం వైద్యం:** వైద్యవిద్య ఎంతో పవిత్రమైందని, అందులో సీటు లభించడమే అదృష్టమని, అంతటి విలువైన విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్యకళాశాలలోని లెక్చరర్ గ్యాలరీలో బుధవారం ర్యాగింగ్ నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్, సహాయ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ హాజరయ్యారు. తొలుత ర్యాగింగ్ నియంత్రణ.. చట్టం.. శిక్షలు.. తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ సీనియర్, జూనియర్ అనే భేదాలు లేకుండా స్నేహభావంతో మెలగాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో వైద్యవిద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. ర్యాగింగ్ నేరమని, ఆ చర్యకు పాల్పడితే తగిన జైలుశిక్షతో పాటు కళాశాల నుంచి సస్పెండ్ చేస్తారన్నారు. కాబట్టి ర్యాగింగ్‌కు పాల్పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యారులు గానీ, కళాశాల యాజమాన్యం గానీ ఏవైనా సమస్యలుంటే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 100కు గానీ, 9989819191నెంబర్‌కు గానీ వ్యాట్సప్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. సహాయ కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడితే 6నెలల నుంచి 10 సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు తగిన జరిమానా విధిస్తారన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ ఎస్ వెంకటేశ్వరావు, సూపరింటెండెంట్ జగన్నాథ్ మాట్లాడుతూ కళాశాలలో వైద్యవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరూ సోదరభావంతో మెలుగుతూ ఉన్నతస్థాయికి ఎదగాలని అకాంక్షించారు. విద్యార్థుల వసతి గృహాలు, కళాశాలలో ఏవైనా సమస్యలుంటే కళాశాలలో ఉంచిన పెట్టెల్లో లిఖిత పూర్వకంగా గానీ, లేదా స్వయంగా గానీ తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అంతే తప్ప ఎలాంటి అఘాయిత్యాలకూ పాల్పడరాదని సూచించారు. చివరగా .. వైద్యవిద్యార్థులచే ర్యాగింగ్ నియంత్రణపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉష, పలు విభాగాల హెచ్‌ఓడీలు, కళాశాల సిబ్బంది, వైద్యవిద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగు గుంతలో పడి యువకుడి మృతి

**కదిరిటౌన్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు గల మురుగు గుంతలో పడి సైదాపురం గ్రామానికి చెందిన జగన్మోహన్ (38) మృతిచెందాడు. ఇతడు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో కనిపించకుండా పోయాడు. దీంతో అతడి సోదరుడు నాగేంద్ర బుధవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో డిగ్రీ కళాశాల ముందు గల మురికి గుంతలో జగన్‌మోహన్ శవమై తేలాడు. స్థానికులు గమనించి, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని, జగన్‌మోహన్ శవాన్ని బయటకు తీశారు. అనారోగ్యంతో మనస్తాపం చెంది, ఇతడు మృతిచెంది ఉంటాడని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ సహదేవరెడ్డి తెలిపారు.

## డెంగీతో యువతి మృతి..



జయశ్రీ(ఫైల్)

**ధర్మవరం:** పట్టణంలోని గిర్రాజుకాలనీకి చెందిన యువతి జయశ్రీ (18) డెంగీ జ్వరంతో బుధవారం మృతిచెందింది. చెన్నకేశవులు కూతురు జయశ్రీకి పదిరోజుల క్రితం జ్వరం సోకింది. ధర్మవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్సలు చేయించారు. మెరుగైన వైద్యం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందింది. జయశ్రీ టైలరింగ్ చేస్తుండేది. కాలనీలో అపరిశుభ్రతతో డెంగీ వ్యాపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. మనుషులు చనిపోతే కానీ మున్సిపల్ అధికారులు స్పందించే పరిస్థితి లేదని ఆవేదన చెందుతున్నారు.

## రాయంపల్లిలో ఒకరికి డెంగీ..

**రాయదుర్గంరూరల్:** రాయంపల్లి గ్రామంలో తిప్పేరుద్ర కుమారుడు తిప్పేస్వామి (28)కి డెంగీ జ్వరం సోకినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వారం రోజులుగా జ్వరంతో బాధపడుతున్న తిప్పేస్వామికి రాయదుర్గంలోని ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించినా.. జ్వరం తగ్గలేదు. దీంతో బళ్లారిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్సలు చేయించారు. అయినా.. జ్వరం తగ్గకపోవడంతో బెంగుళూరు ఆస్పత్రికి తరలించారు.

## రైళ్లలో సెల్‌ఫోన్ల దొంగ అరెస్టు

**అనంతపురం సెంట్రల్:** రైళ్లు, రైల్వేస్టేషన్లలో చోరీలు చేసే దొంగను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పెనుకొండ మండలం మునిమడుగు గ్రామానికి చెందిన బోబన్న గారి వినోద్‌ను అరెస్టు చేసి, రూ.10 లక్షల విలువచేసే సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, కెమెరా స్వాధీనం చేసుకున్నారు. అనంతపురం రైల్వేస్టేషన్ ఆవరణలోని జీఆర్‌పీఎఫ్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నిందితుడి అరెస్టు వివరాలను సీఐ తబ్రేజ్ వెల్లడించారు. వినోద్ చిన్నతనంలోనే తండ్రి వెంకటరాముడు చనిపోయాడు. తల్లి మతి స్థిమితం కోల్పోయింది. ఈ నేపథ్యంలో వినోద్ వ్యసనాలకు బానిసయ్యాడు. డబ్బు కోసం చోరీలకు దిగాడు. 2013లో అనంతపురం రైల్వే స్టేషన్‌లో చోరీ చేస్తూ పట్టుబడ్డాడు. బెయిల్‌పై వచ్చాక.. 2016 నుంచి తిరిగి చోరీలు ప్రారంభించాడు. రైళ్లలో చార్జింగ్ పెట్టిన సెల్‌ఫోన్లపై దృష్టి పెట్టేవాడు. వాటిని అపహరించిన తరువాతి స్టేషన్‌లో దిగిపోయేవాడు. ఇలా ల్యాప్‌టాప్‌లు కూడా అపహరించాడు. రైళ్లలో చోరీలపై రైల్వే ఎస్పీ సుబ్బారావు, డీఎస్పీ బాబు ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం రాబడిన సమాచారం మేరకు సిబ్బందిని అలర్ట్ చేసి, ధర్మవరం రైల్వేస్టేషన్‌కి దక్షిణ దిశగా హిందూపురం రైల్వేస్టేషన్ వైపున్న గూడ్స్ షెడ్ వద్దకు వెళ్లారు. అక్కడున్న అనుమానితుడిని గుర్తించేలోపే పారిపోయేందుకు యత్నించాడు. సిబ్బంది అతడిని వెంబడించి, పట్టుకున్నారు. అతడిని విచారించగా... చోరీలు చేసినట్లు అంగీకరించాడు. వినోద్ చోరీ చేసిన సెల్‌ఫోన్లలో కొన్నింటిని అమ్మేశాడు. వాటి వివరాలు సేకరించి, నోటీసులు జారీ చేస్తామని సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్‌ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.




నిందితుడి అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న సీఐ తబ్రేజ్, ఎస్‌ఐ, సిబ్బంది

# హైదరాబాద్ కాల్పుల కేసులో కదిరి గ్యాంగ్

**విక్రమ్ గౌడ్‌పై హత్యాయత్నం డ్రామాలో**
**ముగ్గురు నిందితులు కదిరి వారే..**
**కీలక నిందితుడు నందపై రౌడీషీట్..**
**కార్పెంటర్ వృత్తి వదిలి..**
**నేర ప్రవృత్తి వైపు మరో ఇద్దరు..**

**కదిరి/ కదిరి రూరల్:** కాంగ్రెస్ మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ కుమారుడు విక్రమ్ గౌడ్ స్వయంగా కథ, స్ర్కీన్‌ప్లే అల్లుకుని సొంత డైరెక్షన్‌లో కాల్పులు జరిపించుకుని సంచలనం సృష్టించిన కేసులో కదిరికి చెందిన ముగ్గురు నిందితులున్నట్లు హైదరాబాద్ సిటీ పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి వెల్లడించడం పట్టణంతోపాటు పరిసర మండలాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. సొంత నియోజకవర్గంలో సానుభూతి ద్వారా రాజకీయ ప్రయోజనం పొందడానికి విక్రమ్‌గౌడ్ రూ.50లక్షలు ఖర్చు పెట్టి, మరీ కాల్పులు జరిపించుకున్న ఉదంతాన్ని పోలీసులు ఛేదించారు. ఈ కేసులో రెండో నిందితుడైన సురథాని నందకుమార్ అలియాస్ నంద కదిరి పోలీసు వర్గాలకు సుపరిచితుడే. గాండ్లపెంట మండలం ద్వారనాలకు చెందిన ఇతడు కారు డ్రైవర్. కదిరికి మకాం మార్చి, కారు నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. ప్రముఖుల వాహనాలకు డ్రైవర్‌గా వెళ్లేవాడు. అలా.. రాజకీయ, వ్యాపార ప్రముఖులతో పరిచయాలు పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలోనే కుటాగుళ్ళకు చెందిన ఓ రౌడీషీటర్‌తో కలిసి అనేక నేరాల్లో పాల్పంచుకున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఇతడిపై కదిరి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆరు కేసులు నమోదయ్యాయి. వీటిలో ఎక్కువగా చోరీ, దోపిడీ కేసులున్నాయి. దీంతో 2010లో నందపై అప్పటి కదిరి డీఎస్పీ కరీముల్లా షరీఫ్ రౌడీషీట్ తెరిచారు. ఇక కదిరి రూరల్ పోలీసు స్టేషన్‌లో ఓ హత్యకేసు, గాండ్లపెంట, ఎన్‌పీ కుంట పోలీసు స్టేషన్‌లో కూడా కేసులు నమోదైనట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. కదిరిలో ఓ టీడీపీ నాయకుడి హత్యకు కుట్రపన్నిన ముఠాలో నందా కూడా సభ్యుడిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసును అనంతపురం పోలీసులు ఛేదించారు. కర్ణాటకలో కూడా నందాపై కిడ్నాప్, దోపిడీ కేసులు నమోదైనట్లు సమాచారం. ఇక హైదరాబాద్ కాల్పుల కేసులో నందాతో పాటు మరో ఇద్దరు నిందితులు షేక్ అహ్మద్, బాబుజాన్ కదిరిలో కార్పెంటర్లుగా పనిచేస్తున్నారు. వీరిద్దరికీ గతంలో నేర ప్రవృత్తి లేకపోయినా, మద్యం, గంజాయి వంటి వ్యసనాలకు బానిసలై, జల్సాలకు అలవాటు పడ్డారు. వీరిద్దరికీ నందా డబ్బు ఆశ చూపి, హైదరాబాద్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. కాల్పులు జరపడానికి తనకున్న నెట్‌వర్క్ ద్వారా మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు విమానంలో వెళ్లి రూ.30వేలకు పిస్టోల్ కొనుగోలు చేసి, హైదరాబాద్‌కు తీసుకెళ్లాడు. కడప జిల్లా యర్రగుంట్లకు చెందిన గోవిందరెడ్డి ద్వారా విక్రమ్ గౌడ్‌తో నందాకు పరిచయం ఏర్పడింది. కాల్పుల కాంట్రాక్టుకు విక్రమ్‌గౌడ్ వ్యూహం రచించాక మూడు నెలలపాటు హైదరాబాద్‌లోనే మకాం వేసిన నందా కదిరికి వచ్చినపుడు జల్సాగా ఖర్చులు పెడుతున్నట్లు అతడు నివాసముంటున్న కదిరి మున్సిపల్ పరిధిలోని కుమ్మరోళ్ళపల్లి వాసులు తెలిపారు. 15 రోజుల క్రితం ఖరీదైన కారులో వచ్చి, వారం రోజులపాటు ఇక్కడే ఉన్నాడని చెబుతున్నారు. అల్లరి చిల్లరిగా తిరిగే నందాకు ఇంత ఖరీదైన కారు ఎలా వచ్చిందోనని గ్రామస్థులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తన సమీప బంధువు అనారోగ్యం బారిన పడినపుడు పుట్టపర్తిలో చేర్పించి, 15రోజుల పాటు ఇక్కడే ఉన్నాడనీ, ఆ సమయంలో పలువురు కొత్త వ్యక్తులు వచ్చి, నందాను కలిసేవారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ కాల్పుల కాంట్రాక్టు నుంచి వైదొలగడానికి నందా ప్రయత్నించగా విక్రమ్ గౌడ్ స్వయంగా పుట్టపర్తికి వచ్చి, నందాను ఒప్పించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. గత నెల 28న హైదరాబాద్‌లో కాల్పులు జరగ్గా 30న అక్కడి పోలీసులు కదిరికి వచ్చి నందా కోసం గాలించారనీ, అతడు ఇక్కడ లేకపోవడంతో కర్ణాటకలో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అతడి నేర ప్రవృత్తి గురించి ఆరా తీయడంతో కదిరి పోలీసులు ఉలిక్కిపడ్డారు. వెంటనే నందాకు సంబంధించి మొత్తం సమాచారాన్ని సేకరించే పనిలో పడ్డారు. ఈ మేరకు రూపొందించిన ఓ ఫైల్‌ను తెలంగాణ పోలీసులకు అందించనున్నారు. ఏది ఏమైనా విక్రమ్ గౌడ్‌పై కాల్పుల కేసులో కదిరి గ్యాంగ్ ఉందంటూ మూడురోజుల పాటు మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బుధవారం సిటీ పోలీసు కమిషనర్ నిర్వహించిన సమావేశంలో కదిరికి చెందిన యువకులు ఉన్నారంటూ వారి ఫొటోలను సైతం చూపించడం, ఈ కార్యక్రమాన్ని మీడియా ప్రత్యక్ష ప్రసారం చేయడం పట్టణంలో కలకలం సృష్టించింది.

# ఇంజనీరింగ్ విద్యార్థికి గాయాలు

**ర్యాగింగ్ చేశారంటున్న కుటుంబికులు..**
**ఆ అవకాశమే లేదంటున్న**
**కళాశాల యజమాన్యం**

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జిల్లా కేంద్రంలో ఓ ఇంజనీరింగ్ విద్యార్థి బుధవారం గాయపడటం, అందుకు ర్యాగింగే కారణమంటూ వచ్చిన కథనాలు కలకలం రేపాయి. నగర శివారులోని ఓ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి నితీష్‌రెడ్డికి గాయాలవడం దుమారమైంది. సీనియర్ల ర్యాగింగ్ నేపథ్యంలోనే దాడి చేసినట్లు విద్యార్థి కుటుంబికులు ఆరోపిస్తున్నారు. కళాశాల యాజమాన్యం మరోలా చెబుతోంది. తిరుపతి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం లభిస్తుందని ఆశించాననీ, అక్కడ సీటు రాకపోవడంతో తల్లిదండ్రుల బలవంతంతో ఈ కళాశాలలో చేరానని నితీష్‌రెడ్డి సీనియర్ విద్యార్థితో చెప్పినట్లు వాదిస్తోంది. మంగళవారం సాయంత్రం కళాశాల పర్యవేక్షకుడి అనుమతి లేకుండా నితీష్‌రెడ్డి బయటికెళ్లాడు. ఇదే క్రమంలో కొందరు తన గొంతు, చేతిపై బ్లేడుతో కోసినట్లు విద్యార్థి చెబుతున్నాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలించారు. ర్యాగింగ్ ఆరోపణల్లో వాస్తవం లేదని కళాశాల యాజమాన్యం వాదిస్తోంది. బుక్కరాయసముద్రం మండలం గోవిందంపల్లికి చెందిన నితీష్‌రెడ్డి నగర శివారులోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఈసీఈ మొదటి సంవత్సరంలో చేరాడు. కళాశాల హాస్టల్‌లో నితీష్‌రెడ్డి మూడు రోజుల క్రితం చేరాడు. ఈ నేపథ్యంలో ఏం జరిగిందో తెలియదు కానీ... బుధవారం ఉదయం విద్యార్థి గొంతు, చేతికి బ్లేడుతో కోసిన గాయాలతో కళాశాలకు కూతవేటు దూరంలో రోడ్డు పక్కన చెట్లలో పడి ఉన్నాడు. స్థానికులు గమనించి, ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న విద్యార్థి కుటుంబికులు అక్కడికి చేరుకుని, అపస్మాకర స్థితిలో చికిత్స పొందుతున్న నితీష్‌రెడ్డిని చూసి బోరుమన్నారు. వెంటనే అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి చికిత్స పొందుతున్నాడు. ప్రాణాపాయం లేదని వైద్యవర్గాలు తెలిపాయి.

**నితీష్‌రెడ్డి సోదరుడు ఏమంటున్నాడంటే..**

'నన్ను సీనియర్లు ర్యాగింగ్ చేస్తున్నారు. నేనిక్కడ ఉండలేను.' అని నితీష్‌రెడ్డి తనకు ఫోన్ చేసి, బాధపడ్డాడని సోదరుడు గిరీష్‌రెడ్డి తెలిపాడు. హాస్టల్‌లోనే సీనియర్లు మద్యం తాగుతూ జూనియర్లను ర్యాగింగ్ చేస్తున్నారని తెలిపాడన్నాడు. తనను కూడా మద్యం తాగాలని బలవంతం చేస్తున్నారని వివరించాడన్నారు. ఈ పరిస్థితుల్లో తాను నితీష్‌రెడ్డిని ఓదార్చానన్నాడు. రెండురోజులు ఓపిక పట్టాలనీ, అమ్మానాన్నలకు నచ్చచెప్పి వేరే కళాశాలలో చేరుస్తామని నచ్చజెప్పానన్నాడు. ఇంతలోనే దాడి జరిగిపోయిందన్నాడు. ర్యాగింగ్‌ను ప్రతిఘటించడంతోనే సీనియర్లు తన సోదరుడిపై కక్ష కట్టి, దాడి చేసి ఉంటారని ఆరోపించాడు. దీనిపై విచారణ చేసి, న్యాయం చేయాలని కోరారు.

# ఎస్కేయూలో ర్యాగింగ్ కలకలం

**ఎస్కేయూ:** వర్శిటీ మహిళా వసతి గృహ ప్రాంగణంలో మంగళవారం ర్యాగింగ్ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపించాయి. సీనియర్ విద్యార్థిని.. జూనియర్ విద్యార్థినిని ర్యాగింగ్ చేయగా... బాధితురాలు మనస్తాపం చెందినట్లు సమాచారం. హుటాహుటిన డిప్యూటీ వార్డెన్ అక్కడకు చేరుకుని, పరిస్థితిని చక్కదిద్దినట్లు తెలిసింది. ఈ అంశంపై ఉన్నతాధికారులను ప్రశ్నించగా... ర్యాగింగ్ లాంటిదేదీ లేదని వారు పేర్కొన్నారు.

**ర్యాగింగ్‌కు పాల్పడితే ఇంటికే: వీసీ**

వర్శిటీలో ర్యాగింగ్‌కు పాల్పడితే ఇంటికి పంపిస్తామని వీసీ ఆచార్య రాజగోపాల్ పేర్కొన్నారు. ఎస్కేయూలో బుధవారం సాయంత్రం వీసీ ఆచార్య రాజగోపాల్ మహిళా వసతిగృహ ప్రాంగణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వీసీ మాట్లాడుతూ... వర్శిటీలో ర్యాగింగ్‌కు చోటులేదన్నారు. విద్యార్థులెవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెక్టార్ లజపతి రాయ్, రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబు, ప్రిన్సిపాల్ సీఎన్ కృష్ణానాయక్, వార్డెన్ హుస్సేన్‌రెడ్డి, ఎస్‌ఈ మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ఉమాపతి, హాస్టళ్ల ఉద్యోగ సంఘం నాయకుడు ఉసేన్‌పీరా పాల్గొన్నారు.

## వేర్వేరుచోట్ల ముగ్గురి ఆత్మహత్య

**ఉరవకొండ/నార్పల/పుట్టపర్తి రూరల్:** జిల్లాలో వేర్వేరుచోట్ల బుధవారం ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారు. ఉరవకొండ మండలం మోపిడి గ్రామానికి చెందిన ఓబులప్ప (35) మంగళవారం అర్ధరాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకుని, ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇతడు పెన్నహోబిలం భూములు కౌలుకు చేసుకుంటూ జీవించేవాడు. పంట పెట్టుబడుల నిమిత్తం రూ.3 లక్షల దాకా అప్పులు చేశాడు. దీనికి అనారోగ్యం తోడయింది. దీంతో అప్పులు తీర్చలేనని బెంగ పెట్టుకున్నాడు. దీంతో మనస్తాపం చెంది ఒంటిపై కిరోసిన్ పోసుకుని, నిప్పంటిచుని, మరణించాడు. శవాన్ని ఉరవకొండ ఆస్పత్రికి తరలించారు. ఇతడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

**కుటుంబ పోషణ భారమై..**

నార్పలలోని తిక్కయ్యస్వామి వీధికి చెందిన చితంబరమ్మ (44) మంగళవారం అర్ధరాత్రి విషపుగుళికలు తిని, మృతి చెందింది. ఈమె భర్త వెంకటరాముడు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు. చితంబరమ్మ కూలి పనులు చేసుకుంటుండేది. తద్వారా వచ్చిన డబ్బుతో కుటుంబ పోషణ భారమై ఇంట్లోనే విషపు గుళికలు మింగి, అపస్మారక స్థితిలో పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు 108 వాహనంలో అనంతపురం సర్వజనాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఆమె తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రాంప్రసాద్ కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

**చెట్టుకు ఉరేసుకుని..**

పుట్టపర్తి మండలంలోని కర్ణాటకనాగేపల్లికి చెందిన సత్యం భార్య జయమ్మ (27) బుధవారం సాయంత్రం ఊరి బ యట తోటలో చెట్టుకు చీరతో ఉరేసుకుని, మరణించింది. ఈమె రాత్రయినా.. కనిపించకపోవడంతో భర్త, బంధువులు గాలించారు. ఊరి బయట చెట్టుకు ఉరేసుకుని, కనిపించింది. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రూరల్ ఏఎస్‌ఐ ప్రసాద్ కేసు నమోదు చేసుకున్నారు. శవాన్ని పెనుకొండ ఆస్పత్రికి తరలించారు. జయమ్మ ఆత్మహత్యకు కారణాలు తెలియ రాలేదు.

## కల్తీ పాల తయారీ కేంద్రంపై విజిలెన్స్ దాడులు

**బుక్కరాయసముద్రం:** మండలంలోని ఏడావుల పర్తి గ్రామానికి చెందిన రామచంద్ర ఇంట్లో నిర్వహిస్తున్న కల్తీ పాల తయారీ కేంద్రంపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు బుధవారం దాడులు చేశారు. కల్తీ పాలు తయారు చేస్తున్న లక్ష్మీపతిని అరెస్టు చేసి, సామగ్రిని సీజ్ చేశారు. ఇతడు రైతుల నుంచి సేకరించిన పాలలో ప్రొద్దుతిరుగుడు నూనె, డాల్డా ఇతర పొడులను కలిపి, మిక్సీలో వేసి, నీరు కలిపి కల్తీ చేసేవాడు. దీంతో దాడులు చేసి, పట్టుకున్నారు. దాడుల్లో విజిలెన్స్ సీఐ రెడ్డెప్ప, ఆహార కల్తీ నియంత్రణాధికారి రవిశంకర్, అసిస్టెంట్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరయ్య, ఆర్‌ఐ చాంద్‌బాషా పాల్గొన్నారు.

☛ ఆ దిశగా ఎన్‌ఏడీ ఏర్పాటు ☛ యూజీసీ ఆధ్వర్యంలో నిర్వహణ ☛ ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి అమలు ☛ 24 గంటల్లోపే జారీకి చర్యలు.. ☛ నకిలీ సర్టిఫికెట్లకు చెక్




# సర్టిఫికెట్లకు డిజిటల్ రక్ష







Certificate of Recognition

## 2019 వరకూ ఉచితంగా సేవలు


ఎన్‌ఏడీ ఈ సేవలను తొలుత అన్ని విద్యాసంస్థల విద్యార్థులకు 2019 సెప్టెంబర్ దాకా యూజర్‌చార్జీలు తీసుకోకుండానే ఉచితంగా అందజేయనుంది. 24 గంటల్లోపే సేవలు అందుతాయి. యూజీసీ నిర్వహించే నెట్, సీబీఎస్‌ఈ, టెట్ ధ్రువపత్రాలను కూడా ఇదే జారీ చేయనుంది. ఈ సంస్థ సేవలు పొందేందుకు విద్యార్థులు, విద్యాసంస్థలు నేరుగా ఈ సంస్థ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌ఏడీ. జీఓవి.ఇన్‌లో తొలుత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

ఎస్కేయూ

విశ్వవిద్యాలయాల ధ్రువపత్రాల జారీ వ్యవస్థ డిజిటలైజ్ కానుంది. నకిలీవి ముద్రించడానికి వీల్లేని విధంగా విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) అత్యంత భద్రతాపరమైన చర్యలు తీసుకోనుంది. దేశంలో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు చదువులకు సంబంధించిన అన్ని రకాల మార్కుల ధ్రువపత్రాలు, పట్టాలు, అవార్డు షీట్ల జారీ నిమిత్తం సరికొత్త వ్యవస్థకు రూపకల్పన చేసింది. దీనికి నేషనల్ ఆకడమిక్ డిపాజిటరీ (ఎన్‌ఏడీ)గా నామకరణం చేసింది. ఈ సంస్థ 2017-18 విద్యా సంవత్సరం నుంచే డిజిటలీకరణ రూపంలో సేవలు అందించనుంది. ఇదివరకే రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలల సిబ్బందికి ఈ అంశంపై ఢిల్లీలో శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ధ్రువపత్రాలను పోగుట్టుకున్నా, ప్రకృతి విపత్తుల మూలంగా పనికి రాకుండా పోయినా, అగ్ని ప్రమాదాల్లో కాలిపోయినా తిరిగి వాటిని పొందేందుకు ఇకపై ఎన్‌ఏడీని ఆన్‌లైన్‌లో సంప్రదించాలి. గతంలో ఈ పత్రాల కోసం ఎక్కడైతే చదివారో ఆ విద్యాసంస్థకు దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. అవి ఆరు నెలలో, ఏడాదికో అందజేసేవి. ప్రస్తుతం ఆ పత్రాలను 24 గంటల్లోపు జారీ చేసేలా ఎన్‌ఏడీ చర్యలు తీసుకోనుంది.

## వివరాలను ఎన్‌ఏడీకి ఎలా పంపాలి?

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఏటా విద్యార్థులకు జారీ చేసే పట్టాలు, అవార్డు షీట్లు, డిప్లమా సర్టిఫికెట్లు, మార్కుల ధ్రువపత్రాలను ముందుగా ఎన్‌ఏడీ తన డేటాబేస్‌లో నమోదు చేసుకుంటుంది. దానికో ప్రత్యేకమైన యూనిక్ ఐడీ నెంబర్‌ను కేటాయించి, భద్రపరుస్తుంది. ఆ సమాచారాన్ని ఎవరూ తస్కరించకుండా కట్టుదిట్టమైన భద్రత ఉంటుంది. సీడీఎస్ఎల్, ఎన్‌డీఎంఎల్ అనే రెండు సంస్థల సహకారంతో పూర్తిగా డిజిటలీకరణతో కూడిన ధ్రువపత్రాలను తయారు చేసి, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు పంపుతుంది. రాష్ట్ర పరిధిలోని విశ్వవిద్యాలయాలు డీమ్డ్‌వర్శిటీ, ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విశ్వవిద్యాలయాలు, వృత్తి విద్యా కళాశాలలు, ఐటీఐ, పాలిటెక్నిక్ వంటి విద్యాసంస్థలు మొత్తం దీని పరిధిలోకి వస్తాయి. అవి తమ వద్ద ఏటా నమోదయ్యే విద్యార్థుల ఉత్తీర్ణత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఎన్‌ఏడీకి పంపించాలి. ఈ సంస్థ.. విద్యార్థి ఆధార్ నెంబర్‌తోపాటూ ఎన్‌ఏడీకి మాత్రమే ప్రత్యేకంగా ఉండే యూనిక్ ఐడీ నెంబర్‌ను కేటాయించి, తిరిగి ఈ సమాచారాన్ని కళాశాలలకు ఆన్‌లైన్‌లో ఆప్‌డేట్ చేస్తుంది. పక్కా భదత్రతో కూడిన పత్రాలను అప్పుడు విద్యార్థులకు జారీ చేసేలా యూజీసీ ఎన్‌ఏడీకి రూపకల్పన చేసింది. పూర్వ విద్యార్థుల రికార్డులను కూడా సమర్పించాలని ఎన్‌ఏడీ.. విద్యాసంస్థలను కోరింది. ఈ సంస్థ పూర్తిగా యూజీసీ నియంత్రణలోనే పని చేస్తుంది. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల ఆచార్యులు, కళాశాలల అధ్యాపకులకు ఈ అంశంపై అవగాహన కల్పించారు. ఎస్కేయూ నుంచి మాజీ రెక్టార్ ఆచార్య శ్రీధర్, జేఎన్‌టీయూ నుంచి పరీక్షల విభాగాధిపతి ఆచార్య శశిధర్ ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అందుబాటులో డిజిటలీకరణ ధ్రువపత్రాలు

సీడీఎస్ఎల్, ఎన్‌డీఎంఎల్ సహకారంతో డిజిటలైజ్డ్ ధ్రువపత్రాలను తయారుచేసి విశ్వవిద్యాలయాలకు పంపుతుంది. ఇటీవల ఢిల్లీలో మాన వ వనరుల మంత్రిత్వ శాఖ నిర్వహించిన శిక్షణలో జేఎన్‌టీయూ తరపున పాల్గొన్నా. దేశంలో అన్ని విశ్వ విద్యాలయాలు, కళాశాలల నుంచి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. మేకిన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిర్ణ యం తీసుకున్నారు.

– శశిధర్, ఆచార్యుడు, జేఎన్‌టీయూ



## ఎన్‌ఏడీతో ఒప్పందం చేసుకున్న మొదటి వర్శిటీ ఎస్కేయూ

ఎన్‌ఏడీతో ఒప్పందం చేసుకున్న మొదటి వర్శిటీ ఎస్కేయూనే. దీంతో సర్టిఫికెట్లకు మరింత భద్రత చేకూరనుంది. వర్శిటీల పని భారం కూడా తగ్గుతుంది. ఇది మంచి నిర్ణయం. విద్యార్థుల ప్రయోజనం కోసమే ఒప్పదం చేసుకున్నారు. సర్టిఫికెట్లు పోగొట్టుకున్నా విద్యార్థులు ఇక యూనివర్శిటీ, కళాశాలల చుట్టూ తిగనవసరంలేదు. 24 గంటల్లో వారి చెంతకు అందుతాయి. ఇందుకోసం ప్రతి విద్యార్థి నుంచి అడ్మిషన్స్ సమయంలోనే ఆధార్ నెంబర్ తీసుకున్నాం. దేశ వ్యాప్తంగా ఇదే పద్ధతి అమలు కానుంది.

– ఆచార్య సుధాకర్‌బాబు, రిజిస్ట్రార్



---

## ఆస్తి పంచుకున్నారు..

# అన్నం పెట్టరు..

పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు



వృద్ధురాలు రంగమ్మ

**విడపనకల్లు :**

పట్టెడన్నం కోసం 90 యేళ్ల వృద్ధురాలు రంగమ్మ విడపనకల్లు పోలీసులను బుధవారం ఆశ్రయించింది. మండలంలోని వీ కొత్తకోట గ్రామానికి చెందిన ఈమెకు కుమారుడు, కోడలు, ఇద్దరు మనవళ్లు, మనవరాళ్లు ఉండేవారు. కుమారుడు, కోడలు అనారోగ్యంతో పదేళ్ల కిత్రం మృతి చెందారు. ఇద్దరు మనవళ్లు, మనవరాలికి పెళ్లి కూడా చేసింది. తనకున్న ఐదెకరాల మాగాణి, ఎకరా బయలు భూమిని వారి పేరిట చేయించింది. అయినా.. మనవళ్లు, మనవరాలు తనకు ముద్ద అన్నం పెట్టడం లేదని పోలీసులతో ఆవేదన వ్యక్తం చేసింది. పెద్ద మనవడు మూడు నెలల క్రితం తనకు అన్నం పెడతానని బ్యాంకులో ఉన్న రూ.50 వేలు డ్రా చేయించి, తీసుకున్నాడని తెలిపింది. డబ్బు తీసుకున్నాక తనను బయటకు గెంటాడని బోరున విలపించింది. తనకు అన్నం పెట్టేలా చూడాలని పోలీసులను వేడుకుంది. వృద్ధురాలు స్పష్టంగా మాట్లాడలేదు. చెవులు కూడా సరిగా వినిపించవు. మనవళ్లను పిలిపించి, న్యాయం చేస్తామని ఆమెకు పోలీసులు హామీ ఇచ్చారు.

## హెచ్చెల్సీ ఆయకట్టుకు నీటి కష్టాలు..

- రెండేళ్లుగా క్షీణించిన లభ్యత..
- పొలాలకు తగ్గుతున్న డిమాండ్..
- సాగుకు ముందుకురాని కౌలు రైతులు..
- పడిపోతున్న భూముల ధరలు..
- అమ్మేందుకు సిద్ధపడుతున్న యజమానులు..
- కొనేందుకు ఆసక్తి చూపని వ్యాపారులు..



డిస్ట్రిబ్యూటరీకి చివర్లో ఉన్న నా పొలాన్ని నేటికీ చదును చేయలేదు. బీడుగానే వదిలేసుకున్నా. ఆగస్టులో నీరు వదిలితే సెప్టెంబర్‌లో మా పొలాలకు అందుతుంది. అప్పటి వరకు ఎగువనున్న రైతులే నీరు వాడేసుకుంటారు. చివరి ఆయకట్టుకు నీరు అందడం కష్టంగా ఉంటుంది. కౌలుకిచ్చి ఆరుతడి పంటలు సాగు చేసేవాళ్లం. ఇప్పుడు కౌలు రైతులు కూడా ముందుకు రాకపోవడంతో మేమే పొలాలు సాగు చేసుకుంటున్నాం. ఈ ఏడాది నీటి లభ్యతపై ఆశలు సన్నగిల్లుతున్నాయి. నీటి లభ్యతను బట్టి పంట సాగుపై నిర్ణయం తీసుకుంటాం.

**- సోమనాథ్, దేవగిరి**

# అమ్మకానికి ఆయకట్టు



**కొనే వారు లేరు.. కౌలు చేసే వారు లేరు..**

**రాయదుర్గం**

ఆయకట్టు కన్నీరు పెట్టుకుంటోంది. నీరు లేదు. కౌలు చేసే వారు కూడా కరువయ్యారు. కొనేవారు అసలే లేరు. వెరసి.. మాగాణి.. బీడవుతోంది. తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) కింద ఉన్న ఆయకట్టు భూముల క్రయవిక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. భూములు అమ్మేందుకు రైతులు సిద్ధంగా ఉన్నా.. కొనుగోలు చేసేందుకు మాత్రం వ్యాపారులు ముందుకు రావడం లేదు. దీనికితోడు ఆయకట్టులో పంట సాగు చేసేందుకు కౌలు రైతులు కూడా నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఏటా ఆయకట్టు రైతుకు నీటి గండాన్ని ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. రెండేళ్లుగా ఎదురవుతున్న చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, ఆయకట్టు పొలాలను అమ్మేందుకు రైతులు ముందుకొస్తున్నా.. కొనుగోలు చేసేందుకు మాత్రం ఎవరూ ఆసక్తి చూపట్లేదు. దీంతో పదేళ్ల క్రితం ఆయకట్టు పొలాలకున్న డిమాండ్‌కు ఇప్పటి పరిస్థితితో బేరీజు వేస్తే పూర్తి భిన్నంగా ఉంది. ఈ ఏడాది కూడా నీటి లభ్యత కష్టతరం కావడంతో భూముల ధరలు పూర్తిగా తగ్గుముఖం పడుతున్నాయి. కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లో తుంగభద్ర ఎగువ కాలువ కింద 28 వేల ఎకరాలకుపైగా తడి, ఆరుతడి పంటలు సాగు చేసే ఆయకట్టు ఉంది. ఉన్న 16 డిస్ట్రిబ్యూటరీల పరిధిలో కేటాయించిన ఆయకట్టు సాగు పరిస్థితి రెండేళ్లుగా అగమ్యగోచరంగా మారింది.

## కౌలుకు ముందుకు రాని రైతులు

ఎగువ కాలువ ఆయకట్టులో పంట సాగు చేసేందుకు కౌలు రైతులు గతంలో పోటీగా ధరలు పెంచుకుంటూ వెళ్లేవారు. దీనిని ఆసరాగా చేసుకున్న భూ యజమానులు ధరలు కూడా పెంచేసి, ఎక్కువ కౌలు చెల్లించే వారికే భూములను అప్పగించేవారు. తర్వాత పరిస్థితి తారుమారైంది. నీటి లభ్యత ప్రశ్నార్థకమవడంతో భూముల యజమానులు కౌలు రైతుల వెంట పరుగులు తీయాల్సి వస్తోంది. సాధారణంగా జూన్ నుంచే కౌలు చేసే రైతులు పొలాలను అన్వేషిస్తూ పోటీగా యజమానులతో బేరసారాలు చేయడం మొదలు పెట్టేవారు. దీని ప్రకారం ఎకరాకు రూ.20 వేల నుంచి రూ. 25 వేల వరకు కౌలు ధర పలికేది. పరిస్థితి తిరగబడటంతో ప్రస్తుతం రూ.10 వేల నుంచి రూ.15 వేలకు పడిపోయింది. వరి, మిరప సాగు చేసే పొలాల్లో రూ.20 వేల దాకా పంటకు చెల్లించేవారు. ఇప్పుడు రూ.15 వేలకు కౌలుకు ఇస్తామన్నా రైతులు ముందుకు రావడం లేదు. ఆరుతడి పంటలైన మొక్కజొన్న, ప్రొద్దుతిరుగుడు లాంటి పంటలకు గతంలో రూ.15 వేలు చెల్లించి, చివరి ఆయకట్టు పొలాలను కౌలుకు తీసుకునేవారు. ఇప్పుడు రూ.10 వేలు కూడా ఇవ్వలేని పరిస్థితి. జూన్‌లోనే కౌలు వ్యవహారాలు మొదలయ్యేవి. ఈ ఏడాది ఆగస్టు ప్రారంభమైనా నీటి లభ్యతపై నీలినీడలు అలుముకోవడంతో ఇప్పటివరకు కౌలు వ్యాపారాలు ప్రారంభం కాలేదు. దీంతో భూ యజమానులు పొలాలను బీళ్లుగా వదిలేసుకుని నీటి లభ్యతపై ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. పొలాల్లో బోర్లున్నా.. ఉప్పు శాతం ఎక్కువగా ఉండటంతో పంటలు సాగు చేయలేని దుస్థితి. ఈ నేపథ్యంలో ఎగువ కాలువ నుంచి అందే తుంగభద్ర జలాలపైనే పంట సాగు ఆధారపడి ఉంది. బోర్లున్నప్పటికీ ఏ మాత్రం ప్రయోజనం లేదనే ఆవేదన అన్నదాతలు వ్యక్తం చేస్తున్నారు.

కనుచూపు మేర వరి పంట..
మనిషి తొడల ఎత్తు పెరిగిన పైరు..
ఎంత చూసినా.. తనివితీరని పసిరిక..
ఎల్లలు లేని మాగాణి..

ఇది ఏ కోనసీమో అనుకుంటే పొరబాటే..
దాని తలదన్నేది..
అచ్చంగా అనంత జిల్లాలోనిది..
హెచ్చెల్సీ ఆయకట్టు ఇది..

ఈ భూములు.. బంగారు బాతులు..
ధాన్యపు మూటలు.. సిరుల పంటలు..
ఎవ్వరూ అమ్మేవారు కాదు..
ఆ ఆలోచన కూడా చేసేవారు కాదు..

కౌలు చేసేందుకు పోటీపడేవారు..
రేటు పూటపూటకీ పెంచేవారు..
భూ యజమానుల వెంట పడేవారు..
ఈ ఏడాది ఇవ్వాలంటూ బతిమలాడేవారు..

జస్ట్.. రెండేళ్లలో పరిస్థితి తిరగబడిపోయింది..
అంతా తారుమారైంది..
హెచ్చెల్సీ నీరందక మాగాణి.. ఎండిపోయింది..
బంగారు భూమి.. బీడయింది..


కౌలు చేసే వారు లేరు..
రేటు తగ్గిస్తామన్నా.. కొనేవారు రారు..
బీడు పెట్టలేక.. పంట పెట్టుకోలేక..
ఆయకట్టు రైతు కన్నీరు పెట్టుకుంటున్నాడు..

ఏమిటీ దైన్యం?
ఎందుకింత దౌర్భాగ్యం?
ఎంతటి దుర్భిక్షం?
కణేకల్లు మాగాణికా.. ఈ దుస్థితి?

భవిష్యత్‌ను తలచుకుంటే..
భయమేస్తోంది..
ఇలాగైతే.. జిల్లాలో ఎలా బతకాలి?
ఏం తిని ప్రాణం నిలుపుకోవాలి?

## పడిపోతున్న భూముల ధరలు..

పదేళ్ల క్రితం ఎగువ కాలువ కింద ఉన్న ఆయకట్టు పొలాలకు గిరాకీ భలేగా ఉండేది. పుష్కలమైన తుంగభద్ర జలాలతో ఆశాజనకమైన దిగుబడితో పంటలు పండిస్తూ పుడమి తల్లిని పులకరింపజేసే అన్నదాతలు ఆనందంగా జీవించేవారు. రెండేళ్లుగా నీటి లభ్యత పూర్తిగా క్షీణిస్తుండటంతో ఆయకట్టు పొలాల ధరలు ఏటికేటికీ పడిపోతున్నాయి. కణేకల్లు మండలంలోని డిస్ట్రిబ్యూటరీల ఎగువనున్న ఆయకట్టు ధర రెండేళ్ల క్రితం ఎకరా రూ.20 లక్షల దాకా పలికేది. చివరి ఆయకట్టులో రూ.15 లక్షల దాకా ఉండేది. ప్రస్తుతం ఎగువనున్న పొలాలకు రూ.15 లక్షలు, చివర ఉన్న వాటికి రూ.8 లక్షలు కూడా లభించట్లేదు. బొమ్మనహాళ్ మండలంలోని డిస్ట్రిబ్యూటరీ ఎగువనున్న భూములు ఎకరా రూ.12 లక్షల దాకా.. చివరి ఆయకట్టులో రూ.10 లక్షల దాకా పలికేవి. ప్రస్తుతం



వాటి ధరలు రూ.4 లక్షల చొప్పున క్షీణించాయి. దీనికి తోడు భూములు విక్రయించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నా.. కొనుగోలు చేసేందుకు మాత్రం ఆసక్తి చూపడం లేదు. దీంతో ఆయకట్టులో పొలాలను చాలా మంది రైతులు అమ్మకాలకు పెట్టారు. ధరలు కూడా ఏటా తగ్గిపోతుండటంతో భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. దీంతో కొనుగోలు చేసేందుకు ముందుకు రాకపోతుండటంతో ఒక వైపు కౌలు రైతులు లేక, మరో వైపు భూములు అమ్ముడుపోక, భూ యజమానులు నేరుగా సాగు చేయలేక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా నీటి లభ్యత పూర్తిగా పడిపోవడం భూముల ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తుండటంతో అయోమయ పరిస్థితి నెలకొంది.

## నీటి లభ్యతను బట్టి పంట సాగు

గతంలో జూన్ చివరి నుంచి వరినారు వేసుకునే వాళ్లం. వర్షాభావ పరిస్థితులతో ప్రస్తుతం రెండు నెలలు ఆగాల్సి వస్తోంది. ఈ నెలలో నీరు విడుదల చేస్తే పరిస్థితిని గమనించి, పంట పెట్టుకుంటాం. వరి సాగు చేసే భూముల్లో ఆరుతడి పంటలు పెట్టుకుంటున్నాం.



ఆ పంటకైనా నీరు అందుతుందనే నమ్మకం లేదు. దీంతో దుక్కులు కూడా దున్నుకోలేదు. నీటి పరిస్థితులను బట్టి పంట సాగుపై దృష్టి పెడతాం.

**- రామాంజనేయులు, రంగాపురం క్యాంపు**

## ఏడాదిగా అమ్మకానికి పెట్టా

డిస్ట్రిబ్యూటరీకి చివర్లో ఉన్న రెండెకరాల పొలాన్ని ఏడాదిగా అమ్మకానికి పెట్టా. ఎకరా రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల దాకా గతంలో అమ్ముడుపోయేది. ప్రస్తుతం రూ.12 లక్షలకే అమ్ముతానంటున్నా.. కొనుగోలు చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. నీళ్లు సక్రమంగా వస్తాయనే నమ్మకం లేకపోవడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. భూముల ధరలు కూడా పూర్తిగా పడిపోతున్నాయి.



**- వెంకటేశులు, యర్రగుంట**

# 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?

ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

## జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటౌ(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?

ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?

ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) సి | 7) సి | 13) ఎ | 20) బి | 27) సి | 34) సి |
| 2) డి | 8) ఎ | 14) డి | 21) సి | 28) సి | 35) ఎ |
| 3) బి | 9) డి | 15) బి | 22) డి | 29) బి | 36) బి |
| 4) సి | 10) ఎ | 16) డి | 23) డి | 30) డి | 37) బి |
| 5) డి | 11) సి | 17) బి | 24) బి | 31) బి | 38) డి |
| 6) సి | 12) డి | 18) సి | 25) బి | 32) ఎ | 39) సి |
| | | 19) బి | 26) డి | 33) సి | 40) డి |

## ఉద్యోగాలు

### ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.

**ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు:** జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
**టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు:** జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
**వయసు:** అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
**అర్హత:** 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ కేంద్రాలు:** బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
**ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** ఆగస్టు 5 నుంచి
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 25
**వెబ్‌సైట్:** www.joinindiannavy.gov.in

### జిటిబిహెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం ఖాళీలు:** 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
**అర్హత:** ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
**వయసు:** దరఖాస్తు నాటికి 30 ఏళ్లు మించరాదు
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
**ఇంటర్వ్యూ:** ఆగస్టు 21 నుంచి 24 వరకు
**ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల:** ఆగస్టు 19న
**దరఖాస్తు ఫీజు:** రూ.500
**దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ:** ఆగస్టు 8
**చిరునామా:** Medical Director, GTB Hospital, Delhi
**వెబ్‌సైట్:** http://www.delhi.gov.in

### రాజ్యసభ సెక్రటేరియెట్


రాజ్యసభ సెక్రటేరియెట్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.


**మొత్తం ఖాళీలు:** 115
**పోస్టులు - ఖాళీలు:** పార్లమెంటరీ ఇంటర్‌ప్రిటర్ (ఇంగ్లీష్ / తెలుగు 1, ఒడియా 1), అసిస్టెంట్ లెజిస్లేటివ్ / కమిటీ / ప్రోటోకాల్/ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ 20, స్టెనోగ్రాఫర్ (ఇంగ్లీష్) 11, సెక్యూరిటీ అసిస్టెంట్(గ్రేడ్ 2) 21, సెక్రటేరియెట్ అసిస్టెంట్ (ఇంగ్లీష్ 30, హిందీ 7, ఉర్దు 2), ట్రాన్స్‌లేటర్ 19, ప్రూఫ్ రీడర్ 3)
**అర్హత:** డిగ్రీ/ సంబంధిత విభాగంలో పీజీ పూర్తిచేసి ఉండాలి. నిమిషానికి 40 ఇంగ్లీష్/ హిందీ పదాల టైపింగ్.
**వయసు:** పోస్టును అనుసరించి దరఖాస్తు నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
**ప్రొబెషన్:** రెండేళ్లు
**ఎంపిక:** ప్రిలిమినరీ & మెయిన్ ఎగ్జామ్స్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా
**ప్రిలిమినరీ ఎగ్జామ్ సెంటర్లు:** హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
**దరఖాస్తు ఫీజు:** రూ.300
**ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 18
**వెబ్‌సైట్:** www.rajyasabha.nic.in

# What is the ratio between the speed..

## QUANTITATIVE APTITUDE

**Direction (1-5) Study the following line graph carefully and answer the given question.**
**The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.**




1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?( if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



**B. Krishna Kishore**
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

## RRB, PO's Special

**Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.**
**Give Answer if**
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a + 7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$
13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$
14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$
15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

## Hints & Solutions

**(1-5) :**

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \gg 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \gg 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method
Mobile + 25%    Laptop − 15%
+5%
[5−(−15)] = 20%    [25 −5)] = 20%
Required ratio = 1 : 1
C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do $x$ unit in 1 hr and in second group a man can do $y$ unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here $d$ = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ $x$.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

**(11-15):**

11. (3) I. $a(a + 7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a + 10) - 3(a + 10) = 0$
$\Rightarrow (a - 3)(a + 10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a - 3) - 14(a - 3) = 0$
$\Rightarrow (6a - 14)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b + 3) + 7(b + 3) = 0$
$\Rightarrow (6b + 7)(b + 3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a - 3) - 12(a - 3) = 0$
$\Rightarrow (5a - 12)(a - 3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b - 12) - 6(5b - 12) = 0$
$\Rightarrow (5b - 6)(5b - 12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a + 6) + 27(a + b) = 0$
$\Rightarrow (9a + 27)(a + 6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b - 4) + 3(b - 4) = 0$
$\Rightarrow (b + 3)(b - 4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

## అడ్మిషన్స్

### ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**కోర్సులు:** పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
**కాల వ్యవధి:** 24 వారాలు
**కోర్సుల ప్రారంభం:** సెప్టెంబరు 18 నుంచి
**కోర్సు:** జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్డ్ డిప్లొమా
**విభాగం:** బిగ్ డేటా అనలిటిక్స్
**కాల వ్యవధి:** 16 వారాలు
**కోర్సు ప్రారంభం:** సెప్టెంబరు 18 నుంచి
**విభాగాలు:** ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్మెంట్/ జావా ఎంటర్ప్రైజ్ ఎడిషన్
**కాల వ్యవధి:** 12 వారాలు
**కోర్సు ప్రారంభం:** సెప్టెంబరు 11 నుంచి
**వెబ్సైట్:** http://nielit.gov.in/calicut

### కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సు**ల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**కోర్సులు:** బిఏ/ బికాం(జనరల్/ కంప్యూటర్స్)
**అర్హత:** ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
**వయసు:** 18 ఏళ్లు నిండి ఉండాలి
**యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష:** సెప్టెంబరు 10
**దరఖాస్తు ఫీజు:** రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్లో సమర్పించాలి.
**దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ:** సెప్టెంబరు 1
**వెబ్సైట్:** www.sdlceku.co.in

### ఐఐఎఫ్టి

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్టి)- ఎంబిఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
**కోర్సు వ్యవధి:** రెండేళ్లు
**క్యాంపస్లు:** న్యూఢిల్లీ, కోల్కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
**అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
**ఎంపిక:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
**రాత పరీక్ష:** నవంబరు 26న
**ఆన్లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** సెప్టెంబరు 8
**విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ:** ఫిబ్రవరి 15
**వెబ్సైట్:** www.iift.edu

## ఉద్యోగాలు

### ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్స్ట్రక్టర్
**దరఖాస్తు సబ్మిషన్కు ఆఖరు తేదీ:** ఆగస్టు 31
**వెబ్సైట్:** www.niepid.nic.in



మాట్లాడుతున్న డీఐజీ

## ప్రజలతో సఖ్యతగా మెలగండి

**పోలీసు ప్రతిష్ఠ పెంచండి**

**డీఐజీ ప్రభాకర్‌రావు**

**ఎస్పీ జీవీజీతో కలిసి**

**బ్లూకోల్ట్ వాహనాల ప్రారంభం**

**ఆంధ్రజ్యోతి, అనంతపురం:** ప్రజలతో సఖ్యతగా మెలిగి పోలీసు ప్రతిష్ట పెంచాలని డీఐజీ ప్రభాకర్‌రావు పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి పనిచేయాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో నేరాలు, ఘర్షణలు తదితర సందర్భాల్లో తక్షణమే స్పందించి చర్యలు తీసుకునేందుకు 16 బ్లూకోల్ట్ ద్విచక్ర వాహనాలను సిద్ధం చేశారు. వాటిని ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్‌తో కలిసి డీఐజీ ప్రభాకర్‌రావు బుధవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. ఏదైనా ఘటన చోటు చేసుకున్న సందర్భాల్లో పోలీసులు ఆ ప్రాంతానికి వస్తున్నారని గ్రహించేందుకు బ్లూకోల్ట్ వాహనాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి వాహనానికీ సైరన్, రెడ్‌లైట్, మైక్‌లను అమర్చడమే ఇందుకుకారణమన్నారు. పట్టణ ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ ముఖ్యమన్నారు. పోలీసులు ప్రజల మధ్య ఉండడం ద్వారా నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. చైన్ స్నాచింగ్‌లు, ఘర్షణలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో తిరగాలన్నారు. సిబ్బందితో మ్యాన్‌ప్యాక్, హెల్మెట్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒరేయ్ అనే రోజులు పోయాయని, ప్రజలతో మంచిగా మెలగాలన్నారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రితో పాటు పలువురు డీఎస్పీలు,సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



బ్లూకోల్ట్ వాహనాలను ప్రారంభిస్తున్న డీఐజీ



ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీఈఓ, కౌన్సెలింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులు

# 7,041 మంది ఉపాధ్యాయులకు స్థానచలనం

**అనంతపురం అర్బన్:** ఉపాధ్యాయుల బదిలీల జాతర ముగిసింది. సుమారు పదిరోజుల పాటు ఈ ప్రక్రియ కొనసాగింది. గత నెల 22న కౌన్సెలింగ్ ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. తొలుత విద్యాశాఖ మార్గదర్శకాలపై ఉపాధ్యాయవర్గం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆందోళన బాటపట్టింది. దీంతో అనేకసార్లు మార్గదర్శకాలు మార్పు చేస్తూ వచ్చారు. ఫలితంగా బదిలీలపై కొంత గందరగోళం కొనసాగుతూ వచ్చింది. దీంతో ఇటు అధికార యంత్రాంగం.. అటు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదర్కోవాల్సి వచ్చింది. చివరికి బదిలీల ప్రక్రియ ప్రారంభించి బుధవారం నాటికి ముగించారు. పదిరోజుల పాటు జిల్లా సైన్స్‌సెంటర్‌లో బదిలీల ప్రక్రియ ఓ జాతరలా సాగింది. నిత్యం వేలాది మందితో కిటకిటలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకూ పడిగాపులు కాస్తూ.. ఉపాధ్యాయులు అవస్థలు పడ్డారు. ఎట్టకేలకు బుధవారం ప్రక్రియ ముగిసింది. అధికారిక లెక్కల ప్రకారం 10,174 మంది టీచర్లు బదిలీలకు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 10,113 దరఖాస్తులు ఆమోదం పొందగా.. 61 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. అర్హత ఉన్న ఉపాధ్యాయులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తమ్మీద 7,041 మంది ఉపాధ్యాయులు ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్లారు. ఇందులో జిల్లాపరిషత్ ఉపాధ్యాయులు 6808 మంది ఉండగా.. ప్రభుత్వయాజమాన్య పాఠశాలల పరిధిలోని ఉపాధ్యాయులు 233 మంది ఉన్నారు. జిల్లా పరిషత్ పరిధిలోని ఉపాధ్యాయులు 9,782 మంది బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 5992 మంది తప్పనిసరిగా బదిలీ కావాల్సి వచ్చింది. 3790 మంది రిక్వెస్ట్ కింద దరఖాస్తు చేసుకున్నారు. వీరందరిలో 6808 మంది బదిలీ కోరుకుని ఇతర స్థానాలకు వెళ్లారు. 1102 మంది గైర్హాజరుకాగా.. 1656 మంది హాజరైనా.. అనుకూలమైన ప్లేస్‌లు లేకపోవడంతో నాట్ ఆప్టెడ్ ఇచ్చి వెళ్లారు. 214 మంది టీచర్ల ఉత్తర్వులు పెండింగులో పడ్డాయి. ప్రభుత్వయాజమాన్య పరిధిలో 331 మంది టీచర్లు బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 189 మంది తప్పనిసరిగా బదిలీ కావాల్సి ఉండగా.. 142 మంది రిక్వెస్ట్ కింద దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 233 మంది బదిలీపై వెళ్లగా.. 17 మంది గైర్హాజరుకాగా.. 76 మంది హాజరై నాట్ ఆప్టెడ్ ఇచ్చారు. బదిలీలు ముగియడంతో ఇటు అధికార యంత్రాంగం.. అటు ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

### సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల బదిలీల వివరాలు...

ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 125 మంది బదిలీ అయ్యారు. ఇందులో ప్రభుత్వ హెచ్‌ఎంలు ఆరుగురు, జడ్పీ హెచ్‌ఎంలు 119 మంది ఉన్నారు. మ్యాథ్స్‌లో 740 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ టీచర్లు 38 మంది.. జడ్పీ టీచర్లు 702 మంది ఉన్నారు. ఫిజికల్ సైన్స్‌లో 629 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ టీచర్లు 24 మంది... జడ్పీ టీచర్లు 605 మంది ఉన్నారు. బయలాజికల్ సైన్స్‌లో 636 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ టీచర్లు 32 మంది, జడ్పీ టీచర్లు 604 మంది ఉన్నారు. సోషియల్‌లో 461 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ టీచర్లు 37 మంది, జడ్పీ టీచర్లు 424 మంది ఉన్నారు. పీడీలు 57 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ పీడీలు ఆరుగురు, జడ్పీ పీడీలు 51 మంది ఉన్నారు. ఎస్‌ఏ తెలుగులో 209 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ టీచర్లు 12 మంది, జడ్పీ టీచర్లు 197 మంది ఉన్నారు. ఎస్‌ఏ హిందీలో 118 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ పరిధిలో ఏడుగురు, జడ్పీ పరిధిలో 111 మంది ఉన్నారు. పీఈటీలు 167 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ పరిధిలో 8 మంది, జడ్పీ పరిధిలో 159 మంది ఉన్నారు. ఎల్‌పీ తెలుగులో 353 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ పరిధిలో 8 మంది, జడ్పీ పరిధిలో 345 మంది ఉన్నారు. ఎల్‌పీ హిందీలో 191 మంది బదిలీ కాగా.. ప్రభుత్వ పరిధిలో ఆరుగురు, జడ్పీ పరిధిలో 185 మంది ఉన్నారు. ఎస్‌జీటీ తెలుగులో 2440 మంది బదిలీ అయ్యారు. ఇందులో మండల పరిషత్ ఎస్‌జీ తెలుగు టీచర్లు 2435 మంది.. ప్రభుత్వ ఎస్‌జీటీలు కేవలం ఐదుగురు ఉన్నారు. మిగిలిన వారిలో ఉర్దూ, కన్నడ, సంస్కృతం మీడియం టీచర్లు ఉన్నారు.

### చివరి రోజు ప్రశాంతంగా ఎస్‌జీటీల కౌన్సెలింగ్..

ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా బుధవారం మిగిలిన ఎస్‌జీటీచర్లందరికీ బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. 3301 నుంచి సీనియార్టీ జాబితాలో ఉన్న ఉపాధ్యాయులందరూ బదిలీలకు హాజరయ్యారు. ఉదయం 9 గంటల నుంచి డీఈఓ పర్యవేక్షణలో ప్రక్రియ ప్రారంభించారు. అయితే చివరి దశ కావడంతో ప్లేస్‌లు లేక ఎస్‌జీటీచర్లు చాలా అవస్థలు పడుతూ కనిపించారు. చంటిబిడ్డలతో చాలామంది మహిళా ఉపాధ్యాయులు హాజరయ్యారు. ప్లేస్‌లు లేక వారంతా టెన్షన్ పడ్డారు. అయితే సుమారు వందకు 20 మంది మాత్రమే ప్లేస్‌లు కోరుకోగా.. మిగిలిన వారు నాట్ ఆప్టెడ్ ఇచ్చి నిరాశతో వెనుదిరిగి వెళ్లారు.

### డీఈఓను సత్కరించిన ఉపాధ్యాయులు..

జిల్లా విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పరిశీలకుడు చంద్రయ్యలను ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ఈసారి వేలాది ఉపాధ్యాయులు ఒకేసారి బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించినందుకు అధికారులను బుధవారం జిల్లా సైన్స్‌సెంటర్‌లో సత్కరించారు. ఆప్టా నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, ఎస్‌ఎల్‌టీఏ నాయకులు శివానందరెడ్డి, ఆదిశేషు, వేణుగోపాల్, సలీంతో పాటు పలువురు నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇది జిల్లాకే ఓ మరుపురాని ఘట్టమని, ఇంత పెద్ద యజ్ఞాన్ని పూర్తి చేసినందుకు అధికారులకు ఆ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు ఛిన్నాభిన్నం: డీఐజీ

**ఆంధ్రజ్యోతి, అనంతపురం:** 'రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలకు కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి. వారి బాధలు వర్ణణాతీతం. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలు నిలువరిద్దాం. ప్రాణాలు కాపాడుదామ'ని డీఐజీ ప్రభాకర్‌రావు పోలీసు అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అధ్యక్షతన స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రోడ్డు భద్రతాంశాలపై సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలకు కారణాలు, నివారణ చర్యల గణాంకాల వివరాలను ఈ సందర్భంగా ఎస్పీ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా డీఐజీకి వివరించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ఎందరో అర్ధంతరంగా తనువులు చాలిస్తున్నారన్నారు. తద్వారా అయినవారిని పోగొట్టుకుని ఆ కుటుంబాలు పుట్టెడు దుఃఖం మోస్తున్నాయన్నారు. అభివృద్ధికి అమడదూరంలో ఉంటున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో మానవీయ కోణంలో ఆలోచించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గట్టిగా పనిచేయాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు. ఆస్ట్రేలియా దేశంలో ఏడాదికి 350 తీవ్ర రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా.. మన దేశంలో 1.30 లక్షల మంది దుర్మరణం పాలవుతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాలు నిలువరించి ప్రజల ప్రాణాలు కాపాడడంలో ముఖ్యమంత్రి, డీజీపీ సైతం నిమగ్నమయ్యారన్నారు. ఈ క్రమంలో కారణాలు అన్వేషించి ముమ్ముందు ప్రమాదాలు జరగకుండా అప్రమత్తం చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో మనం కూడా నిర్లక్ష్యం చేయకుండా రోడ్డు ప్రమాదాలను నిలువరిద్దామని పిలుపునిచ్చారు. ఎక్కడైతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందో ఆ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేలా సూచిక బోర్డుల ఏర్పాటు.. తదితర చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారులపై ఆటోలు తిరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్లే ఆటోలపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ ఇలాంటి వాటిని నిలువరించరో ఆ ప్రాంత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ ధరించకుండా వెళ్లే వాహనచోదకుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. హెల్మెట్ లేకపోతే జరిగే అనర్థాలపై ప్రచారం చేయాలన్నారు. స్టాప్..వాష్ అండ్ గో కార్యక్రమాన్ని రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో నిర్వహించాలన్నారు. బెల్టుదుకాణాల మూసివేత, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఇందు కోసం సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిస్సింగ్ కేసుల ఛేదింపు కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రి, డీఎస్పీలు మల్లికార్జున వర్మ, శివరామిరెడ్డి, వెంకటరమణ, చిదానందరెడ్డి, శ్రీధర్‌రావు, ఖాసీంసాబ్, నర్సింగప్ప, నాగసుబ్బన్న, వెంకటేశ్వర్లు, చిన్నిక్రిష్ణతో పాటు పలువురు సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.



హాజరైన డీఎస్పీలు, సీఐలు, ఎస్‌ఐలు

## సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయండి


**రాయదుర్గంరూరల్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని లోక్ సత్తా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరమణ బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 63 మండలాల్లో సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల మెరుగైన సేవలు అందించవచ్చునన్నారు. పట్టాదారుపాస్ పుస్తకాలను, జనన మరణ ధ్రువీకరణ పత్రాలు, రేషన్‌కార్డులు, సివిల్ సప్లై సేవలను అందుబాటులోకి తెస్తే ప్రభుత్వ సేవలు మెరుగ్గా ప్రజలకు అందుతాయన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే మీ కోసం కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడం వల్ల అభివృద్ధి కుంటు పడుతోందన్నారు.

## లోకల్ గైడ్

localguide

### ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు గురువారం అమరావతిలో జరిగే మంత్రివర్గ సమావేశంలో పాల్గొంటారు.



**రాయదుర్గం : మధు :** పిదా
**కేబీ ప్యాలెస్ :** గౌతమ్‌నందా
**ఎస్‌వీ సినిమాక్స్ :** మాయామాల్
**ఉద్దేహాళ్ : తాజ్ :** ఏజెంట్ భైరవ
**కణేకల్లు - శ్రీ చిక్కణ్ణేశ్వర :** గౌతమ్‌నందా

### కూరగాయల ధరలు

టమోటా రూ. 40, మిర్చి 40, ఉల్లిగడ్డలు 20, బంగాళదుంప 30, వంకాయలు 50, బెండకాయలు 30, బీన్స్ 60, బీరకాయలు 30, కాకరకాయలు 40, క్యాబేజి 30, బీట్‌రూట్ 60, క్యారెట్ 80, ముల్లంగి 40, క్యాప్సికమ్ 80, దోసకాయలు 30, అల్లం 80.

## అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు



భరోసా పత్రాలను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

**రాయదుర్గంరూరల్ :** పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పేర్కొన్నారు. బుధవారం 27వ వార్డులో కొత్తగా మంజూరైన 40 పింఛన్ల భరోసా పత్రాలను అందించారు. చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో 500 పింఛన్లు మంజూరు కాగా మొదటి విడతలో 441 అందించామన్నారు. రెండో విడతలో భాగంగా పింఛన్లు మంజూరు కాని వార్డుల్లో 40 మందికి కొత్తగా మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ గాజుల వెంకటేశులు, మాజీ వైస్ చైర్మన్ కడ్డిపూడి మాబూ, కౌన్సిలర్ సర్మస్ పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

**బొమ్మనహాళ్ :** స్థానిక ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన నలుగురు ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. దీర్ఘకాలంగా ఇదే పాఠశాలలో ఉన్న వీరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇతర పాఠశాలలకు బదిలీ చేశారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు ఎంఈవో భీమప్ప, సర్పంచ్ శ్రీమతిరామదాసు, ఎస్ఎంసీ సభ్యులు, హెచ్ఎం సాయిలీలా ఆధ్వర్యంలో పూలు, శాలువాలతో సన్మానించారు. పాఠశాలలో పనిచేస్తున్న రామలింగాదేవి, పద్మజలను దేవగిరి క్రాస్ డీపెప్ పాఠశాలకు, చిదంబరమూర్తి కృష్ణాపురంకు, సునీత ఉద్దేహాళ్ పాఠశాలకు బదిలీ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఆర్పీలు అమరేష్, ఇస్మాయిల్, ఉపాధ్యాయులు రాజేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా జింక్, జిప్సం పంపిణీ

**బొమ్మనహాళ్ :** శ్రీధరఘట్ట, కొళగానహళ్ళిలకు చెందిన రైతులకు జింక్, దర్గాహొన్నూరు రైతులకు జిప్సమ్‌లను పంపిణీ చేసినట్లు ఏవో అహ్మద్ బాషా తెలిపారు. శ్రీధరఘట్ట, కొళగానహళ్లిలకు చెందిన 228 మంది రైతులకు ఏడు టన్నుల జింక్ పంపిణీ చేశారు. దర్గాహొన్నూరుకు చెందిన 82 మంది రైతులకు 21 టన్నుల జిప్సమ్‌ను పంపిణీ చేసినట్లు ఏవో తెలిపారు. పంపిణీ కార్యక్రమంలో ఏఈవో వెంకటనారాయణ, ఎంపీఈవోలు ఇలియాజ్, అనిల్, ధనుశ్రీ, అనిత, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసమే ఆక్రమణల తొలగింపు



సమావేశంలో మాట్లాడుతున్న ఉపసర్పంచ్ ఆనంద్

**కణేకల్లు :** స్థానిక చిక్కణ్ణేశ్వరస్వామి దేవాలయం నుంచి దిగువగేరి వరకు ఉన్న ప్రధాన రహదారిని అభివృద్ధి చేసేందుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఉపసర్పంచ్ ఆనంద్ పేర్కొన్నారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో రోడ్డుకిరువైపులా ఉన్న నివాసమున్న వారితో సమావేశమయ్యారు. 40 యేళ్లుగా పట్టణంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం రూ.2 కోట్ల నిధులు మంజూరు కావడంతో రోడ్డు అభివృద్ధి కోసం ఆక్రమణలు తొలగించాలని కోరారు. కాగా దుకాణదారుల్లో కొంత మంది ప్రస్తుతం ఉన్న రోడ్డుపైనే కొత్త రోడ్డు వేయాలని కోరారు. ఇపుడు చేసిన సర్వే, మార్కింగ్ సరిగాలేదని జిల్లాస్థాయి సర్వేయర్‌తో మరోసారి సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. మరికొందరు రోడ్డు విస్తరణ కొంతవరకే పరిమితం చేయకుండా రాంనగర్ నుంచి దిగువగేరి వరకు పూర్తిస్థాయిలో ఆక్రమణలను తొలగించాలని కోరారు. వాదనలు విన్న ఆయన అందరి ఆమోదం కోసం ప్రయత్నించారు. సమావేశంలో చెరువు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ రాఘవేంద్ర గుప్తా, న్యాయవాది హనుమంతరెడ్డి, టీడీపీ మండల కన్వీనర్ లాలెప్ప, రాజన్న, బద్రినాథ్, పీర్ బాషా, రజాక్, సతీష్, పాండు పాల్గొన్నారు.

## హౌసింగ్ లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామసభలు

**కణేకల్లు :** పక్కా గృహాలు మంజూరు చేసేందుకు లబ్ధిదారులను గుర్తించాలన్న ఉద్దేశంతో 4 నుంచి 10వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీవాణి, హౌసింగ్ ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఇందుకు మూడు టీమ్‌లను ఏర్పాటు చేశామని, తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు బృందాలుగా ఏర్పడి ఆయా గ్రామాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. 4న హనుమాపురం, హనకనహాళ్, గోపులాపురం, జక్కలవడికి, బెణకల్లు, గరుడచేడు, 5న సొల్లాపురం, పూలచెర్ల, బ్రహ్మసముద్రం, 7న కోకట్టి, గెణిగెర, బిదరకుంతంలోను, 8న రచ్చుమర్రి, యర్రగుంట, తుంబిగనూరు, 10న మాల్యం, కణేకల్లు, ఉడేగోళం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**బొమ్మనహాళ్‌లో :** మండలంలోని అన్ని పంచాయతీ గ్రామాల్లో ఎన్టీఆర్ గృహాల నిర్మాణం కోసం లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గంగన్న తెలిపారు. 3న బొల్లనగుడ్డం, గోవిందవాడ, నేమకల్లు, 5వ తేదీన కల్లహోళ్, గోనేహాళ్, సింగానహళ్లి, సిద్దరాంపురం, కురువళ్లి, 8వ తేదీన బండూరు, హరేసముద్రం, దర్గాహోన్నూరు, ఉప్పరహాళ్, 9న ఉంతకల్లు, ఏళంజి, కొళగానహళ్లి, శ్రీధరఘట్ట, 10న ఉద్దేహాళ్, బొమ్మనహాళ్, లింగదహాళ్‌లలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

**గుమ్మఘట్టలో :** ప్రజాసాధికారిక సర్వే ప్రకారం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గ్రామాల్లో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల మంజూరు చేయనున్నట్లు తహసీల్దార్ అఫ్జల్‌ఖాన్, ఎంపీడీవో మునెయ్య తెలిపారు. 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారిని గుర్తించనున్నట్లు తెలిపారు. గురువారం నుంచి బేలోడు, 75 వీరాపురం, శిరిగేదొడ్డి గ్రామసభల ద్వారా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు హౌసింగ్ ఏఈ గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

**డీ హీరేహాళ్ లో :** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా ఇళ్లలేని పేదలను గుర్తించేందుకు గురువారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శివయ్య చెప్పారు. 3వ తేదీ మురడి, హాలికల్లు, మడేనహళ్లి, 4న పులకుర్తి, నాగలాపురం, జాజురకల్లు, 5న ఓబుళాపురం, దొడఘట్ట గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చెప్పారు.

## తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ

**కణేకల్లు :** తల్లిపాల శ్రేష్ఠతను వివరిస్తూ కణేకల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు బుధవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ రాజమ్మ ఆధ్వర్యంలో టీచర్లు యశోద, సునీత, రత్నమ్మ, రాధిక, స్వర్ణ, నాగరత్నమ్మ, గాయత్రి ఐసీడీఎస్ కార్యాలయం నుంచి బస్టాండు వరకు భారీ ర్యాలీ చేశారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని, ప్రతి తల్లి తమ చిన్నారులకు తల్లిపాలను తాగించి పలు వ్యాధుల నుంచి వారిని కాపాడాలని ఆమె సూచించారు.

**రాయదుర్గంరూరల్‌లో :** పుట్టిన బిడ్డకు ముర్రపాలు తప్పకుండా తాగించాలని సూపర్‌వైజర్ పద్మావతి సూచించారు. బుధవారం మండలంలోని ఆవులదట్ల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పాతక్క, ఏఎన్ఎం పార్వతి, వర్కర్లు రాజేశ్వరి, కిషోరబాలికలు పాల్గొన్నారు.





కణేకల్లు, రాయదుర్గంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు

## మల్లాపురంలో తాగునీటి ఎద్దడి

**రాయదుర్గంరూరల్ :** మండలంలోని మల్లాపురం గ్రామ బీసీ కాలనీలో 15 రోజుల నుంచి తీవ్ర నీటి కొరత ఏర్పడినట్లు కాలనీవాసులు వాపోతున్నారు. ప్రతినిత్యం తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను, ఎస్సీ కాలనీకి వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కిలోమీటర్ దూరంలోని వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి తీసుకువస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో జనాభాకు సరిపడా నీరు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## నేడు కొంతానపల్లిలో రెవెన్యూ గ్రామసభలు

**రాయదుర్గంరూరల్ :** మండలంలోని కొంతానపల్లి గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నాగరాజు తెలిపారు. రెవెన్యూ పరిధిలో ఉన్న సమస్యలను గ్రామసభలో పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## 8న మండల సర్వసభ్య సమావేశం

**రాయదుర్గంరూరల్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 8వ తేదీన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. 29వ తేదీన జరగాల్సిన సమావేశం కోరం లేకపోవడంతో వాయిదా పడిన విషయం తెలిసిందే. సమావేశానికి ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ మెంబర్లతో పాటు అన్ని శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## మల్లాపురంలో వైద్య శిబిరం ఏర్పాటు



రోగులకు చికిత్స నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

**రాయదుర్గంరూరల్ :** మండలంలోని మల్లాపురం గ్రామంలో బుధవారం ఆవులదట్ల పీహెచ్‌సీ వైద్యాధికారి కార్తీక్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మల్లాపురంలో ప్రబలిన విషజ్వరాలు అన్న శీర్షికన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితకావడంతో స్పందించిన వైద్యాధికారులు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఇంటింటికీ తిరిగి రోగులను గుర్తించి వారికి వైద్యం అందించారు. 36 మందికి చికిత్సలు అందించినట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో తిరిగి అపరిశుభ్రత ఉన్న చోట దోమలు పెరగకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, వేస్ట్ ఆయిల్ వేయడం తదితర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామాంజనేయులు, ఏఎన్ఎంలు గంగమ్మ, మారుతేశ్వరి, ఆశాలు రాధమ్మ, శాంత పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ఆలయ ఆవరణలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న భక్తులు

**బొమ్మనహాళ్ :** మండలంలోని ఉద్దేహాళ్‌లో పునరుద్ధరించిన ఈశ్వరాలయం వద్ద బుధవారం వేద మంత్రోచ్ఛారణల నడుమ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, నంది, నవగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి వేద పండితులు కన్నాలగ్నలో ప్రతిష్ఠాపన కార్యక్రమాలు చేశారు. బలిహరణం, పూర్ణాహుతి, నిర్వహించి మధ్యాహ్నం తీర్థ ప్రసాదములు అందించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు.

# ఈ బదిలీలు చారిత్రాత్మకం

### అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

### డీఈఓ లక్ష్మీనారాయణ



బదిలీల ముగింపుపై వివరిస్తున్న డీఈఓ లక్ష్మీనారాయణ

**అనంతపురం అర్బన్:** ప్రస్తుతం జరిగిన ఉపాధ్యాయుల బదిలీలు చారిత్రాత్మకమని డీఈఓ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. బదిలీల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఉభయ రాష్ట్రాల చరిత్రలో ఒక జిల్లాలో ఒకేసారి అత్యధిక మంది టీచర్లకు బదిలీల ప్రక్రియ చేపట్టడం చారిత్రాత్మకమన్నారు. ఇది గొప్పయజ్ఞమని, చారిత్రాత్మకమైన కౌన్సెలింగ్ అని ఆయన అభివర్ణించారు. తొలిసారిగా ఆన్‌లైన్‌లో మాన్యువల్ బదిలీలు చేపట్టామన్నారు. ఆన్‌లైన్‌లో పాయింట్లు, సీనియారిటీ జాబితా, ఖాళీలు చూపించగా.. ఆన్‌లైన్ ద్వారా మాన్యువల్‌గా బదిలీలు నిర్వహించామన్నారు. జిల్లాలో ఈ బదిలీలకు 10,174 మంది టీచర్లు దరఖాస్తు చేసుకుని హాజరయ్యారన్నారు. గత నెల 22వ తేదీ నుంచి ఆగస్టు 2 వరకూ సుమారు 10 రోజుల పాటు ఓ యజ్ఞంలా కౌన్సెలింగ్ నిర్వహించామన్నారు. ఆర్జేడీ ప్రతాప్‌రెడ్డి, పరిశీలకుడు చంద్రయ్య, ఏఎన్ఈ జయచంద్రనాయుడు, రాష్ట్రస్థాయిలో టెక్నీషియన్స్ శ్రీనివాస్‌సింగ్, శేషాద్రిశేఖర్, బ్రహ్మానందరెడ్డి, స్థానికంగా సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, మీడియా సహకారం వల్లనే విజయవంతంగా కౌన్సెలింగ్ నిర్వహించగలిగామన్నారు. ఎప్పటికప్పుడు మీడియా సమాచారం తెలియజేస్తూ పొరపాట్లు ఎత్తిచూపడం వల్ల ఎక్కడా సమస్య తలెత్తకుండా కౌన్సెలింగ్ నిర్వహించగలిగామన్నారు. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. తన ఉద్యోగజీవితంలో ఈ బదిలీల ప్రక్రియ మరపురాని ఘట్టంగా మిగిలిపోతుందన్నారు. కొన్ని కారణాల వల్ల.. సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల కొన్ని పొరపాట్లు జరిగాయన్నారు. రేషనలైజేషన్‌లో పోయిన టీచర్లు పాయింట్లు వేసుకుని దరఖాస్తుల్లో నో అనికొట్టడం వల్ల నాలుగు సమస్యలు వచ్చాయన్నారు. హెచ్ఎంలు సరైన సమాచారం ఇవ్వకపోవడం వల్ల మరో నాలుగు సమస్యలు, పదవీ విరమణకు రెండేళ్ల మినహాయింపు ఉన్నా.. టెక్నికల్‌గా ఆన్‌లైన్‌లో ఆ అంశం ఉంచకపోవడం వల్ల మరికొన్ని సమస్యలు తలెత్తాయన్నారు. మొత్తంమీద 15 సమస్యలు రాగా.. అందులో ఆరు ఇక్కడే పరిష్కరించామన్నారు. మరో తొమ్మిది మంది టీచర్ల సమస్యలను రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లామని, అక్కడి నుంచి ఉత్తర్వులు వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. మార్గదర్శకాల్లో మార్పు, సాంకేతిక సమస్యల వల్లనే చిన్న చిన్న పొరపాట్లు జరిగాయన్నారు. అంతే తప్ప మిగిలిన బదిలీల్లో సీనియారిటీ ప్రకారం అర్హులకు న్యాయం జరిగే విధంగా కౌన్సెలింగ్ నిర్వహించి ప్లేసులు కేటాయించామన్నారు. పరిశీలకుడు చంద్రయ్య మాట్లాడుతూ.. రెండు నెలలుగా విద్యాశాఖ రేయింబవళ్లు కష్టపడి పనిచేయడం వల్లనే విజయవంతంగా ముగించగలిగామన్నారు. ఉపాధ్యాయులు, ప్రెస్ సహకారం, తోడ్పాటు అందించినట్లు పేర్కొన్నారు. ఇంత పెద్దఎత్తున జరిగిన బదిలీల్లో పరిశీలకుడిగా తనకు అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## ప్రజలకు రుచికరమైన వంటకాలందించాలి

### వసతుల కల్పనలో ఇబ్బందులు కలిగించకండి

### ఘనంగా హోటల్ సన్‌రైజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం



రెస్టారెంటును ప్రారంభిస్తున్న డీఎస్పీలు

**రాప్తాడు:** జిల్లాప్రజలకు తక్కువ ధరలకే రుచికరమైన వంటకాలు అందించి ప్రజల మన్ననలు పొందాలని డీఎస్పీలు నరసింగప్ప, కొలార్ కృష్ణ పేర్కొన్నారు. నగర శివారులోని 44వ జాతీయరహదారి పక్కన (రాప్తాడు సమీపంలో) బుధవారం హోటల్ సన్‌రైజ్ ఫ్యామిలీ రెస్టారెంటు ప్రారంభోత్సవం జరిగింది.ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా వంటకాల తయారీలో ఎలాంటి కల్తీ పదార్థాలు వాడరాదని సూచించారు. నాణ్యమైన వంటకాలందించి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలన్నారు. కేవలం వ్యాపార దృష్టితో కాకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ ధరలకే రుచికరమైన వంటకాలు అందించాలని రెస్టారెంట్ యాజమాన్యానికి సూచించారు. రెస్టారెంటుకు వచ్చే భోజనప్రియులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెస్టారెంటును నడపాలని సూచించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యం మాట్లాడుతూ.. ప్రజలకు, వాహన చోదకులకు నాణ్యమైన, రుచికరమైన వంటకాలు అందిస్తామన్నారు. రెస్టారెంటు సదుపాయలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోస్తా రుచులు, మటన్ మ్యాంగో, మటన్ పొదీనా, తెలంగాణ రుచులు, హైదరాబాద్ ధమ్‌బిరియానీ, రాయలసీమ రుచులయిన రాగిముద్ద, నాటుకోటి పులుసు తదితర వంటకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో సాయిరామయ్య చౌదరి, రాజగోపాల్, హంపాపురం గోపాల్, రామాంజనేయులు, రమేష్, పప్పూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ స్థానాల్లో చేరిన ఉపాధ్యాయులు

**అనంతపురం అర్బన్:** బదిలీ అయిన ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల వైపు అడుగులు వేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తూ బదిలీ అయిన స్కూల్‌అసిస్టెంట్లు, పండిట్లు, పీడీలు, పీఈటీలు బుధవారం కొత్త పాఠశాలల వైపు పరుగులు తీశారు. ఉదయం 10 గంటల నుంచి ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలను వారు కలిసి జాయిన్ అయ్యారు. ఆ తర్వాత పిల్లలకు పాఠాలు చెబుతూ కనిపించారు. జిల్లావ్యాప్తంగా బుధవారం ఇదే సందడి నెలకొంది. రెండు నెలలుగా టెన్షన్ పడ్డ ఉపాధ్యాయులు కొత్త పాఠశాలల్లో చేరిన తర్వాత హమ్మయ్య..! అంటూ ఊపిరి పీల్చుకున్నారు.



బాధ్యతలు చేపడుతున్న ఉపాధ్యాయులు

### జిల్లాలో ఆర్టీసీ ఉన్నతాధికారుల

## విస్తృత పర్యటన

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** ఏపీఎస్ ఆర్టీసీ ఉన్నతాధికారులు జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. బుధవారం జిల్లాలోని కదిరి, కళ్యాణదుర్గం, గుంతకల్లు, తాడిపత్రి, పుట్టపర్తి డిపోల్లో పర్యటించారు. ఒక్కొక్క అధికారి జిల్లాలోని అధికారులతో కలిసి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి డిపోలను పరిశీలించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జయరావు కదిరి డిపో, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్(సీటీఎం)బ్రహ్మానందరెడ్డి తాడిపత్రి, డిప్యూటీ సీటీఎం రాజారావు కళ్యాణదుర్గం, డిప్యూటీ సీటీఎం(మార్కెటింగ్)సత్యనారాయణ పుట్టపర్తి, డిప్యూటీ సీటీఎం (సెంట్రల్ షెడ్యూల్ సెక్షన్) ఎన్కే నాథ్ గుంతకల్లు డిపోలో పర్యటించారు. గురువారం అనంతపురం, గుత్తి తదితర డిపోలను అధికారులు పరిశీలించనున్నారు.

### బీటెక్, బీఫార్మసీ

## ఫలితాల విడుదల

**జేఎన్టీయూ:** జేఎన్టీయూ అనంతపురం విశ్వవిద్యాలయ పరిధిలో 2017 జూన్‌లో నిర్వహించిన బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్13) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను, బీఫార్మసీ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్(ఆర్13) అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల విభాగాధిపతి ఆచార్య సీ శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

### లా విభాగంలో

## అవకతవకలపై కమిటీ

**ఎస్కేయూ:** శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ లా విభాగంలో జరుగుతున్న అవకతవకల పై ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు వర్సిటీ యంత్రాంగం కమిటీని నియమించింది. సభ్యులుగా ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఏవీ రమణ, తెలుగు ఆచార్యుడు బాలసుబ్రహ్మణ్యంలను నియమించారు. పూర్వవిద్యార్థి హరి లా విభాగం అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించారు. లా విభాగంలో ఒక విద్యార్థి ని పరీక్షల సమయంలో విదేశాల్లో ఉన్నా.. హాజరైనట్లు చూపి.. పాస్ చేయించి, ప్రతిభా అవార్డులకు ఎంపిక చేశారని ఆరోపించారు. అలాగే లా విభాగంలో తరగతుల నిర్వహణ సక్రమంగా లేదని, లా విద్యార్థులు చాలామంది ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ... ప్రతి నెలా వేతనాలు పొందుతూ ఉన్నా.. తరగతులకు హాజరైనట్లు హాజరు వేస్తున్నారని, టీచింగ్ ఫ్యాకల్టీ పేరుతో దొంగ బిల్లులు పెట్టుకుంటున్నారని ఆ విద్యార్థి హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో విచారణకు వర్సిటీ యంత్రాంగం కమిటీని నియమించింది.

### సినిమా గైడ్

### అనంతపురం

| | |
|---|---|
| గంగ | : శమంతకమణి |
| గౌరి | : ఫిదా |
| గాయత్రి | : దండుపాళ్యం-2 |
| గౌతమి | : వాసుకి |
| త్రివేణి | : ముబారకన్ (హిందీ) |
| తరంగిణి | : మాయామాల్ |
| తేజస్విని | : నిన్ను కోరి |
| శాంతి | : వార్ ఫర్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ (ఇంగ్లీషు) |
| సుధ | : గౌతమ్‌నంద |
| స్వప్న | : ఫారెన్ గర్ల్ |
| శ్రీవెంకటేశ్వర | : గౌతమ్‌నంద |
| నీలిమా | : బాహుబలి-2 |

## దినఫలాలు

**అదృష్టసంఖ్యలు : 3, 9**



**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.



**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.



**మిథునరాశి:(మే21-జూన్21):** శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.



**కర్కాటకరాశి:(జూన్22-జూలై23):** పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగాల వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.



**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.



**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.




**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.



**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.



**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.



**మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20):** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

## దారి కనుక్కోండి



## ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



## చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?




# ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..

### మేని ఛాయ (స్కిన్ కలర్)




తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70

### జాతీయత



ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1

### కంప్యూటర్



సిస్టమ్ కలిగి ఉన్నవాళ్ళు - 7
లేని వాళ్ళు - 93


### విద్య



కాలేజీ విద్య అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99

### హెచ్ఐవీ

(హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)



సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99

### ఆహారం



స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా తినేంత ఆహారం ఉన్నోళ్లు - 30
తినడానికి కొరత ఉండేవాళ్ళు, కొన్ని సమయాల్లో అసలు ఆహారం దొరక్కపోయేవాళ్లు - 50
పోషకాహారం లోపంతో ఉన్న వాళ్లు - 20
ఆకలితో అలమటించి మరణించే వారు - 1

### స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
( చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)




### అక్షరాస్యత




అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14

### విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24




### లైంగికత



మహిళలు - 52
పురుషులు - 48

## నవ్వుల్ నవ్వుల్



**వీరేందర్ :** నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
**మిస్టర్ మేధావి :** దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమను కున్నావో!
**వీరేందర్ :** అలా ఎలా చేస్తావు రా?
**మిస్టర్ మేధావి :** నేను చేసేది దోమ లకు రా!
**వీరేందర్ :** !!!!!!!!!

## జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ..............
2. ఆలస్యం ..............
3. మాదంప్ర ..............

## మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000



## జవాబులు

చెప్పగలరా? : సూచన జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

## పదాలు కనుక్కోండి


| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| M | B | C | R | I | B | V | S | K | U | F | R | D |
| V | O | U | P | E | G | E | Z | K | L | U | A | K |
| E | N | T | Z | M | L | A | L | W | R | T | N | O |
| J | E | E | R | V | W | T | A | I | T | F | J | N |
| A | S | L | C | E | G | R | T | N | M | O | G | M |
| M | I | G | R | V | C | Y | A | A | W | S | Q | I |
| K | E | Y | P | I | K | N | P | X | R | N | R | Z |
| E | L | G | G | I | G | L | U | E | Z | U | Q | A |
| R | A | A | J | E | K | J | P | O | I | G | Q | U |
| U | B | J | R | U | N | A | Y | O | B | G | E | Q |
| C | O | P | A | C | I | F | I | E | R | R | L | A |
| H | R | L | I | D | G | M | Y | F | W | E | M | W |
| Y | B | A | B | O | T | T | L | E | J | E | D | G |

| | | |
|---|---|---|
| BABY | CUTE | PREGNANT |
| BOTTLE | DIAPERS | PACIFIER |
| BOUNCER | GIGGLE | RATTLE |
| BOY | GIRL | SMILE |
| CRAWL | LABOR | SNUGGLE |
| CRIB | ONESIE | SOFT |

## రంగులు వేయండి



## బొమ్మ గీయండి



ఆంధ్రజ్యోతి
అనంతపురం ● గురువారం 3 ఆగస్టు 2017

## ఎస్కేయూకు...
# అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం

**దేశవ్యాప్తంగా 13 కేంద్రాల కేటాయింపు**

**తెలుగు రాష్ట్రాల్లో ఏకైక వర్సిటీ ఇదే**

**రాష్ట్రానికే గర్వకారణం: వీసీ ఆచార్య రాజగోపాల్**

**వర్సిటీని నెం.1గా తీర్చిదిద్దామని వెల్లడి**

**ఎస్కేయూ:** రాయలసీమకే తలమానికంగా ఉంటూ.. విద్య, పరిశోధన, బోధనపరంగా అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పుతూ జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రత్యేకత సంతరించుకుని ఎంతోమంది శాస్త్రవేత్తలను, పరిశోధకులను తీర్చిదిద్దిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం మంజూరైంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్కేయూ పరిపాలన భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ రాజగోపాల్ మాట్లాడుతూ.. వర్సిటీకి అటల్ ఇంక్యుబేషన్ కేంద్రం మంజూరు చేసినట్లు నీతి ఆయోగ్ అధికారికంగా ప్రకటించిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకమైన పరిశోధనసంస్థలతో పాటు, జాతీయస్థాయిలో పేరెన్నికగన్న వివిధ పరిశోధన సంస్థలు, విశ్వవిద్యాలయాలకు దీటుగా నిలిచి, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని నీతిఆయోగ్ ద్వారా 3,568 దరఖాస్తులను అధిగమించి.. అలాగే ఏపీలోని 181 విద్యాసంస్థలకు పోటీగా నిలిచి.. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాన్ని ఎస్కేయూ సాధించిందన్నారు. విశ్వవిద్యాలయాల్లో పరిశోధనపరంగా అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి, ఔత్సాహిక యువపారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడానికి ఇంక్యుబేషన్ కేంద్రం పూర్తిస్థాయిలో దోహదపడుతుందన్నారు. వర్సిటీ పరిశోధకవిద్యార్థినీవిద్యార్థుల్లో సృజనాత్మకమైన ఆలోచనలు పెంపొందింపజేసి వినూత్న ఆవిష్కరణలకు ఈ కేంద్రం తోడ్పడుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏకైక విశ్వవిద్యాలయంగా అరుదైన ఘనత సాధించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలకు కార్యరూపంగా ఎస్కేయూ నిలుస్తోందన్నారు. అటల్ ఇంక్యుబేషన్ కేంద్రాలకు నీతిఆయోగ్ ఏడాదికి రూ. 10 కోట్లు చొప్పున ఐదేళ్లకు రూ. 50 కోట్లు మంజూరు చేయడంతో పాటు నిర్వహణకు అవసరమైన పరికరాలు, ఇతర సహాయసహకారాలు అందిస్తుందన్నారు. విద్యార్థుల నూతన ఆలోచనలకు ఇది వేదిక కానుందన్నారు. స్వయం ఉపాధి కేంద్రంగా రూపొందుతుందన్నారు. ఇప్పటికే విద్యార్థుల నూతన ఆలోచనలకు కార్యరూపం ఇవ్వడానికి వర్సిటీ సిద్ధంగా ఉందన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్, రిజిస్ట్రార్, రెక్టార్ తదితరులు

**తుంగభద్ర జలాశయ సమాచారం**

| 2-8-17 | ప్రస్తుతం | గత ఏడాది |
|---|---|---|
| నీటిమట్టం (అడుగులు) | 1612.55 | 1612.67 |
| సామర్థ్యం (టీఎంసీలు) | 40. 367 | 40. 619 |
| ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | 11, 412 | 5, 828 |
| ఔట్ ఫ్లో (క్యూసెక్కులు) | 120 | 7, 638 |



# హోంగార్డుల సేవలు అభినందనీయం





మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్, పదవీ విరమణ పొందిన హోంగార్డులను సన్మానిస్తూ...

**పరేడ్ మైదానంలో హోంగార్డుల దర్బార్‌లో ఎస్పీ అశోక్‌కుమార్**

**ఆంధ్రజ్యోతి, అనంతపురం:** పోలీసుశాఖలో హోంగార్డుల విధులు కీలకంగా మారాయని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ అభిప్రాయపడ్డారు. పోలీసులకు దీటుగా వారందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ మేరకు బుధవారం పోలీస్‌పరేడ్ మైదానంలో హోంగార్డుల దర్బార్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖ క్రమశిక్షణకు మారుపేరన్నారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ..పోలీసు ప్రతిష్ట పెంచేలా అవినీతికి దూరంగా.. అంకితభావంతో..సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. సమాజం కోసం పోలీసులతో సమానంగా పనిచేసే హోంగార్డుల సంక్షేమమూ తమకు ముఖ్యమేనన్నారు. ఉద్యోగపరంగా సమస్యలు, ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. హోంగార్డుల కోసం ఇప్పటికే పలు సంక్షేమ కార్యక్రమాలు అమల్లో ఉన్నాయని, వాటిని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. రుణాల కింద రూ. 10 వేలు, మెడికల్ బిల్లుల రీయింబర్స్‌మెంట్, పిల్లల వివాహ కార్యక్రమాలకు ఉచితంగా రూ. 5వేలు, మెరిట్ స్కాలర్‌షిప్‌లు, డీజీపీ కార్యాలయం నుంచి రూ. 2 వేలు, జిల్లా పోలీసుకార్యాలయం నుంచి రూ. 1000 ప్రోత్సాహం, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, సురక్ష బీమాయోజన కింద ప్రమాద బీమా, గ్రూప్ మెడికల్ క్లైం ఇన్సూరెన్స్ పథకం, గ్రూప్ జనతా యాక్సిడెంట్ పాలసీ, చనిపోయిన తరువాత కుటుంబ ఎక్స్‌గ్రేషియా, దహన సంస్కారాల కోసం రూ. 1000, చంద్రన్న బీమా కింద ప్రమాదవశాత్తు మరణానికి రూ. 5 లక్షలు, శాశ్వత వికలత్వానికి రూ. 3.62 లక్షలు, సాధారణ మరణానికి రూ. 30 వేలు వర్తిస్తున్నాయన్నారు. అలాగే జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదండరామాలయం కళ్యాణమండపం, షాదీఖానా, పోలీస్ కన్వెన్షన్‌సెంటర్, మినరల్ వాటర్, శుభ ,అశుభకార్యక్రమాలకు పోలీసుల అద్దె వాహనాలు, పోలీస్ ఆస్పత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు.

### హోంగార్డులతో ముఖాముఖి

హోంగార్డు దర్బార్‌ను పురస్కరించుకుని జిల్లా ఎస్పీ జీవీజీ అశోక్‌కుమార్ పలువురు హోంగార్డులతో ముఖాముఖి నిర్వహించారు. వివిధ పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చినప్పుడు విశ్రాంతి తీసుకునేందుకు బ్యారెక్‌లు ఏర్పాటు చేయాలని కొందరు.. తమ పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక తోడ్పాటునందించాలని మరికొందరు.. ఇలా పలువురు తమ తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కాగా.. విధుల్లో ఉన్న హోంగార్డులు ఎవరైనా, ఏ కారణం చేతనైనా చనిపోతే.. మిగతా హోంగార్డులంతా ఒకరోజు వేతనాన్ని మృతుడి కుటుంబానికి అందజేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు.

### పదవీ విరమణ పొందిన హోంగార్డులకు సన్మానం

జిల్లా పోలీస్‌శాఖకు సుదీర్ఘంగా సేవలందించిన హోంగార్డులు చెన్నప్ప, అమానుల్లాలకు ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేశారు. వారికి పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ప్రశంసాపత్రం, మెమెంటోలు బహూకరించారు. మునుపెన్నడూ లేని విధంగా పదవీ విరమణ చేసిన హోంగార్డుల సత్కారానికి ఎస్పీ శ్రీకారం చుట్టడం పట్ల హోంగార్డుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాల్యాద్రి, ఏఆర్ డీఎస్పీ చిన్నికృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు త్రిలోక్‌నాథ్, సభ్యులు మసూద్‌వలి, ఆర్ఐ వెంకటేశ్వరరావు, సోమశేఖర్‌నాయక్, పలువురు ఆర్ఎస్ఐలు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షికి...
# రూ.3.72 కోట్ల విడుదల

**థీమ్ పార్కుకు వసతి సౌకర్యాలు**

**హిందూపురం:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రపంచ ప్రసిద్ధిచెందిన శిల్పకళా క్షేత్రం లేపాక్షి అభివృద్ధి కోసం రూ.3.72కోట్లు మంజూరు చేయించినట్లు పీఏ వీరయ్య తెలిపారు. హిందూపురంలోని చౌడేశ్వరీ కాలనీలోని ఎమ్మెల్యే స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ విషయం వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి కార్పొరేషన్ కింద రూ.3కోట్లు విడుదల చేశారన్నారు. ఈ నిధులతో లేపాక్షిలో జటాయువు, థీమ్‌పార్క్(ఉద్యానవనం), లేపాక్షికి వచ్చే పర్యాటకుల వసతి సౌకర్యాల కోసం ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. అలాగే వీరభద్రస్వామి ఆలయం తూర్పు ద్వారం నుంచి రూ.72లక్షల పంచాయతీరాజ్ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. 2016ఫిబ్రవరిలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో లేపాక్షి ఉత్సవాలు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందేనన్నారు. ఈ సందర్భంగా లేపాక్షిని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడంతో ముఖ్యమంత్రి స్పందించి నిధులు విడుదల చేసినట్లు చెప్పారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపడతామన్నారు. లేపాక్షిలో చేపట్టాల్సిన అభివృద్ధిపై ఎమ్మెల్యే బాలకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టారని, ప్రపంచ పర్యాటకులను ఆకర్షించేలా తీర్చిదిద్దనున్నారన్నారు.

## నీళ్ల కోసం బారులు తీరిన
# 'గురుకుల' బాలికలు



నీటి కోసం బారులు తీరిన బాలికలు

**తనకల్లు:** మండల పరిధిలోని చెన్నరాయస్వామిగుడి ప్రాజెక్టు వద్ద గల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో బోరు మోటారు చెడిపోయింది. దీంతో నీటి కోసం బాలికలు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. పాఠశాల ఆవరణలోని బోరు వద్ద బాలికలు ఉదయమే బకెట్లు పట్టుకుని బారులు తీరారు. రాత్రిపూట ఏవో కారణాలతో బోరుకు అమర్చిన మోటారు కాలిపోయిందన్నారు. దీంతో ఉదయమే నీటి కోసం తిప్పలు పడాల్సి వస్తోందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు వెంటనే ట్యాంకర్లతో నీటిని తెప్పించే ప్రయత్నాలు ప్రారంభించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి 600 మంది గిరిజన బాలికలు ఉన్న హాస్టల్‌లో మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడవద్దు : డీఎస్పీ

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** ర్యాగింగ్ చట్టరీత్యా నేరమని, విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడవద్దని డీఎస్పీ మల్లికార్జునవర్మ పేర్కొన్నారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో ప్రోగ్రెస్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన ర్యాగింగ్ వద్దు...స్నేహమే ముద్దు పోస్టర్లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు సాయికుమార్, కన్వీనర్ భానుప్రకాష్, ఉపాధ్యక్షుడు రాజశేఖర్‌యాదవ్, కార్యదర్శి గణేష్, నాయకులు శివ, బాలసాయికుమార్, మోహన్‌కుమార్, మనోజ్ పాల్గొన్నారు.

## జేఎన్‌టీయూ పాలకమండలి సమావేశం వాయిదా

**జేఎన్‌టీయూ:** జేఎన్‌టీయూ పాలకమండలి సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈ నెల 4న నిర్వహించాలని అన్ని ఏర్పాట్లు చేశారు. అయితే ఉన్నత విద్యామండలి కార్యదర్శి ఆదిత్యానాథ్ దాస్ కోర్టు పనులు ఉన్నాయి... వాయిదా వేయాలని కోరడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

**7న జేఎన్‌టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం**

జేఎన్‌టీయూ స్పోర్ట్స్ కౌన్సిల్ సమావేశం ఈ నెల 7న నిర్వహించనున్నారు. సమావేశంలో వర్శిటీ స్పోర్ట్స్ క్యాలెండర్ ఆమోదిస్తారు. సమావేశంలో వీసీ రాజగోపాల్, రిజిస్ట్రార్ ఎస్. కృష్ణయ్య, రెక్టార్ సుబ్బారావు, వర్శిటీ స్పోర్ట్స్ కార్యదర్శి జోజిరెడ్డి పాల్గొంటారు.

## 'ఎస్సీ కార్పొరేషన్ మూసివేత కుట్ర తగదు'

**అనంతపురం సప్తగిరిసర్కిల్ :** ఎస్సీ కార్పొరేషన్ మూసివేతను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబులేసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కులాలకు సామాజిక, ఆర్థికంగా ఎదగడానికి ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందన్నారు. అయితే ఎస్సీ కులాలను అభివృద్ధి చేయడానికి రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాసే విధంగా ఇప్పటి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఎస్సీ కార్పొరేషన్‌ను డీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకురావడానికి చేసే కుట్రను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవికుమార్, పరంధామ, మోహన్, రామకృష్ణ పాల్గొన్నారు.

## నీటి సరఫరా విభాగం అధికారులకు మెమోలు

**అనంతపురం కార్పొరేషన్:** నీటి సరఫరా విభాగం అధికారులకు బుధవారం మెమోలు జారీ చేశారు. ఈ నెల నీటి పన్నన వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులకు ఈఈ రామ్మోహన్‌రెడ్డి మెమోలు జారీ చేశారు. ఏఈ మహదేవప్రసాద్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్, ఖాదర్‌బాషా, మహబూబ్‌బాషాలకు మెమోలు ఇచ్చారు. ఈ నెలాఖరులోపు వారికి ఇచ్చిన నీటి పన్ను లక్ష్యాలను చేరుకోవాలని లేకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కమిషనర్‌కు ఎగ్జామినర్ రిపోర్ట్

**అనంతపురం కార్పొరేషన్:** నగరపాలక సంస్థ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చంద్రశేఖర్ సంజీవయ్య కమిషనర్ మూర్తికి బుధవారం రిపోర్ట్ చేశారు. స్టేట్ ఆడిట్ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను ఇటీవలే నగరపాలక సంస్థ ఎగ్జామినర్‌గా నియమించారు. ఈ నేపథ్యంలో ఆయన కమిషనర్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. తన జాయినింగ్ రిపోర్టును కమిషనర్‌కు అందజేశారు.

## నేడు ఓసీ విద్యార్థి సంఘం కార్యాలయం ప్రారంభం

**అనంతపురం ప్రెస్‌క్లబ్:** స్థానిక అశోక్‌నగర్‌లోని రవీంద్ర భారతి స్కూల్ పక్కన గురువారం ఉదయం 11 గంటలకు ఓసీ విద్యార్థి సంఘం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్రా జయవర్ధన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి హాజరై ప్రారంభిస్తారని వివరించారు.

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**అనంతపురం వైద్యం :** సమాజంలోని ప్రతిఒక్కరూ అధిక పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో ఆరోగ్యవంతగా ఉంటారని పలువురు అంగన్‌వాడీ కేంద్రాల సూపర్‌వైజర్లు పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం అనంతపురం అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలోని 1,2,3,4,5 సెక్టార్లలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆయా సూపర్‌వైజర్లు చంద్రకళ, కొండమ్మ, లలిత, ఝాన్సీ,నేతాజీ హాజరై ఆయా కేంద్రాల ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు తల్లిపాల ఆవశ్యకత, అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన్మించిన శిశువులకు డబ్బా పాలు పట్టకుండా తల్లి పాలను ఇవ్వడంతో పిల్లలు ఆరోగ్యవంతంగా ఉండటమే కాకుండా ఎదిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద పిల్లల కోసం కార్పొరేట్ దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను అమలు చేస్తోందని.. అర్హులైన పిల్లలందరిని అంగన్‌వాడీ కేంద్రంలో చేర్పించి ప్రభుత్వ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు కూడా తమ పరిధిలోని లబ్దిదారులకు ప్రతి రోజు మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలని అదేశించారు.

# పింగళి వెంకయ్యకు ఘన నివాళి

**అనంతపురం సెంట్రల్:** జాతీయ పథాకం రూపకర్త పింగళి వెంకయ్యకు బుధవారం పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. పింగళి వెంకయ్య 141వ జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ సూచనల మేరకు దేశానికి స్వాతంత్ర్యం రాకముందే జాతీయ పతాకాన్ని రూపొందించారన్నారు. అనంతరం నెహ్రూ సూచనల మేరకు జాతీయ పతాకంలో అశోకచక్రం ఉండాలంటే ఆ మేరకు రూపొందించారన్నారు. జాతీయ పతాకాన్ని ఐక్యమత్యానికి చిహ్నంగా, జాతి సంస్కృతి ఇమిడి ఉండేలా రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు సుధాకర్, నాగరాజారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కోటా సత్యం, నాయకులు నాగరాజు, శ్రీధర్, దాదాగాంధీ, వశికేరి రమేష్, కిరణ్‌కుమార్, హరి, గోవర్ధన్, సత్యనారాయణ పాల్గొన్నారు.



పింగళి వెంకయ్య చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న రఘువీరారెడ్డి, నాయకులు

# ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే కూలీల వలసబాట

## 7న అనంతలో రాష్ట్ర సదస్సు : ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

**అనంతపురం సెంట్రల్:** ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వ్యవసాయ కూలీలు వలస బాట పడుతున్నారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు విమర్శించారు. బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రంగయ్య, కేశవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందన్నారు. కరువును అధిగమించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయిందన్నారు. ఫలితంగా రైతుకూలీలు వలస బాట పట్టాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. కేరళలో భిక్షాటన చేస్తూ దుర్భరపరిస్థితులు ఎదుర్కొంటున్నారన్నారు. శాశ్వత కరువు పరిష్కారం చూపాలని ఈ నెల 7న అనంతలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తిరుపాలు, చెన్నప్ప యాదవ్, మురళీ, రమణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయకార్మిక సంఘం నాయకులు

# ప్రతి ఒక్కరూ సేవాదృక్పథం అలవర్చుకోవాలి : సీఐ

**అనంతపురం వైద్యం :** సమాజంలోని ప్రతిఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకొని పేద ప్రజల అభివృద్ధికి తమ వంతు సాయమందించాలని త్రీటౌన్ సీఐ మురళికృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం సహృదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శాంతినగర్‌లోని స్పందన మానసిక వికలాంగుల ఆశ్రమంలో సంరక్షణ పొందున్న రేఖారాణి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా త్రీటౌన్ సీఐ మురళికృష్ణ, ఎస్ఐ క్రాంతికుమార్ హాజరయ్యారు. ముందుగా రేఖారాణి జన్మదిన వేడుకలు నిర్వహించి ఆశ్రమంలో సంరక్షణ పొందుతున్న చిన్నారులకు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో సహృదయ ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వినీత్‌చౌదరి, సభ్యులు బాలక్రిష్ణ, ప్రభాకర్, గణేష్ పాల్గొన్నారు.


పిల్లలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్న సీఐ మురళీకృష్ణ

# రామాలయ నిర్మాణానికి భూమిపూజ

**అనంతపురం టౌన్ :** స్థానిక ఆరో రోడ్డులోని దాసరి వీధినందు రామాలయ నిర్మాణం కోసం భూమిపూజ చేశారు. బుధవారం ఉదయం స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ నేతృత్వంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పూర్వం ఈ ప్రాంతంలో రామాలయ నిర్మాణం ప్రారంభదశలోనే ఆగిందని, దానిని పూర్తిచేయాలన్న స్థానిక ప్రజల కోరికమేరకు కార్పొరేటర్ విజయశ్రీ తమ సొంతనిధులతో ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. తాజాగా ఈ ప్రాంతంలో వున్న కంపచెట్లను తొలగిస్తున్న సమయంలోనూ పూర్వం ఆలయానికి సంబంధించిన రాళ్లు బయటపడ్డాయి. దీంతో ఆలయ నిర్మాణంకోసం బుధవారం ఉదయం పండితుల వేదమంత్రోచ్చారణ నడుమ స్థానికుల సమక్షంలో భూమిపూజను చేశారు. కార్యక్రమంలో వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న కార్పొరేటర్ విజయశ్రీ

## సబ్సిడీ క్యాంటీన్లపై నివేదిక : కమిషనర్

**అనంతపురం కార్పొరేషన్ :** పలు రాష్ట్రాల్లో అమలవుతున్న సబ్సిడీ క్యాంటీన్లపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని కమిషనర్ మూర్తి తెలిపారు. రెండు రోజుల తన పర్యటనకు సంబంధించిన వివరాలను ఆయన బుధవారం విలేకరులతో పేర్కొన్నారు. పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కరికాల వలేవేన్ ఆదేశాల మేరకు తిరుపతి కమిషనర్ హరికిరణ్, తాను, చిత్తూరు, కడప, కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు సబ్సిడీ క్యాంటీన్లను పరిశీలించామన్నారు. తిరుపతి కమిషనర్ హరికిరణ్ ఆధ్వర్యంలో చెన్నైలో అమలవుతున్న అమ్మ క్యాంటీన్లను, హైదరాబాద్‌లో అక్షయ పాత్ర ఆధ్వర్యంలో జరుగుతున్న క్యాంటీన్ల తీరును పరిశీలించామన్నారు. చెన్నైలో సుమారు మూడు లక్షల పైచిలుకు జనాభా అమ్మ క్యాంటీన్లను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. హైదరాబాద్‌లో అక్షయపాత్ర ఆధ్వర్యంలో నడిచే క్యాంటీన్లలో రూ.5లకే మంచి భోజనాన్ని అందిస్తున్నారన్నారు. ఈ రెండు ప్రాంతాల్లో సబ్సిడీ క్యాంటీన్లు నడుస్తున్న తీరు, వాటిలో సరఫరా చేస్తున్న భోజనం, ఇతర వివరాలను తమ బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదించామన్నారు. రాష్ట్రంలో వాటి ఏర్పాటుకు, అమలుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

## ఉన్నతాధికారుల రాకతో ఆర్‌ఎం కార్యాలయం ఖాళీ..!

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం బుధవారం ఖాళీగా దర్శనమిచ్చింది. నిత్యం అధికారులు, కార్మికులతో రద్దీగా ఉండే కార్యాలయం నిర్మానుష్యంగా మారింది. సంస్థ ఉన్నతాధికారుల రాకతో ఈ పరిస్థితి ఏర్పడింది. జిల్లా పర్యటన నేపథ్యంలో విజయవాడ ఆర్టీసీ ప్రధాన కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు వచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆర్ఎం, డిప్యూటీ సీటీఎం, డిప్యూటీ సీఎంఈ తదితర అధికారులు ఉన్నతాదికారుల వెంబడి వెళ్లారు. ఈ క్రమంలో యూనియన్ నాయకులు, కార్మికులతో నిత్యం రద్దీగా ఉండే ఆర్ఎం కార్యాలయం నిర్మానుష్యంగా మారింది.

## ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్ల రిపోర్ట్


**అనంతపురం కార్పొరేషన్ :** పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు సంబంధించి ఇద్దరు కమ్యూనిటీ ఆర్గనైజర్లు(సీవో)లు బుధవారం జాయిన్ అయ్యారు. మెప్మా టీపీఆర్వో మనోరమ ఆధ్వర్యంలో సీఓలు దూద్‌పీరా, తామ్సన్ కమిషనర్ మూర్తిని ఆయన చాంబర్‌లో కలసి రిపోర్టు చేశారు. ఈ సందర్భంగా మెప్మా టీపీఆర్వో మనోరమ మాట్లాడుతూ....మెప్మా విభాగంలో ఏడుగురు సీవోలు ఉండగా వారిని ఇటీవలే బదిలీ చేశారని, వారి స్థానంలో ఇద్దరు సీవోలు వచ్చారన్నారు. మిగిలిన వారు త్వరలోనే ఇక్కడికి సీవోలుగా రానున్నారని తెలిపారు.

## నేడు మొదటిరోడ్డు శివాలయం ట్రస్టుపై విచారణ

**అనంతపురం టౌన్:** జిల్లా కేంద్రంలోని మొదటిరోడ్డు శివాలయ ట్రస్టు సభ్యులపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ వాణి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గతేడాది నవంబర్ 16న సంధ్యామూర్తి చైర్‌పర్సన్‌గా ట్రస్టు సభ్యులతో సహా ప్రమాణస్వీకారం చేశారు. తర్వాత అనివార్య కారణాల వల్ల సంధ్యామూర్తి తన పదవికి రాజీనామా చేస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 28న స్థానిక ఎమ్మెల్యేతో పాటు దేవాదాయ శాఖకు లేఖ పంపారు. దీంతో ఆ శాఖ ఏసీ ఆదేశాలతో ఈఓ నాగేంద్రరావు, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ విచారణ కమిటీగా గురువారం(నేడు)ఉదయం 10 గంటలకు సంధ్యామూర్తితో పాటు ట్రస్టు సభ్యులు స్వప్న, నరసింహామూర్తిలకు హెచ్‌ఎల్సీ కాలనీలోని ఏసీ కార్యాలయంలో విచారణ చేపట్టనున్నారు. విచారణకు సంబందించి ఈఓ నాగేంద్రరావు ఈ నెల 1న ట్రస్టు సభ్యులకు విచారణ లేఖలను చేర్చారు. కాగా చైర్‌పర్సన్ పదవికి సంధ్యామూర్తి రాజీనామాపై చేపడుతున్న ఈ విచారణలో ఏమి తేలనుందో వేచి చూడాలి.

## అనాథ వృద్ధుడి మృతి

**అనంతపురం సెంట్రల్:** రైల్వేస్టేషన్ సమీపంలో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న అనాథ వృద్ధుడు (65) బుధవారం మృతి చెందాడు. స్థానిక వినాయకగుడి సమీపంలో అనాథ శవం ఉన్నట్లు సమాచారం అందడంతో రైల్వేపోలీసులు జమీందార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మృతదేహం వద్దకు వెళ్లి పరిశీలించారు. స్థానికంగా భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న వృద్ధుడిగా గుర్తించారు. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో అనాథగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.


మృతి చెందిన అనాథ వృద్ధుడు

## నేడు నగరంలో విద్యుత్ కోత

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** విద్యుత్ లైన్ల మరమ్మతుల్లో భాగంగా నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ కోత లు విధిస్తున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ టౌన్-1 ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకూ పాతవూరు, సంగమేష్‌సర్కిల్, అశోక్‌నగర్, సూర్యానగర్, సెంట్రల్ ఎక్సైజ్‌కాలనీ, రాజా, రమణ థియేటర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.

# చితకబాదిన ఎస్ఐ..!

## స్థల సమస్యపై ఇరువర్గాల మధ్య వివాదం... న్యాయం కోసం కోర్టుకు వెళతామని బాధితుల ఆవేదన

**అనంతపురం వైద్యం :** స్థలం విషయంలో నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎస్ఐ తనపై అకారణంగా చితకబాధారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కోర్టుకు వెళతానని బాధితుడు శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే... నగరంలోని నవోదయకాలనీ కొళ్లాపురం గుడి సమీపంలో శ్రీనివాసులు, వెంకటరాములు నివాసిస్తున్నారు. తమ ఇంటిపక్కనే ఉన్న కొంత స్థలం విషయంలో ఇరువర్గాల మధ్య గత కొన్ని రోజులుగా వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల కిందట ఇరువర్గాల గొడవకు దారితీసింది. అదే రోజునే 1టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వెంకటరాముడు ఫిర్యాదు చేశాడు. మూడు రోజులుగా సంబంధిత ఎస్ఐ శ్రీనివాసులు స్టేషన్‌కు రావాలని శ్రీనివాసులుకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. స్టేషన్‌కు వెళ్లిన సమయంలో ఎస్ఐ శ్రీనివాసులు లేకపోవడంతో మరో ఎస్ఐ రమణను కలిశారు. సమస్యను ఎస్ఐ శ్రీనివాసులుకే చెప్పుకోవాలని చెప్పడంతో తిరిగి వెళ్లిపోయాయమని బాధితుడు శ్రీనివాసులు వాపోయాడు. కేసు విషయంపై బుధవారం ఉన్నఫలంగా ఎస్ఐ శ్రీనివాసులు ఇద్దరు కానిస్టేబుళ్లను తీసుకొని వచ్చి.. స్థలం సమస్యపై ఏమాత్రం విచారణ చేయకుండా తమపై అసభ్య పద జాలం వాడుతూ తనను, తన భార్యను చితకబదాడని ఆవేదన వ్యక్తం చేశాడు. పైగా వికలాంగుడని కూడా చూడకుండా షూ, కర్రతోనూ మూగ దెబ్బలు తగిలిలే కొట్టడంతో నొప్పులు ఎక్కువ కావడంతో ఆస్పత్రిలో చేరానని బాధితుడు శ్రీనివాస్, కుటుంబ సభ్యులు ఆరోపించారు. స్థలం విషయంపై అవసరమైతే కోర్టుకు వెళతామని, చెప్పినా ఏ మాత్రం పట్టించుకోకుండా..తమ కాలనీ ప్రజలు చూస్తుండగానే చితకబదాడని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకవైపు మాత్రమే సమస్యను విని వారి చెప్పిందే న్యాయమని ఎస్ఐ శ్రీనివాస్ తమపై దాడికి దిగడం అన్యాయమని..ఇంతటి ఆఘాయిత్యానికి పాల్పడిన ఎస్ఐపై జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి కేసు పెడతామని వాపోయారు. ఇదే విషయంపై గతంలో స్థానిక పెద్దమనుషులు కూడా ఇరువర్గాలకు కొంత, కొంత స్థలం ఉండేలా పంచాయితీ చేశారు. అయినా వెంక టరాముడు పంచాయతీని కూడా లెక్కచేయకుండా తమ స్థలంలో ఆక్రమించుకోవాలని పన్నాగం పండుతున్నాడని వాపోయారు. ఈ ఘటనపై ఎస్ఐ శ్రీనివాసులును వివరణ కోరగా... వెంకటరాముడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడికి విచారించేందుకు వెళ్లామన్నారు.. కానీ అతనిపై గానీ, అతని కుటుంబ సభ్యులపై గానీ ఎలాంటి దాడి చేయలేదని వివారించారు.


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులు

## విద్యాసంవత్సరం క్యాలెండర్‌ను పాటించాలి : వీసీ


విభాగాధిపతుల సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య రాజగోపాల్

**ఎస్కేయూ:** విద్యాసంవత్సరం క్యాలెండర్‌ను తప్పకుండా అమలు చేసి, తరగతులు సజావుగా నిర్వహించాలని ఎస్కేయూ వీసీ ఆచార్య రాజగోపాల్ సూచించారు. శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం విభాగాధిపతుల సమావేశం నిర్వహించారు. వైస్ చాన్సలర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉపకులపతి మాట్లాడుతూ వర్శిటీలో నెలకొన్న నీటి సమస్యను అధిగమించడానికి చర్యలు చేపట్టామన్నారు. తరగతులను సక్రమంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రెక్టార్ లజపతిరాయ్, రిజిస్ట్రార్ సుధాకర్‌బాబు, ప్రధానాచార్యులు కృష్ణానాయక్, రంగస్వామి, విభాగాధిపతులు సరళకుమారి, వెంకటనాయుడు, శంకర్ నాయక్, రవీంద్ర, ఫణీశ్వరరాజు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం ప్రైవేటీకరణ ఆపాలి

**అనంతపురం ప్రెస్‌క్లబ్:** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరణ చేసి కార్మికుల పొట్టకొట్టే ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పాఠశాలల్లోనే కార్మికుల చేత వంటవండి విద్యార్థులకు గుడ్డు, అరటిపండు, కందిపప్పును అందించాలని తెలిపిందన్నారు. ప్రభుత్వం మాత్రం ఈ విధానాన్ని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించి తప్పుకోవాలని చూస్తుండటం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లాలో ఏడు వేల మంది కార్మికులు రోడ్డున పడతారన్నారు. ఇస్కాన్ లాంటి సంస్థలకు ఈ పథకం అప్పగించడం వల్ల విద్యార్థులకు గుడ్డు ఇవ్వడం లేదన్నారు. తెలంగాణాలో మాదిరిగా కార్మికులకు కనీస వేతనం రూ. 5 వేలు వెంటనే ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు దిల్షాద్, మధ్యాహ్న భోజన పథకం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగముని పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఏర్పాటుపై టీఎన్ఎస్ఎఫ్ హర్షం

**ఎస్కేయూ:** యువజనాభివృద్ధికి ప్రత్యేక కార్పొరేషన్ చేయడం పట్ల ఎస్కేయూ టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి విభాగం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వర్శిటీ ముఖద్వారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమం లో రాజేంద్రప్రసాద్, కిరణ్, సురేష్‌నాయుడు, గోపాల్, రాజు, ముని పాల్గొన్నారు.

## కాపులను బీసీల్లోకి చేర్చడం రాజ్యాంగ విరుద్ధం

**అనంతపురం జిల్లా పరిషత్తు :** కాపులను బీసీల్లోకి చేర్చడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు సాకే నరేష్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఆ సమాఖ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సాకే నరేష్ మాట్లాడుతూ... అన్ని రంగాల్లో ముందున్న కాపులను బీసీల్లోకి చేర్చడం దారుణమన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ఆశయాలకు వ్యతిరేకంగా అలా చేయకూడదన్నారు. కులాల మధ్య చిచ్చు పెట్టే ఇలాంటి కార్యక్రమాలు చేపడితే ప్రజల్లో వ్యతిరేకత ఎదురవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేష్, కార్యదర్శి శివ, కన్నయ్య, సతీష్, ప్రసాద్, విజయ్, మారుతి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## 'అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు తగదు'

**అనంతపురం కార్పొరేషన్:** మున్సిపాలిటీలలో అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు నిర్ణయాన్ని విరమించుకోవాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సంఘం నాయకులు గోపాల్, దిల్షాద్, మహిళలు నాగలక్ష్మి, జమున, సరళాదేవి మరికొందరు కమిషనర్‌ను ఆయన చాంబర్‌లో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా 3126 అంగన్‌వాడీ కేంద్రాలను 1026 కేంద్రాలుగా కుదించారని ప్రభుత్వం చూస్తోందన్నారు. జనావాసాల మధ్య అంగన్‌వాడీ కేంద్రాల సేవలు మరింత సమర్థవంతంగా అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించిందన్నారు. అయితే ప్రభుత్వం ఉన్న వాటిని కూడా కుదించాలని నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు.సెఎంటర్లు కుదింపు వల్ల ఆయా ప్రాంతాల్లోని గర్భిణీలు, పిల్లలు, బాలింతలకు ఆ సేవలు మరింత దూరం అవుతాయన్నారు. అంతేకాకుండా ప్రీ స్కూల్స్‌కు పిల్లల సంఖ్య తగ్గే ప్రమాదం కూడా ఉందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని, వాటిని మరింత పరిపుష్టత చేయాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ఈ మేరకు వారు కమీషనర్‌కు వినతి పత్రం అందజేశారు.


కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

## 'మాజీ సైనికులు గ్రంథాలయ సేవలు సద్వినియోగం చేసుకోండి'

**అనంతపురం వైద్యం :** జిల్లా కేంద్రంలోని సైనిక సంక్షేమ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయం సేవలను జిల్లాలోని మాజీ సైనికులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమఅధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం జిల్లా సంక్షేమ కార్యాలయంలో నూతన గ్రంథాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ సంక్షేమాధికారి చంద్రశేఖర్, జిల్లా సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షుడు కెప్టెన్ షేకన్న హజరై ప్రారంభించారు. ముందుగా గ్రంథాలయం ఏర్పాటుకు జిల్లా సంక్షేమాధికారి చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టిపెట్టి తమ సోంత డబ్బుతో 250 పుస్తకాలు, బీరువా వితరణ చేసి కార్యలయంలో చిన్నపాటి గ్రంథాలయం ఏర్పాటు చేయడంలో ఆశాఖ అధికారులు, పలువురు మాజీ సైనికులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం విశేష సేవలందించి పదవీ విరమణ పొందిన మాజీ సైనికులు, సైనిక రంగంలో పని చేస్తున్న సైనికుల కోసం ఇలాంటి గ్రంథాలయాన్ని తన సొంత నిధులతో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి మాజీ సైనికులు, సైనిక రంగంలో పనిచేస్తున్న వారి కుటుంబ సభ్యులు అభివృద్ధికి అన్ని విధాలుగాబి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంత రం స్వచ్ఛందంగా చిన్నపాటి గ్రంథాల యం ఏర్పాటు చేసినందుకు సంక్షేమాధికారి చంద్రశేఖర్‌కు మాజీ సైనికులు, అ ధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ సైనికులు, అధికారులు సుంకిరెడ్డి, గిరీష్, రఫీక్ అహ్మద్, అనిల్‌కుమార్, గంగాధర్ పాల్గొన్నారు.


పుస్తకాలను పరిశీలిస్తున్న జిల్లా సైనిక సంక్షేమాధికారి చంద్రశేఖర్

## ఎమ్మార్పీఎస్ నాయకుల నిరాహార దీక్షకు సీపీఐ మద్దతు

**ముదిగుబ్బ:** ఎస్సీ వర్గీకరణ కోసం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. బుధవారం వారికి సీపీఐ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడంతోనే మాదిగలకు ఉద్యోగ, అవకాశాలు దొరుకుతాయని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి ఏబీసీడీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకుల న్యాయమైన కోర్కెలు తీర్చాయని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు చంద్రశేఖర్‌నాయుడు, శివశంకర్, గంగులప్ప, లక్ష్మన్న, ఎమ్మార్పీఎస్ నాయకులు కోటప్ప, రంగప్ప, హరీష్, ఆదినారాయణ, లక్ష్మన్న, నారాయణప్ప, ఆదినారాయణ పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సమస్యలు పట్టించుకోరా?


తారాకరామాపురం పాఠశాల


శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల


అధ్వానంగా మరుగుదొడ్లు


ఆరుబయటే వంటగది


తాగునీటి కొళాయి...

### సమస్యల వలయంలో సర్కారు బడులు

### స్పందించని విద్యాశాఖ అధికారులు

**ధర్మవరంఅర్బన్:** నియోజకవర్గ వ్యాప్తంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అసౌకర్యాల మధ్యే విద్యను కొనసాగించే పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలలు జూన్ 12 పునఃప్రారంభమయ్యాయి.అయినా అక్కడ మౌలిక వసతుల గురించి అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ప్రవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కోట్లాదిరుపాయిలు ఖర్చుచేస్తున్న ఆచరణలో మాత్రం నెరవేరడంలేదు. బడిబాట, బడిపిలుస్తోంది తదితర కార్యక్రమాలు ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో అసౌకర్యాలు తిష్టివేశాయి. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 264 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ధర్మవరం మండలంలో92, తాడిమర్రిలో 38, ముదిగుబ్బలో 73, బత్తలపల్లిలో 43 ప్రభుత్వపాఠశాలలున్నాయి. ధర్మవరంపట్టణ, మండలంలోని 60 ప్రాథమిక,18 ప్రాథమికోన్నత, 14 ఉన్నతపాఠశాలలున్నాయి. ఒక్క ధర్మవరం మండలంలోనే 5వేల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారుగా 16వేల మందికిపైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోనున్నారు.అయితే చాలా ప్రభుత్వపాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవన్న విమర్శలున్నాయి. కొన్ని పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.గత ఏడాది పాఠశాలలో దుస్తులు పంపిణీలో జాప్యం జరిగింది. విద్యార్థులకు పాఠశాలల్లో మరుగుదొడ్లు చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయి.ఉన్న వాటికి కూడా నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయి. అదే విధంగా చాలా పాఠశాలలకు ప్రహారీగోడ కూడా నిర్మించలేదు.దీంతో ఆయా పాఠశాలల్లో విద్యనభ్యసించే వందలాది మంది విద్యార్థులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. కనీసం మధ్యాహ్న భోజనం చేయడానికి చాలా పాఠశాలల్లో వంటగదులులేక ఆరుబయట చెట్లకిందే మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. అదే విధంగా చాలా ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీటి కొళాయిలు నిరుపయోగంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విద్య మిథ్యగా మారనుంది. ఇప్పటికైనా అధికారులు పాఠశాలల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## లోకల్ గైడ్

localguide

### ఎమ్మెల్యే డైరీ

**ధర్మవరం:** ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గురువారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు. కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో భాగంగా టీడీపీ అభ్యర్థి తరపున ప్రచారానికి వెళ్లారు. రెండురోజుల పాటు అక్కడే ఉంటారు.

### ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 50, వంకాయలు 30, కాకర 50 టమోట 60, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

### ధర్మవరం సినిమాలు

**సిద్దార్థ:** ఫిదా, **లక్ష్మీనారాయణ:** రాధా, **లక్ష్మీచక్రవర్తి:** వైశాఖ, **వరలక్ష్మి:** డీజే, **విజయలక్ష్మి:** బాహుబలి-2, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, గౌతమ్‌నంద దండుపాళ్యం-2, పిశాచి

### ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, ధర్మవరం-చెన్నై: రాత్రి 8 గంటలకు, ధర్మవరం-విజయవాడ: సాయంత్రం 4.30, 6.30 గంటలకు, ధర్మవరం-నెల్లూరు: సాయంత్రం 6.15కు, ధర్మవరం-ఒంగోలు : మధ్యాహ్నం 3.30గంటలకు, ధర్మవరం-తిరుపతి : సాయంత్రం 4.30గంటలకు

## మంగళమడకలో తాగునీటి సమస్య తీర్చండి

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని మంగళమడక గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామస్థులు బుధవారంఎంపీడీఓ మల్లికార్జునకు వివరించారు. బోరులలో నీరు ఇంకిపోవడం, కొళాయిల ద్వారా నీరు సక్రమంగా కాకపోవడం వల్ల ఈ సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టి పరిష్కరిస్తామని ఎంపీడీఓ, ఈఓఆర్‌డీలు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, విశ్వనాథరెడ్డి, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి హౌసింగ్‌పై సర్వే

**ముదిగుబ్బ:** గ్రామాలలో హౌసింగ్‌పై ఈనెల 4 నుంచి 10వతేదీ వరకు సర్వేనిర్వహిస్తారని ఎంపీడీఓ మల్లికార్జున, ఈఓఆర్‌డీ బోయేజ్ బాబులు తెలిపారు. స్మార్ట్‌పోల్ సర్వేలో భాగంగా వివరాలను సేకరించి అర్హులను గుర్తిస్తామన్నారు. మండలంలో మూడు బృందాలుగా ఏర్పడి ఈ సర్వే నిర్వహిస్తామన్నారు. తహసీల్దార్ ఒక బృందం, ఎంపీడీఓ ఒక బృందం, ఎంఈఓ ఒక బృందాలుగా ఏర్పడి పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్‌వాడీసూపర్‌వైజర్లతో కలిసి ఈ సర్వే నిర్వహిస్తారన్నారు.

## 13 మంది ఉపాధ్యాయుల బదిలీ

**బత్తలపల్లి:** మండల కేంద్రమైన బత్తలపల్లి బాలికల పాఠశాలలో 13 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. ఇక్కడ పనిచేస్తున్న 13 మంది ఎనిమిదేళ్ల సర్వీసు పూర్తి కావడంతో బదిలీ అయ్యారు. వీరి స్థానంలో బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మిగిలిన వారు రెండుమూరోజుల్లో వచ్చే అవకాశం ఉంది. భారీస్థాయిలో 13 మంది ఒకేసారి బదిలీ కావడంతో మండలంలో ఇదే మొదటిసారి అని హెచ్‌ఎం సురేశ్ తెలిపారు.

## స్వచ్ఛభారత్‌లో ఆదర్శంగా నిలిచిన గొట్లూరు

### జిల్లా రీసోర్స్ సెంటర్‌గా పంచాయతీ ఎంపిక : సర్పంచ్ శివయ్య

**ధర్మవరం:** మండలంలోని గొట్లూరు పంచాయతీ స్వచ్ఛభారత్‌లో ఆదర్శంగా నిలిచింది. ఇక్కడ చెత్త నుంచి సంపద తయారీలో భాగంగా పంచాయతీలో ఎక్కడా చెత్త పడకుండా వాటిని సేకరించి కేంద్రానికి తరలించడం, అక్కడ ఆ చెత్తను వివిధ విభాగాలుగా విభజించి తయారీ కేంద్రంగా ఏర్పాటు చేయడంలో జిల్లాలోనే మొదటిస్థానం పొందింది. దీంతో గొట్లూరు పంచాయతీని జిల్లా రీసోర్స్ సెంటర్‌గా ఉన్నతాధికారులు ఎంపిక చేశారు. జిల్లాలో 10 రీసోర్స్‌సెంటర్లు ఎంపిక కాగా, అందులో మొదటిస్థానం గొట్లూరు దక్కించుకోవడంపై స్థానిక సర్పంచ్ శివయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కృష్ణమూర్తి, సర్పంచ్ శివయ్య, ఆర్‌పీ సౌజన్యకుమారి, వెలుగు ఏపీఓ శ్రీరాములు తదితరులు తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడే శిక్షణా కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో వందపంచాయతీలకు శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గొట్లూరు పంచాయతీపై ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పంచాయతీని దత్తత తీసుకోవడమే కాకుండా పంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లనే అభివృద్ధి చెందుతోందన్నారు. స్వచ్ఛభారత్ కింద పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేశ్ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం జరిగిందన్నారు. తాజాగా పంచాయతీలో చేపడుతున్న స్వచ్ఛభారత్ ఆదర్శంగా నిలవడం పట్ల ఇందుకు మిగిలిన పంచాయతీలకు ఇక్కడే శిక్షణ ఇస్తూ ఇక్కడ అభివృద్ధి చెందడానికి కారణాలను కూడా సెంటర్‌లో శిక్షణ తీసుకునే వారికి వివరించడం జరుగుతుందన్నారు. ఇదే పద్దతిని ఇతర పంచాయతీల్లో కూడా పాటించడం వల్ల ఆ గ్రామాలను పరిశ్రభం చేయడానికి వీలుంటుందని వివరించారు.

## తరచూ మొరాయిస్తున్న 'పింఛన్ల' సర్వర్

**తాడిమర్రి:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకై ఏర్పాటు చేసిన సర్వర్ పూర్తిస్థాయిలో పనిచేయక పోవడంతో బుధవారం కూడా పింఛన్ల పంపిణీ నత్త నడకనే సాగింది. మంగళవారం సర్వర్ పనిచేయక పోవడంతో ఇబ్బందిపడ్డ పంపిణీదారులు, పింఛన్‌దారులకు సర్దిచెప్పి పంపారు. అయితే బుధవారం కూడా అదే పరిస్థితి ఎదురైంది. ఉదయం 7 గంటలకే క్షేత్రస్థాయికి చేరుకున్న పంపిణీదారులకు కొంత వరకు సర్వర్ సహకరించినా, 9 తరువాత పనిచేయలేదు. 11 నుంచి అసలే పనిచేయలేదు. అరగంటకు ఒక పింఛన్ కూడా ఇవ్వాలేని పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం 3.3 వర్షన్‌కు సంబంధించిన అప్లికేషన్‌తో పింఛన్లను పంపిణీ చేస్తుండగా, మంగళవారం 3.4 వర్షన్‌ని ప్రభుత్వం విడుదల చేసింది.

అయితే అది పూర్తిస్థాయిలో పనిచేయకపోగా సమస్య ఎదురైంది. బుధవారం తిరిగి 3.3 వర్షన్ ద్వారానే పింఛన్లను పంపిణీ చేసేందుకు ఉద్యోగులు కుస్తీ పట్టాల్సి వచ్చింది. కనీసం గురువారం నుంచైనా సర్వర్ సక్రమంగా పనిచేస్తే పింఛన్‌దారులు ఎలాంటి ఇబ్బందులు పడరని ఉద్యోగులు అంటున్నారు.


పింఛన్లు పంపిణీ చేస్తున్న అధికారులు

## సీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి : సీపీఎం


పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

**ధర్మవరంఅర్బన్:** రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. రాయలసీమ సమస్యలపై ఈనెల 10న అనంతపురం మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ సభను నిర్వహిస్తున్నామని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పోలా రామాంజినేయులు, డివిజన్ కార్యదర్శి ఎస్‌హెచ్‌బాషాలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం వారు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మహాసభలకు సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, రాష్ట్రకార్యదర్శి మధు, కేంద్రకమిటీ సభ్యుడు గఫూర్ తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎల్ ఆదినారాయణ, జేవీరమణ, హైదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు ముర్రుపాలే శ్రీరామరక్ష


తల్లులకు అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

**ధర్మవరం:** పుట్టిన బిడ్డలకు ముర్రుపాలే శ్రీరామరక్షణ అని అంగన్‌వాడి సూపర్‌వైజర్ జయంతి పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని రాంనగర్ అంగన్‌వాడి కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం దుర్గానగర్ సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రాన్ని పరిశీలించి ఆంగ్లవిద్యాబోధన, తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లులకు, కిషోర బాలికలకు అవగాహన నిర్వహించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ధర్మవరం
గురువారం 03, ఆగస్టు 2017
5
• ధర్మవరం • బత్తలపల్లి • ముదిగుబ్బ • తాడిమర్రి

# పంచాయతీ కార్యదర్శులకు 4జి సిమ్‌కార్డుల పంపిణీ

**బత్తలపల్లి:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు 4జి సిమ్‌కార్డులను ఎంపీడీఓ లక్ష్మీబాయి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గతంలో పంచాయతీ కార్యదర్శులకు వారి వ్యక్తిగత నెంబర్లు ఉండేవని, ఇప్పుడు పంచాయతీల వారీగా ప్రభుత్వం శాశ్వత నెంబర్లు మంజూరు చేసిందన్నారు. వీటిని స్మార్ట్‌ఫోన్లలో వేసుకుని ఆన్‌లైన్ ప్రక్రియలు చేయడానికి సులువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు నాగరాజు, నారాయణస్వామి, అమర్‌కుమార్, దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో చలవ పందిర్ల ఏర్పాటు

## పాతవూరు పెద్దమ్మ ఆలయంలో
# కలశ స్థాపనకు ఏర్పాట్లు

**ముదిగుబ్బ:** మండల కేంద్రంలో పాతవూరిలో వెలసిన పెద్దమ్మతల్లి దేవాలయం కలశస్థాపన ప్రతిష్టకు ఏర్పాట్లు సిద్దం చేశారు. దేవాలయం ఎదురుగా చలువ పందిరిలు వేసి హోమగుండంను ఏర్పాటు చేస్తున్నారు. గురువారం వేదపండితుల మంతోచ్చారణ మధ్య కలశ స్థాపన, హోమం, మహిళలచే కలిశాల ప్రదక్షణ జరుగుతుందన్నారు. శుక్రవారం కలశాలతోపాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గ్రామస్థులు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలన్నారు.

# ఇళ్లు లేనివారిని గుర్తించండి

**బత్తలపల్లి:** స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ లక్ష్మీబాయి, వీఆర్‌ఓలు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజాసాధికారత సర్వే ఆధారంగా మండలంలో పంచాయతీల వారీగా ఇళ్లు లేనివారి జాబితా తయారైందని, వీఆర్‌ఓలు, కార్యదర్శులు గ్రామాల్లోకి వెళ్లి అర్హుల జాబితాను తయారు చేయాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలు ఎవరో స్పష్టంగా గుర్తించాలన్నారు. ఎటువంటి తప్పులు జరగకూడదని ఆదేశించారు. ఈకార్యక్రమంలో కార్యదర్శులు నారాయణస్వామి, నాగరాజు, అమర్‌కుమార్, దేవేంద్ర, వీఆర్‌ఓలు రాముడు, పెద్దన్న, రామాంజనేయులు, జగదీశ్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

# వెంగమునిస్వామికి చందనోత్సవం

**ముదిగుబ్బ:** మండల పరిధిలోని మల్లేపల్లి పంచాయతీ తిమ్మానాయనిపాలెంలో వెలసిన అవదూత వెంగముని స్వామి బుధవారం చందనోత్సవం నిర్వహించారు. గురువారం ఆరాదనోత్సవం మహోత్సవం జరుగుతుందని పూజారి వెంగమునిరెడ్డి తెలిపారు.శుక్రవారం మారుపూజతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ముదిగుబ్బ, పులివెందుల రహదారిప్రక్కనే తిమ్మానాయనిపాలెంకు బస్సు సౌకర్యం ఉందనికమిటీ సభ్యులు తెలిపారు.

# టీడీపీతోనే బీసీల అబివృద్ధి

**ధర్మవరంఅర్బన్:** తెలుగుదేశం పార్టీతోనే బీసీల అభివృద్ధి జరుగుతుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ముదిగుబ్బలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు పెద్దరెడ్డప్ప, ప్రధానకార్యదర్శి చికెన్ తిరుపాలు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం చంద్రబాబునాయుడు సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి బీసీల అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. పార్టీల పదవులలో బీసీలకుతగిన ప్రాదాన్యత కల్పిస్తున్నారన్నారు. సబ్సిడీ రుణాలు అందించి వారి ఆర్థికాభివృద్దికి తోడ్పాటు అందించడమే కాక ఎన్నో రకాల అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు. అలాగే ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. ముదిగుబ్బటౌన్ కన్వీనర్, ఉపాధ్యక్షుడు, ప్రధానకార్యదర్శి అధికారి ప్రతినిధి, ప్రచార కార్యదర్శుల పదవులు బీసీలకే కేటాయించారన్నారు.

ఈ కార్యక్రమంలో ల్యాబ్ నారాయణస్వామి, వైవీఆర్ నారాయణ స్వామి, మహబూబ్ పీరా, జనార్ధన్‌యాదవ్, బీడీమర్రి కేశప్ప, బయన్న, ఎంపీటీసీ కుళ్లాయప్ప, నాగారెడ్డిపల్లి రమణ, రాముడు, క్రిష్ణమూర్తి యాదవ్, దండుశ్యాం, ఇమాంసాబ్, వడ్డేశీన తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం... ఎప్పుడైనా జరగొచ్చు!

## ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ ముళ్లకంపలు - అధికారుల స్పందన కోసం ఎదురుచూపు

**ధర్మవరంఅర్బన్:** ట్రాన్స్‌కో అధికారుల పర్యవేక్షణ లేకపోవడమా....సిబ్బంది నిర్లక్ష్యమో ఫలితంగా ప్రజల ప్రాణాలకు ముప్పుతెచ్చే విదంగా ఈ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ ముళ్లకంపలు అల్లుకున్నాయి. పట్టణంలోని శారదానగర్‌లో ట్రాన్స్ ఫార్మర్ చుట్టు ముళ్లకంపలు అల్లుకున్నాయి. దీంతో తరచూ ఆ ప్రాంతంలో విద్యుత్‌లో అంతరాయం ఏర్పడటమే కాకుండా వర్షంవచ్చినప్పుడు అటువైపు వెళ్లే పాదాచారులకు ముళ్లకంపలు తాకినప్పుడు షాక్‌కు గురై ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. ట్రాన్స్‌కో అధికారులు ముందుగా ఏ జాగ్రత్తలు తీసుకోరని, ప్రజల ప్రాణాలు పోతేకాని స్పందించరని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ట్రాన్స్‌పార్మర్ చుట్టు ఉన్న ముళకంపలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.



ట్రాన్‌ఫార్మర్ చుట్టూ ముళ్లకంపలు

## అంగన్‌వాడీ కేంద్రాల కుదింపు
# నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి : సీఐటీయూ

**ధర్మవరంఅర్బన్:** రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలలో 3,126 కేంద్రాలుండగా, 1026 కేంద్రాలుగా కుదిస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఐటీయూ నాయకులు మున్సిపల్ కమిషనర్ గుర్రం రవికుమార్‌కు వినతి పత్రం అందించారు. కేంద్రాల కుదింపుతో బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలకు అందుతున్నఆరు రకాల అంగన్‌వాడీ సేవలను దూరమవుతున్నాయని, అదే విదంగా అయాలకు, అంగన్‌వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు, బాడుగలు, గ్యాస్ బిల్లులు, కాయగూరల బిల్లులు వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో సీఐటీయూ నాయకులు ఎల్ ఆదినారాయణ, జేవీరమణ, హైదర్‌వలీ, ఖాదర్‌బాషా తదితరులు ఉన్నారు.



కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

# గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారా?

## డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ ఆరా

**ధర్మవరంఅర్బన్:** గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారా... చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్నారా? అని వైద్యసిబ్బందితో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ యుగంధర్ ఆరా తీశారు. బుధవారం మండలంలోని కుణుతూరు ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించి గర్భవతులకు అన్ని రకాల పరీక్షలు చేశారు. ప్రతినెల గర్భవతులకు పరీక్షలు తప్పని సరిగా చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. 9నెలల నుండి 15ఏళ్లలోను పిల్లలకు మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ తప్పని సరిగా వేయాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.



గర్భవతులకు చికిత్సలు చేస్తున్న వైద్యాధికారి

# విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

**ధర్మవరం:** పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నతపాఠశాలలో 6-10వ తరగతి విద్యార్థులకు మున్సిపల్ చైర్మన్ బీరే గోపాలకృష్ణ చేతులమీదుగా ఫౌండేషన్ కోర్సు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఫౌండేషన్ కోర్సు పుస్తకాల ద్వారా విద్యార్థినులు ఉన్నతస్థాయికి చేరడానికి దోహదపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే ఉన్నతశిఖరాలను అదిరోహించవచ్చునారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మేరీ వరకుమారి, వీఎల్‌బీ కో ఆర్డినేటర్ పూజారి రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెండో రోజూ చిన్నారులకు
# ఎంఆర్ వ్యాక్సిన్

**తాడిమర్రి:** మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం బుధవారం కొనసాగింది. రోజుకు 200 మందికి వ్యాక్సిన్ వేయాలనే లక్ష్యంతో వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు పనిచేస్తున్నారు. 9నెలలు-15 సంవత్సరాల వయసు వారికి వ్యాక్సిన్ వేసేందుకు ముందుగానే జాబితా తయారు చేసుకుని వ్యాక్సిన్ వేస్తున్నారు. తాడిమర్రి ఉన్నత పాఠశాలతో పాటు మిగిలిన పాఠశాలల్లో కూడా వ్యాక్సిన్ వేసే కార్యక్రమం స్థానిక వైద్యాధికారి గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## సిద్దరామలింగేశ్వర
# ఆలయానికి మోటారు వితరణ

**ధర్మవరంఅర్బన్:** స్థానిక చెరువు కట్ట వద్దగల శ్రీసిద్దరామలింగేశ్వర ఆలయానికి పట్టణానికి చెందిన శ్రీవాసవీనగరసంకీర్తన బృందం సభ్యులు రూ.10వేలు విలువ చేసే మోటారును బుధవారం వితరణ చేశారు.ప్రతి ఏడాది శ్రీరామసప్తాహ అఖండ భజన కార్యక్రమాలుపెద్ద ఎత్తున జరుగుతాయన్నారు. ఇక్కడ తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండటానికే ఈ మోటారు వితరణ చేశామని నగర సంకీర్తన బృందంసభ్యులు పేర్కొన్నారు. అనంతరం సిద్ధి రామలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రైవేటు విద్యా సంస్థల్లో
# ఫీజురాయితీ కల్పించాలి : ఎంఎస్‌ఎఫ్

**ధర్మవరంఅర్బన్:** పేదవిద్యార్థుల కోసం ప్రవేటు కళాశాల, పాఠశాలలో 25శాతం పీజు రాయితీ కల్పించాలని ఎంఎస్‌ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక కళాజ్యోతి సర్కిల్‌లో విద్యార్థినులతో కలిసి ఎంఎస్‌ఎఫ్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. దీంతో వాహనాలు స్తంబించిపోయాయి. విషయం తెలుసుకున్న ఏఎస్‌ఐలు వెంకటరమణ, శ్రీరాములు సిబ్బందితో అక్కడికి చేరుకుని సమస్య తెలుసుకుని రాస్తారోకో విరమింపచేశారు. అంతకు మునుపు ఎంఎస్‌ఎఫ్ నాయకులు హరి మాట్లాడుతూ.. పేద విద్యార్థుల కోసం ప్రవేటు కళాశాల, పాఠశాలల్లో 25శాతం రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా విద్యా హక్కుచట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# చెరువులో గంగపూజ

**ధర్మవరంఅర్బన్:** వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు సుభీక్షంగా ఉండాలని శ్రీసిద్ద రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పలువురు బుధవారం గంగపూజ నిర్వహించారు. వారం రోజుల పాటు 14 బృందాలు ఏర్పాటుచేసి ఒక్కొక్క బృందం 2గంటల పాటు మొదటి మరువ నుంచి చివరి మరువ వరకు భక్తి పాటలు పాడుతూ కాలినడకన వెళ్లిరావాల్సి ఉంటుంది, ఈ రకంగా ప్రతి రోజు ఏడు మందితో కూడిన ఈ బృందం ఈ భజనలో పాల్గొంటారు. శ్రీరామసప్తాహ అఖండ భజన తరువాత 7న పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపడతారు.

## జామ చెట్లను విరిచేసిన దుండగులు

**పామిడి:** మండలంలోని నెమళ్లపల్లి గ్రామంలో రామాంజినేయులుకు చెందిన జామ చెట్లను బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు విరిచి వేశారు. రైతు రామాంజినేయులు రెండు ఎకరాల విస్తీర్ణంలో 700 జామ చెట్లను సాగు చేస్తున్నాడు. ఆరు నెలలుగా చెట్లు కొన్ని ఎండిపోతుండగా మరికొన్నింటిని దుండగులు అప్పుడప్పుడూ విరిచేస్తూ వస్తున్నారన్నారు. మంగళవారం రాత్రి 23 చెట్లను విరిచి వేశారన్నారు. ఎన్నో వ్యయప్రయాసాలకోర్చి సాగు చేస్తున్న చెట్లను విరిచివేయడంతో రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. ఈ సంఘటనకు కారణమైన వారిని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్‌ఐ కేసు నమోదు చేసుకున్నారు.

## టీఎంపీవై ఇళ్లపై సర్వే



గ్రామ సభలో మాట్లాడుతున్న డీటీ మునివేలు

**గుత్తిరూరల్:** మండలంలోని తొండపాడు, టీకొత్తపల్లి, బేతాపల్లి గ్రామాల్లో ఎంపీడీఓ జబీఉన్నీసా? జబజాక్షి, డిప్యూటీ తహసీల్దారు మునివేలు బుధవారం టీఎంపీవై ఇళ్లపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయా గ్రామాల్లో గ్రామ సభలు పల్స్ సర్వే చేపట్టారు. ఆయా గ్రామాల్లో మంజూరైన ఇళ్లపై ఆరా తీశారు. అర్హులైన వారికి ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రాము, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి ఆలయంలో సప్త భజనలు

**గుంతకల్లుటౌన్:** పాతగుంతకల్లులోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ, పాతగుంతకల్లు ప్రజలు బుధవారం సప్తభజనల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ వర్షం కోసం వారం రోజుల పాటు సప్తభజనల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, బండారు నగేశ్, మందాలప్ప, వీరభద్రప్ప, పాతగుంతకల్లు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## 8 నుంచి రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

**గుత్తిరూరల్:** మండలంలోని ఇసురాళ్లపల్లి ఆనంద ఆశ్రమంలో వెలసిన రాఘవేంద్రస్వామి 79వ ఆరాధనోత్సవాలను 8వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు గ్రామస్తులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 8వ తేదీన స్వామివారికి ప్రత్యేక పూజలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. 9న స్వామివారి పల్లకి ఊరేగింపు, రథోత్సవం, భజనలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా రాత్రికి ఆశ్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

## 5న హజ్ యాత్ర శిక్షణ క్యాంపు

**గుంతకల్లుటౌన్:** పట్టణంలోని ఎస్‌జేపీ హైస్కూల్ వద్ద ఉన్న షాదీఖానాలో శనివారం గులామానే ఔలియా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా హజ్ యాత్ర శిక్షణ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఆ సొసైటీ అధ్యక్షుడు షేక్ జాఫర్ సాదిక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది హజ్, ఉమ్రాలకు వెళ్లే ముస్లింలకు రాయచూరు, అనంతపురంలకు చెందిన ముఫ్తి అతికర్ రహిమాన్ సాబ్, అల్‌హజ్ మహబుబ్‌సాబ్ లతీఫ్‌లు శనివారం ఉదయం 9-30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న వారికి భోజన సౌకర్యం కల్పించామన్నారు.

# ఎండుతున్న పంటలు...



ములకలపెంటలో ఎండిపోతున్న వేరుశనగ పంట

**గుంతకల్లురూరల్:** వర్షాభావంతో అరకొరగా సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయి. పెద్దమనసుతో పక్క పొలాల రైతులు ఇచ్చిన అరకొర నీటితోనైనా పంటలను బతికించుకోవడానికి రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 25వేల హెక్టార్ల సాగు విస్తీర్ణం ఉంది. ప్రస్తుతం అరకొరగా పడ్డ వర్షానికి వేరుశనగను 12వేల ఎకరాలలో, మిరపను 500 ఎకరాల్లో, కందిని 500 ఎకరాల్లో, ఆముదం 300 ఎకరాల్లో సాగు చేశారు. సమృద్ధిగా వర్షం వస్తే పంటలను సాగు చేద్దామని కొందరు రైతులు విత్తన సాగు చేయలేదు. విత్తనం పడినప్పటి నుంచి వర్షం రాకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. నెలగొండ, దోనిముక్కల, ములకలపెంట, ములకలపెంటతండా, గుండాల, కొం గనపల్లి, గుండాలతండా, తిమ్మాపురం, నక్కనదొడ్డి, పులగుట్టపల్లి తదితర పంచాయతీలలో పంటలు పూర్తిగా ఎండుతున్నాయి. కాగా గతనెల 31న అర్ధరాత్రి నాగసముద్రం, గుర్రబ్బాడు, వెంకటాంపల్లి, చింతలాంపల్లి, తదితర పంచాయతీలలో 1.3 మి.మీ నుంచి 36మి.మీ వర్షపాతం కురిసింది. దీంతో ఆయా ప్రాంతాలలో ఎండిపోతున్న పంటలు కాస్తా చిగురించి పచ్చగా మారాయి. మిగిలిన గ్రామాల్లో పంటలు చేతికి దక్కే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో ఈ ఏడాది కూడా నష్టాలు తప్పవని రైతులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు.

# భూ సమస్యపై బహిరంగ విచారణ



విచారణ చేస్తున్న తహసీల్దారు, ఎస్‌ఐ

**గుంతకల్లురూరల్:** మండలంలోని కదిరిపల్లి గ్రామ పరిధిలోని సర్వేనెంబరు 13 బీలో ఉన్న 2.79 ఎకరాల భూ సమస్యపై బుధవారం బహిరంగ విచారణ చేశారు. తహసీల్దారు హరిప్రసాద్, ఆర్‌ఐ పునీత్, ఎస్‌ఐ బాబాజాన్, వీఆర్వో, గ్రామ పెద్దల సమక్షంలో బహిరంగ విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన దళిత నారాయణస్వామి తన 2.79 ఎకరాల సాగు భూమికిగాను 1.10 ఎకరాలు మాత్రమే అనుభవంలో ఉందని మిగిలిన భూమిని చూపాలంటూ జిల్లా ఉన్నతాధికారులకు నివేదించారు. దీంతో బుధవారం ఉదయం గ్రామానికి వెళ్లి గ్రామ పెద్దల సమక్షంలో అధికారులు విచారణ చేపట్టారు. అదే గ్రామానికి చెందిన మల్లేష్‌కు చెందిన సర్వే నెంబర్లు 10, 11లో అన్నదమ్ములకు 13 ఎకరాల భూమి సాగులో ఉంది. ఈ భూమిలో తన భూమి కలిసి ఉందని దళిత నారాయణస్వామి ఆరోపించాడు. దీంతో రెవెన్యూ అధికారులు పెద్దలను విచారించగా 40 సంవత్సరాల నుంచి మల్లేష్ కుటుంబ సభ్యులే మిగులు భూమిని కూడా సాగు చేసినట్లు తెలిపారు. జిల్లా సర్వేయర్‌తో కొలతలు వేసి మిగులు భూమిని సక్రమంగా కొలతలు వేసి వివరాలు వెల్లడిస్తామని తహసీల్దారు తెలిపారు.

## ఇరువర్గాల ఘర్షణలో ముగ్గురికి గాయాలు

**గుత్తి:** పట్టణంలోని అనంతపురం రోడ్డులోని ఐస్ ప్లార్లర్ వద్ద మంగళవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో ముగ్గురు స్వల్పంగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన రాము, మస్తాన్, లక్ష్మన్న అనే ముగ్గురు వ్యక్తులు ఐస్ ప్లార్లర్ వద్ద ఉండి సమీపంలోని బీసీ కాలనీకి చెందిన చంద్రమోహన్‌ను సిగరెట్లు తీసుకురావాలని చెప్పడంతో నేనేం మీ పనిమనినా అంటూ సమాధానం చెప్పడంతో వారు దాడి చేశారన్నారు. దీంతో చంద్రమోహన్, అతని సోదరుడు సురేష్‌లు ఎదురు దాడికి దిగారని చెప్పారు. అంతటితో ఊరుకోకుండా ఎస్సీ కాలనీకి వెళ్లి మరికొంత మందిని తీసుకువచ్చి బీసీ కాలనీలోని చంద్రమోహన్, మరికొందరి ఇళ్లపై దాడికి పాల్పడ్డారని తెలియజేశారు. అడ్డం వచ్చిన రాజేశ్వరి, బావమ్మలపై చెయ్యి చేసుకోవడంతో రాజేశ్వరికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటనపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ రామాంజినేయులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రోడ్లు విస్తరించాలని వినతి



ఎంఈకి వినతి పత్రాన్ని అందజేస్తున్న సీపీఐ నాయకులు


**గుంతకల్లుటౌన్:** పట్టణంలోని పలు ఏరియాల్లో రోడ్లను విస్తరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇంజనీర్ ఈశ్వరయ్యకు బుధవారం సీపీఐ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి వీరభద్రస్వామి మాట్లాడుతూ గుంతకల్లుపట్టణం చాలా విస్తరింపబడి ఉందన్నారు. ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందన్నారు. వాసవి సర్కిల్ నుంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మహేంద్ర కల్యాణమండలం రోడ్డు, 60 అడుగుల రోడ్డు నుంచి మహబూబ్ నగర్ కాలనీ, విజ్ఞానజ్యోతి పాఠశాల నుంచి మెయిన్ రోడ్డు వరకు టౌన్‌ప్లానింగ్ ప్రకారం రోడ్డు విస్తరించాలన్నారు. క్లౌన్‌టాకిస్ రోడ్డు, ఆంధ్రాబ్యాంకు రోడ్డు, ఆంధ్రప్రగతి బ్యాంకు రోడ్డులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ వెంటనే రోడ్లను విస్తరించాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఏ ఓబులేసు, సభ్యులు సుధాకర్, రామాంజనేయులు,ప్రమీల, ధనలక్ష్మి ఉన్నారు.

## లోకల్ గైడ్

### ఎమ్మెల్యే డైరీ

**గుంతకల్లు:** స్థానిక ఎమ్మెల్యే ఆర్ జితేంద్రగౌడ్ గురువారం గుంతకల్లుకు వస్తారు. కాని ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు. తిరిగి నంద్యాలకు బయలుదేరుతారు.

### కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 40, మిరప రూ. 40, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 40, బెండకాయ రూ. 30, క్యారెట్ రూ. 60, ఉల్లిగడ్డ రూ. 20

### సినిమా గైడ్

**గుంతకల్లు**
వాసవి : గౌతమ్‌నందా
చైతన్య : స్పైడర్‌మ్యాన్
కేపీఎస్ : ఫిదా

**గుత్తి**
అమృత్: ఫిదా
కేపీఎస్ : గౌతమ్‌నంద

**పామిడి**
మంజు: ఫిదా
హనుమాన్ : గౌతమ్‌నందా

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



ప్రమాదానికి గురైన వాహనం

**గుత్తిరూరల్:** మండలంలోని ఎంగిలి బండ గ్రామం శివారులోని 67వ జాతీయ రహదారిపై బుధవారం స్కార్పియో వాహనం బోల్తాపడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కర్నూలు జిల్లా బెలున్ గ్రామానికి చెందిన పెద్దన్న, సుదర్శన్, రమణమ్మ పామిడికి వెళ్తుండగా ఎంగిలిబండ గ్రామ శివారులోకి రాగానే స్కార్పియో ముందు టైరు పంక్చర్ కావడంతో అదుపు తప్పి బోల్తా పడింది. దీంతో పెద్దన్న, సుదర్శన్, రమణమ్మ తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానికులు గుర్తించి గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 'ఇంటింటి సర్వే పక్కాగా చేయాలి'



వీఆర్వోలతో సమావేశమైన తహసీల్దారు హరిప్రసాద్

**గుంతకల్లురూరల్:** మండలంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఇంటింటి సర్వే పక్కాగా చేయాలని తహసీల్దారు హరిప్రసాద్ వీఆర్వోలకు సూచించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో బుధవారం వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ, ఎంపీడీఓ, ఈఓఆర్డీ మూడు బృందాలుగా ఏర్పడి ఈనెల 10వ తేదీలోగా లబ్ధిదారుల జాబితాను తయారు చేయాలన్నారు. ప్రతి ఒక్క వీఆర్వో లబ్ధిదారుల వివరాలు, వారికి సొంత ఇల్లు ఉందా? లేక ఖాళీ స్థలం ఉందా? లేక ఏవీ లేవా లాంటి వివరాలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ, వీఆర్వోలు పాల్గొన్నారు.

## 'కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి'

**గుత్తి:** మున్సిపాలిటీలోని 24వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీం సాబ్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో తాగు నీరు, డ్రైనేజీ, వీధిలైట్ల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మనోహర్, మైనార్టీ అధ్య క్షుడు నూర్‌బాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి వలిబాషా, నాయకులు నారాయణ, బాషా, వీరభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## థ్యాంక్యూ కేశవ్ సార్..!

### ఉద్యోగాలు పొందిన అభ్యర్థుల కృతజ్ఞతలు

**ఉరవకొండ:** థ్యాంక్యూ కేశవ్ సార్..! అంటూ జాబ్‌మేళా ద్వారా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు ప్లకార్డులు ప్రదర్శించి ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జాబ్ మేళా ద్వారా 645 మందిని వివిధ కంపెనీలకు ఎంపిక చేసినట్టు ఏపీఎస్‌ఎస్‌డీసీ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ విన్సెంట్ తెలిపారు. బుధవారం ఉద్యోగాలను పొందిన వారికి అపాయింట్‌మెంట్ లెటర్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకురత్నమ్మ, ఆసుపత్రి కమిటీ చైర్మన్ యేళ్ల శంరప్ప, మండల ఉపాధ్యక్షుడు రాజేశ్, తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి మదమంచి శ్రీనివాసు లు, మండల కన్వీనర్ విజయభాస్కర్, రామాంజినేయులు, ఆసిఫ్, రఫి, సుదర్శన్, భూషప్ప, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామగ్రి పంపిణీ


సామగ్రిని అందజేస్తున్న సర్పంచ్

**ఉరవకొండ:** మండలంలోని కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని బుధవారం అందజేశారు. పంచాయతీ నిధుల నుంచి ఒక్కో కేంద్రానికి రూ. 5 వేలతో వంట సామగ్రిని కొనుగోలు చేసినట్లు సర్పంచు వెంకటేశ్ ప్రభు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రబియా, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మొరాయించిన ఈపాస్ యంత్రాలు

**గుత్తిరూరల్:** మండలంలోని ప్రభుత్వ చౌకధాన్యపు డిపోల్లో రెండు రోజుల నుంచి ఈపాస్ యంత్రాలు మొరాయించాయి. బుధవారం ఉదయాన్నే పలు గ్రామాల్లో నిత్యావసర సరుకులు తీసుకోవడానికి లబ్ధిదారులు వెళ్లగా సర్వరు మొరాయిండచంతో సరుకుల పంపిణీ జరగలేదు. ఈపాస్ యంత్రాల్లో సర్వరు వెర్షన్ మారడంతో ఇబ్బంది తలెత్తిందని డీలర్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 57 చౌకధాన్యపు డిపోలు, 24,111 మంది లబ్ధిదారులు ఉన్నారు. మంగళవారం రెండు శాతం మాత్రమే బియ్యం పంపిణీ చేశారు. బుధవారం 4.43 శాతం నిత్యావసరాల పంపిణీ జరిగింది. రెండవ రోజుకు 60 శాతం పంపిణీ జరగాల్సి ఉంది. సర్వరు పని చేయకపోవడంతో కేవలం వెయ్యి మంది లబ్ధిదారులకు మాత్రమే పంపిణీ చేశారు. మిగతా లబ్ధిదారులు రెండు రోజుల నుంచి చౌకధాన్యపు డిపోల చుట్టూ తిరుగుతున్నారు. విషయాన్ని డీలర్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై డిప్యూటీ తహసీల్దారును వివరణ కోరగా ఈపాస్ యంత్రాల వెర్షన్ 4.5 నుంచి వెర్షన్ 4.6కు మారిందని తెలిపారు. దీని వల్ల పంపిణీ తగ్గిందని తెలిపారు. త్వరలో సమస్యను పరిష్కరించి లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తామని తెలిపారు.

## సోషల్ యాక్షన్ కమిటీ ఏర్పాటు

**గుత్తి:** మున్సిపాలిటీ పరిధిలో మహిళలకు మనోధైర్యం కల్పించడానికి, వారి సమస్యల పరిష్కారం కోసం సోషల్ యాక్షన్ కమిటీని బుధవారం ఏర్పాటు చేసినట్లు మెప్మా కో-ఆర్డినేటర్ మనోప్రియ ఒక ప్రకటన లో తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీం సాబ్, చైర్‌పర్సన్ తులశమ్మ ఆధ్వర్యం లో మే నెలలో ఈ కమిటీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇందులో గుంతకల్లు రిసోర్సన్ పర్సన్ శ్రీదేవితో పాటు 13 మంది సభ్యులను ఎంపిక చేశామన్నారు. ఆఫీస్ బేరర్సుగా సర్వమంగళ, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, ఛాయాదేవి, జయమ్మలతో పాటు మరికొంత మందిని ఎంపికచేశారన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యం లో మానసికంగా బాధపడుతున్న మహిళలకు మనోధైర్యం ఇవ్వడానికి, భార్తభర్తల కేసులు, ఆర్థిక సమస్య కేసులు, పరిష్కారం కోసం ఈ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు 23 సమస్యలు రాగా 20 సమస్యలు పరిష్కరించినట్లు ఆమె ఈ ప్రకటలో తెలిపారు.

## నేడు 2,500 మంది చిన్నారులకు ఎమ్మార్ టీకా

**వజ్రకరూరు:** మండలంలోని కొనకొండ్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 2,500 మంది చిన్నారులకు ఎమ్మార్ టీకా వేయడానికి ప్రణాళిక రూపొందించామని ఎంపీహెచ్‌ఈఓ శ్రీరాములు బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎమ్మార్ టీకాను ఆరోగ్య సిబ్బంది వేస్తారని తెలిపారు. గ్రామంలోని చిన్నారుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు తప్పనిసరిగా పంపి టీకా వేయించాలని తెలిపారు.

## రెండోరోజు సర్వర్ సతాయింపే


జీడిపల్లిలో పింఛన్లు పొందేందుకు అవస్థలు పడుతున్న లబ్ధిదారులు

**బెళుగుప్ప:** పింఛన్ల పంపిణీకి సర్వర్ మొరాయించడంతో రెండో రోజు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఉదయం నుంచి పింఛన్లు తీసుకునేందుకు లబ్ధిదారులు నానా అవస్థలు పడ్డారు. గంటల తరబడి ఉండలేకపోతున్నామంటే వృద్ధులు వాపోయారు. బెళుగుప్పతో పాటు పలు గ్రామాల్లో ఈ సమస్య ఎదురైంది. జీడిపల్లిలో సర్వర్ పనిచేయనందున సక్రమంగా పింఛన్లు పంపిణీకాలేదు. మొదటి రోజు 40మందికి మాత్రమే పంపిణీ చేయగా, బుధవారం 12గంటల వరకు కేవలం ఇద్దరికి మాత్రమే అందజేశారు. సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలంటూ లబ్ధిదారులు అధికారులను కోరారు.

## పారిశుధ్య కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి


సమావేశంలో మాట్లాడుతున్న వీరభద్రస్వామి

**గుంతకల్లుటౌన్:** మున్సిపల్ పారిశుధ్య, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు డి మాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు వీరభద్రస్వామి, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుధ్య, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి పదవ పీఆర్సీ ప్రకారం రూ. 15,432 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 7వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దశల వారిగా ఉద్యమాలు చేపడతామన్నారు. 15వ తేదీన గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలను అందజేస్తామన్నారు.

22న చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ సమితి సభ్యులు మహేష్, మండల అధ్యక్షుడు ఏ ఓబులేసు, జగదీష్, కొండయ్య, సీఐటీయూ నాయకులు తిమ్మప్ప, ఇసాక్ పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్లకు 205 మంది ఎంపిక

**ఉరవకొండ:** కంటి ఆపరేషన్లకు 205 మందిని ఎంపిక చేసినట్లు లయన్స్ క్లబ్ సభ్యులు బుధవారం తెలిపారు. వీరికి అక్బర్ కంటి ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎంపికైన వారిని బుధవారం ప్రత్యేక వాహనంలో తీసుకెళ్లారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 400 మందికి పరీక్షలు నిర్వహించగా 205ఎంపికయ్యారని తెలిపారు. లయన్స్‌క్లబ్ జిల్లా చైర్మన్ నూర్‌మహమ్మద్, సభ్యులు బాలచంద్ర, శ్రీధర్, సూర్యనారాయణ, నజీర్ పాల్గొన్నారు.

## పాతకొత్తచెరువులో పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ

**గుంతకల్లురూరల్:** మండలంలోని పాతకొత్తచెరువులో నూతనంగా నిర్మించిన ఆల యంలో పెద్దమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠను శాస్త్రోక్తంగా బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజామునే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, విశేష పుష్పాలతో అలంకరణ చేశారు.

## ఆమిద్యాలలో రైతు సేవలో రెవెన్యూ శాఖ

**ఉరవకొండ:** మండలంలోని ఆమిద్యాల గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తహసీల్దారు అనిల్‌కుమార్ తెలిపారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**వజ్రకరూరు:** మండల కేంద్రంలోని గంజికుంట, ఉరవకొండ ప్రధాన కూడలిలో ఎస్‌ఐ జనార్దననాయుడు పోలీసు సిబ్బందితో బుధవారం వాహనాలు తనిఖీ చేశారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకున్న ఆటోలకు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనాలకు రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానా విధించారు.

## కంప్యూటర్ విద్య కనుమరుగు

### శిక్షకులు లేక మూలనపడ్డ కంప్యూటర్లు

**కూడేరు:** ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య కనుమరుగైంది. కంప్యూటర్ విద్యకు భోదించే ఉపాధ్యాయులు లేక కంప్యూటర్లు బూజు పట్టి నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్యనందించేందుకు ఓ ప్రైవేట్ సంస్థతో ఐదు సంవత్సరాల ఒప్పందం ఉంది. ఒక్కొక్క జిల్లా పరిషత్ ఉన్నత పరిషత్ పాఠశాలకు 11 కంప్యూటర్లతోపాటూ జనరేటర్, సిస్టమ్‌కు సంబంధించిన పరికరాలను దాదాపు 3 లక్షల వరకూ ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. 2011-12 సంవత్సరంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రారంభించిన సంస్థ ఒప్పందం ప్రకారం ఐదు సంవత్సరాలు కంప్యూటర్ బోధనను విద్యార్థులకు అందించింది. అయితే కాల పరిమితి ముగిసినప్పటి నుంచి విద్యార్థులకు కంప్యూటర్ విద్య కనుమరుగైంది. రెండు సంవత్సరాలుగా బోధించేందుకు ఉపాధ్యాయులు లేకపోవడంతో ప్రభుత్వం కంప్యూటర్ విద్య గూర్చి పట్టించుకోలేదు. దీంతో పాఠశాలల్లో ఉన్న కంప్యూటర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలోని జల్లిపల్లి, కరుట్లపల్లి, మరుట్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ విద్య అమలు చేశారు. వినియోగంలో లేకపోవడంతో కంప్యూటర్లు, జనరేటర్లు తదితర సామగ్రి మూలనపడ్డాయి. కూడేరులో కంప్యూటర్ గది దెబ్బ తినడంతో ఉపాధ్యాయులు సామగ్రిని గదిలో భద్రపరిచారు. కరుట్లపల్లి గ్రామంలో కంప్యూటర్లను స్థానిక ఉపాధ్యాయులు సక్రమంగా చూసుకుంటున్నా శిక్షకులు లేక దిష్టిబొమ్మల్లా గదిలో దర్శనమిస్తున్నాయి. విద్యార్థులు చదువుకుంటున్న గదిలోనే వాటిని అమర్చారు. అధికారు లు స్పందించి కంప్యూటర్ విద్య విద్యార్థుల కు అందించాల్సిన అవసరం ఉందని పలువురు తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.


కరుట్లపల్లి పాఠశాలల్లో మూలనపడ్డ కంప్యూటర్లు, అందులోని తరగతులు

**కంప్యూటర్ విద్య ఎంతో అవసరం - లక్ష్మి (10వ తరగతి, విద్యార్థి)**



నేను ఆరో తరగతిలో చేరినప్పుడు కంప్యూటర్ విద్యను అందించారు. కంప్యూటర్ నేర్చుకోవాలన్న తపన ఉండేది. అంతో ఇంతో నేర్చుకున్న తరువాత శిక్షకులు లేకపోవడంతో ఎవ్వరూ పట్టించుకోలేదు.

**మళ్లీ అమలు చేయాలి - రమేష్ (10వ తరగతి, విద్యార్థి)**



పాఠశాలల్లో కంప్యూటర్ విద్య మళ్లీ అమలు చేయాలి. పదో తరగతి తరువాత పై చదువులకు వెళితే కంప్యూటర్ పరిజ్ఞానం లేక వెనుకపడుతాం. పాఠశాల దశలోనే కంప్యూటర్ భోదన అందిస్తే పై చదువులకు వెళ్ళినప్పుడు కష్టం ఉండదు.

**నివేదికలు పంపాం - చంద్రశేఖర్,ఎంఈఓ**

విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్ విద్యను బోధించేందుకు శిక్షకులను నియమించాలని పలుసార్లు నివేదికలు పంపాం. ప్రస్తుతం కంప్యూటర్లు దెబ్బతిన్నాయి. విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో అవసరం. ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లాం.

## నేడు ఎమ్మెల్యే బీకే పరిగికి రాక

పరిగి : పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పెను కొండ ఎమ్మెల్యే బీకే పార్థసారథి గురువారం మండలానికి విచ్చేస్తున్నట్లు ఎంపీడీఓ బాలమునయ్య తెలిపారు. ఉద యం 10గంటల నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయ న పాల్గొంటారన్నారు. జంగాలపల్లి, పైడేటి గ్రామాల్లో అంగన్‌వాడీ నూతన భవనాలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. అలాగే పీ నర్సాపురం, శిరేకోళం, హొన్నంపల్లి గ్రామాల్లో ఎన్టీఆర్ సుజల స్రవంతి యూనిట్లను ఎమ్మెల్యే ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధిత అధికారులు హాజరవుతారని తెలిపారు.

# అమ్మపాలే అమృతం

- డబ్బా పాలతో శిశువుకు అనారోగ్యం
- ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి
- ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు



తల్లులకు అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ నాగమల్లేశ్వరి తదితరులు

హిందూపురం టౌన్: పసి బిడ్డ ఏడుస్తుంటే... ఆకలైం దంటూ అమ్మపాలు తాపమంటారు. అలాంటిది ఆధు నిక సమాజంలో చాలా మంది తల్లులు బిడ్డలకు పా లుపట్టడం లేదు. శారీరక సౌందర్యం తగ్గుతుందన్న అపోహ ఒకటైతే... ఉద్యోగాలు, బిజీలైఫ్ వెరసి రకర కాల కారణాలతో పిల్లలకు పూర్తిస్థాయిలో తల్లిపాలు అందించక డబ్బాపాలు, పౌడర్‌పాలు అలవాటుచేసే పరిస్థితి నెలకొంది. ఇది శిశువుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని వైద్యులు తెలుపుతున్నారు. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవ శ్యకత, దానివల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకే వైద్యశాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ప్రతియేటా ఆగస్టు మొదటి వారంలో నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళ వారం నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమ య్యాయి. వైద్యులు ఇలా సూచిస్తున్నారు. ప్రతి శిశువు కు ప్రకృతి అందించే అమూల్య సంపద తల్లిపాలు. బిడ్డకు అమృతంతో సమానం. ప్రేమానురాగాలతో బి డ్డకు తల్లిపాలు పట్టిస్తే జీవితాంతం ఆరోగ్యంగా మను గడ సాగిస్తారు. శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో వజ్ర సమానమైన రోగనిరోధకశక్తి పొందాలంటే తల్లిపాలు కీలకం. బిడ్డ పుట్టిన తొలిగంటలు ము ర్రుపాలు పడితే బిడ్డతోపాటు తల్లికి కూడా ఆరోగ్యకరం. ఎన్నో రకాల వ్యాధుల నివారణకు దోహదం చేస్తుంది. మంగ ళవారం నుంచి ఈ నెల 8వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తు న్నారు. దీనిని ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోంది. తల్లిపాల సంస్కృతి, రక్షణ, ప్రోత్సాహం, సహకారానికి మూడు ముఖ్య ఉద్దేశ్యాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

### ముర్రుపాల వల్ల కలిగే ప్రయోజనాలు

బిడ్డ పుట్టిన అరగంటలోపే తల్లులకు వచ్చే పాలను ముర్రుపాలంటారు. ఇవి ఖచ్చితంగా బిడ్డకు పట్టాల్సిం దే. దీనివల్ల రోగ నిరోధకశక్తి పెరగడమేకాక శిశువుకు సమతుల్యమైన పౌష్టికాహార పదార్థాలు అందుతాయి. అందులో మాంసకృతులతో పాటు విటమిన్-ఏ ఉంటుంది. బిడ్డకు వ్యాధులు రాకుండా ముర్రుపాలు నిరోధిస్తాయి. శిశువు పేగులను శుభ్రంచేసి మొదటి మలవిసర్జ నకు దోహదం చేస్తాయి. తల్లులు సహజంగా బిడ్డకు సరిపడా పాలు రావడం లేదని అనుకోవడం అపోహ మాత్రమే. ఆరు నెలల వరకు రోజుకు 8నుంచి 10సార్లు పాలు తాపాలి.

### బిడ్డకు లాభాలు

తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతులిత ఆహారా న్ని అందిస్తాయి. శిశువుకు అవసరమయ్యే విటమిన్లు, ప్రొటీన్లు పుష్కలంగా లభిస్తాయి. రక్తహీనత నుంచి కాపాడటంతో పాటు తొలి నెలలో వివిధ రకాల అంటు వ్యాధులు రాకుండా రక్షిస్తాయి. బిడ్డ మనో వికాసానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. అలర్జీ, అస్త మా, డయాబెటిక్స్ తదితర వ్యాధులు రావు. బాల్యం, యవ్వనంలో ఊబకాయం వచ్చే అవకాశం తక్కువ. దీంతో రెండేళ్ల వయసువరకు తల్లిపాలు తప్పక తాపించాల్సిందే. ఆ తరువాత కూడా తాపవచ్చని వైద్యులు పేర్కొంటారు.

### తల్లికీ...

తల్లిపాలు శిశువు పట్టించడం వల్ల బిడ్డకే కాకుండా తల్లి కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. శిశువుకు పాలు ఇవ్వడంవల్ల తల్లి శరీరం తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటుంది. రక్తహీనత నుంచి కాపాడుతుంది. తల్లి పాలు ఇవ్వడంవల్ల అండక్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ రాకుండా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. స్థనాల్లో పాలు గడ్డకట్టవు. దీంతో శిశువుకు, తల్లికి ఆరోగ్యానికి ఎంతోమేలు.


## లోకల్ గైడ్

### హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.60, ఉల్లి 15, మిరప 60-80, బీరకాయ 40, ఉర్లగడ్డ 30, వంకాయ 20, బెండకాయ 60, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 80, ముల్లంగి 30, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 80, దొండకాయ 60, బీట్‌రూట్ 20, క్యాబేజీ 30, తెల్లగడ్డలు 120, కాకరకాయ 60, సొరకాయ 30, గోరు చిక్కుడు 60, చిక్కుడు 60, క్యాప్సికమ్ 60, అల్లం : 80

### పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.280.00, (బైవోల్టిన్) 272.00,గరిష్ఠం (సీబీ)364.00,(బైవోల్టిన్) 495.00, సగటు (సీబీ) 338.00, (బైవోల్టిన్) 428.00.

### చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

### హిందూపురంలో సినిమాలు

**శ్రీనివాస** - దండుపాళ్యం -2, **విష్ణు** - ఫిదా, **గురునాథ్**- గౌతమ్‌నంద, **అమృత్** - రారండోయ్ వేడుక చూద్దాం **లక్ష్మీ** - డీజే దువ్వాడ జగన్నాధం, **బాలాజీ** - బాహుబలి -2

## గృహాల కోసం దరఖాస్తు చేసుకోండి

### - నేటి నుంచి గ్రామసభలు

లేపాక్షి: ఇల్లులేని నిరుపేదలు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద ఇంటి కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. మండల పరిధి లోని అన్ని పంచాయతీ గ్రామాల్లో గురువా రం నుంచి గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. గురువారం కొం డూరు, నాయనపల్లి, కల్లూరు గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయాల వద్ద దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. ద్విచక్రవాహనం, ఫ్రిజ్ తదితర వస్తువులు కలిగిన వారికి గృహాలు మంజూరు కావన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు ఉపయోగించుకోవాలన్నారు.

హిందూపురం అర్బన్ : గృహనిర్మాణ లబ్ధిదారుల ఎంపిక కోసం మండల పరిధిలో గురువారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు హౌసింగ్ ఏఈ సునీత ఓ ప్రకటనలో తెలిపారు. అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి ఈ సభలను నిర్వహిస్తారని తెలిపారు. గురువారం చౌళూరు, చలివెందుల, సంతేబిదునూరు, శుక్రవారం తూమకుంట, దేవరపల్లి, బా లంపల్లి, కిరికెర, 8న మణేసముద్రం, మలుగూరు, బేవనహళ్లి, కొటిపి, 9న బేవిపల్లి, గోళ్లాపురం, 10న పూలకుంట, కగ్గల్లులో గ్రామసభలు ఉంటాయన్నారు.

### పరిగిలో రేపటి నుంచి

పరిగి : ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ కార్యక్రమాలపై మండలంలో గురువారం నుంచి ఈ నెల 9వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎం పీడీఓ బాలమునయ్య తెలిపారు. అధికారులు మూడు బృందాలుగా ఏర్పడి ఈ సభలను నిర్వహిస్తారని ఎంపీడీఓ తెలిపా. గ్రామసభల వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం శాసనకోట, శిరేకోళం, శుక్రవారం మోదా, హొన్నంపల్లి, పైడేటి, 7న ఎస్‌ఆర్‌పల్లి, పీ.నర్సాపురం, శీగుపల్లి, 8న విట్టాపల్లి, ఊటకూరు, పరిగి, 9న కొడిగెనహళ్లి, ఎర్ర గుంట, బీచిగానిపల్లిల్లో గ్రామసభలు నిర్వహిస్తామని ఎంపీడీఓ తెలిపారు.

## నేడు రైతు సేవలో రెవెన్యూశాఖ

లేపాక్షి : మండలపరిధిలోని మానెంపల్లి పంచాయతీ గ్రా మంలో గురువారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. రైతులు తమ భూ సమస్యలను విన్నవించి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## దాడిచేశారంటూ ఫిర్యాదు

చిలమత్తూరు : తమ గ్రామంలోని అగ్రవర్ణాలకు చెందిన ఇద్దరు మంగళవారం సాయంత్రం తనపై దాడిచేసి గాయ పరిచారని, మండలంలోని యగ్నిశెట్టిపల్లికి చెందిన దళితుడు నాగభూషణ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితు లు తన ఎడమ తొడపై కొరికి గాయపరిచారని ఫిర్యాదు చేశా డు. ఈ సంఘటనపై విచారణచేసి తనకు న్యాయం చేయా లని పోలీసులకు విజ్ఞప్తి చేశాడు.

## చిన్నారుల ఆరోగ్యసూత్రాలపై అవగాహన



చిన్నారుల ఎత్తు ,బరువు కొలుస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: చిన్నారుల ఆరోగ్య సూత్రాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ నా గమల్లీశ్వరి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ... చిన్నారులు ఆరోగ్యకరంగా ఉండాలం టే అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. చిన్నారుల ఎత్తుకు తగ్గ బరువును సంవత్సరం లోపు పిల్లలకైతే ప్రతి మూడు నెలలకోసారి, పెద్ద పిల్లలకు ఆ ర్నెల్లకోసారి పరిశీలించాలన్నారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నుంచి 530 అంగన్‌వాడీ కేంద్రాలకు బరువును కొలుచు యం త్రాలు అందించారు. వీటిపై లేపాక్షి అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు ఆనందమ్మ, దస్తగిరియమ్మ పాల్గొన్నారు.

# మనదేశంలో ఓటే వజ్రాయుధం



ఎన్నికల డీటీకి దరఖాస్తు ఫారాలు అందజేస్తున్న ప్రొఫెసర్ శ్రీరాములు

హిందూపురం టౌన్ : మన దేశంలో ఓటే వజ్రాయుధ మని ఎస్కేయూ ప్రొఫెసర్ శ్రీ రాములు అన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓ టరు నమోదుపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రొఫెసర్ మా ట్లాడుతూ 18ఏళ్లు నిండిన ప్ర తి ఒక్కరూ ఓటరుగా నమో దు చేసుకోవాలన్నారు. ప్రతి ఓటు ఎన్నికల సమయంలో విలువైనదని, దీనిని గుర్తుంచుకుని ఓటు హక్కు పొందాలన్నారు. అనంతరం కళాశా లలో ఓటరు నమోదుకు పూర్తిచేసిన దరఖాస్తు ఫారాలను ఎన్నికల డీటీ నరసింహులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శంకరయ్య, వీఆర్‌ఓలు మద్దిలేటి, క్రిష్ణమూర్తి, నర్సింహులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో నేరాల అదుపునకు యత్నం

### ఎస్పీ ఆదేశాలతో పోలీసుల్లో కదలిక

హిందూపురం టౌన్ : పరిశ్రమల స్థాపనకు ప్ర భుత్వం ఎంతో కృషి చేస్తోంది. ఒక్క పరిశ్రమ రా వాలంటే ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో బతి మిలాడి తీసుకురావాల్సిన పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో వచ్చిన పరిశ్రమలకు, అక్కడ పనిచే స్తున్న కార్మికులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అయితే తూమకుంట పారిశ్రామిక వాడలో ఇటీవల చోటుచేసుకున్న కొన్ని సంఘట నలు పోలీసుల్లో కలవర పెడుతోంది. దీంతో పా రిశ్రామిక వాడపై పూర్తిస్థాయిలో పట్టు సాధించా లని, అక్కడ ఎలాంటి నేరాలుకానీ, అసాంఘిక కా ర్యకలాపాలుకానీ జరగడానికి వీలులేకుండా చే యాలంటూ ఇటీవల హిందూపురానికి వచ్చిన ఎస్పీ అశోక్‌కుమార్ స్థానిక పోలీసు అధికారు లను ఆదేశించారు. దీంతో పోలీసుల్లో కదలిక మొ దలైంది. పారిశ్రామికవాడలో ఎలాంటి దుశ్చర్యలు చోటులేకుండా, ఒక్కొక్కటిగా నేరాల అదుపున కు కృషి చేస్తోంది. అయితే పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులపై దారిదోపిడీ దొంగలు దాడిచేయడం, వారి వద్ద ఉన్న నగలు సెల్‌ఫోన్ లు లాక్కెళ్లడం వంటి సంఘటనలు ఇటీవల పెరిగాయి. దీనిపై పూర్తిస్థాయిలో దృష్టి సారిం చిన ఎస్ఐ ఆంజనేయులు వారం రోజులుగా పారిశ్రామికవాడపైనే దృష్టి సారించారు. అక్కడ జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై ప్ర త్యేక నిఘా ఉంచి ఇప్పటికే ఆరుగురు దారిదోపిడీ దొంగలను అరెస్ట్ చేశారు. అలాగే మరికొన్ని నేరా లకు సంబంధించి నిందితులను త్వరలోనే ప ట్టుకోనున్నట్లు తెలిపారు.

ఏది ఏమైనా పారిశ్రామికవాడపై పూరిస్థాయిలో పట్టుసాధించి నేరాలకు చెక్ పెట్టాలని పోలీసులు ఆలోచిస్తున్నారు.

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయం లాభదాయకం : ఏఓ

లేపాక్షి : ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయడం లాభదాయకంగా ఉంటుందని ఏఓ సురేంద్రనాయక్ తెలిపారు. మండలపరిధిలోని మానెంపల్లిలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఏఓ మాట్లాడుతూ వర్షం రాకపోవడంతో వేరుశనగ దెబ్బతినే అవకాశం ఉందని, అందుకు ప్రభుత్వం రక్షకతడు లు అందించేందుకు పూనుకుందన్నారు. అలాగే వేరుశనగ రైతులకు ఎకరాకు నాలుగు బస్తాల జిప్సంను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేరుశనగ విత్తుకోని రైతులకు 50క్వింటాళ్ల ఉలవలు, 30క్విం టాళ్ల తెల్లజొన్నల మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంతర్ పంటల ద్వారా వేరుశనగ నష్టాన్ని భర్తీ చేసుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న ద్విచక్రవాహనం - ఒకరికి గాయాలు

**చిలమత్తూరు :** మండల పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు సమీపంలో గల జువారీ సీడ్స్ ఫ్యాక్టరీ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి ద్విచక్రవాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు తాడిపత్రి వాసి తిరుమలేశ్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని అనంతపురానికి తరలించారు. బాధితుడు కోలార్ నుంచి ద్విచక్రవాహనంలో తాడిపత్రికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

## ఎస్సీ హాస్టల్‌లో..
## తాత్కాలికంగా బాలుర గురుకుల పాఠశాల


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని

**హిందూపురం అర్బన్ :** పట్టణ పరిధిలో మూతబడిన ఎస్సీ హాస్టల్‌లో తాత్కాలికంగా సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ విజయభాస్కర్ పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యలేక మూతబడుతున్న ఎస్సీ హాస్టల్‌లో తాత్కాలికంగా సంక్షేమ పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బుధవారం ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని, మున్సిపల్ వైస్ చైర్మన్ జేపీకే రాము, కౌన్సిలర్లు రోషన్‌అలీ, సనావుల్లాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసి, టీడీపీ ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తోందన్నారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు. లేపాక్షి మండలం చోళసముద్రం వద్ద రూ.22కోట్లతో శాశ్వత సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా ఉమామహేశ్వరుల విగ్రహ ప్రతిష్ఠ


ఆలయంలో ప్రతిష్ఠించిన ఉమామహేశ్వరుల విగ్రహాలు

**హిందూపురం టౌన్ :** పట్టణంలోని పాండురంగనగర్‌లో వెలసిన అయ్యప్పస్వామి ఆలయ ఆవరణలో ఉమామహేశ్వరుల విగ్రహాల ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు వివిధ పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. మూడో రోజు బుధవారం ఉదయం ప్రత్యేక పూజల అనంతరం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సామూహిక శివపారాయణం చేశారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్యే సీసీ వెంకటరాముడు, టీడీపీ నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ చక్రపాణి, అయ్యప్పస్వామి భక్తులు రమేష్, ప్లేట్ల వెంకటేశ్, తిరుమలేశ్, తదితరులు తరలివచ్చారు.


పూజల్లో పాల్గొన్న సీసీ, అంబికా తదితరులు


శివపారాయణం చేస్తున్న మహిళలు

## మరుగుదొడ్ల నిర్మాణం సత్వరం పూర్తిచేయాలి: ఏపీడీ


మరుగుదొడ్ల పనులు పరిశీలిస్తున్న ఏపీడీ నరసింహారెడ్డి

**చిలమత్తూరు :** మరుగుదొడ్ల నిర్మాణ పనులు సత్వరం పూర్తిచేయాలని డ్వామా ఏపీడీ నరసింహారెడ్డి లబ్ధిదారులను కోరారు. మండలంలోని టేకులోడు గ్రామాన్ని ఏపీడీ బుధవారం సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి ఉపాధిహామీ పథకం కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణ పనులు పరిశీలించారు. టేకులోడు పంచాయతీకి 185మరుగుదొడ్లు మంజూరుకాగా వాటిలో 111మాత్రం పూర్తయ్యాయి. అసంపూర్తిగా ఆగిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం శనివారంలోగా పూర్తిచేయాలని ఏపీడీ పేర్కొన్నారు. నిర్మాణం పనులు పూర్తయితే వెంటనే బిల్లులు మంజూరవుతాయన్నారు. ఎంపీడీఓ శివానందనాయక్, ఉపాధిహామీ ఏపీఓ అమరావతి, ఏఈ అశ్వత్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడీకార్డ్‌లు, బెల్ట్‌ల పంపిణీ

**పరిగి :** మండలపరిధిలోని ఏఎం లింగణ్ణ జడ్పీ ఉన్నత పాఠశాల సేవా మందిరం విద్యార్థులకు హిందూపురం పట్టణానికి చెందిన రామ్‌దేవ్ ఎలక్ట్రికల్ యాజమాన్యం బుధవారం ఐడీకార్డులు, బెల్ట్‌లు పంపిణీ చేశారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉండాలన్న సంకల్పంతో సుమారు రూ.36వేలు చేసే ఐడీకార్డులు, బెల్ట్‌లు పంపిణీ చేసినట్లు రామ్‌దేవ్ ఎలక్ట్రికల్ యాజమాన్యం పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని హెచ్‌ఎం దిల్‌షాద్‌బేగం పేర్కొన్నారు. దాతలు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాలు మెరుగు పరిచేందుకు సహాయపడాలన్నారు. ఈ సందర్భంగా రామ్‌దేవ్ ఎలక్ట్రికల్ యాజమాన్యాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నారాయణస్వామి, సుధాకర్, రామాంజినేయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


దాతలను సన్మానిస్తున్న దృశ్యం

# బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు


హస్నాబాద్ లక్ష్మీపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

**హిందూపురం అర్బన్:** అమృతం కన్నా మిన్న అమ్మపాలని... తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని సీడీపీఓ నాగమల్లీశ్వరి పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని సత్యసాయి నగర్, లక్ష్మీపురం, హస్నాబాద్ తదితర ప్రాంతాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించి ర్యాలీ చేపట్టారు. సృష్టిలో కల్తీలేనిది ఒక్క తల్లిపాలేనన్నారు. బిడ్డ పుట్టిన క్షణం నుంచి ఆరు నెలలపాటు తల్లిపాలనే అందిస్తే రోగనిరోధికశక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ విషయంపై తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ దస్తగిరియమ్మ, లక్ష్మి, సునీత, షాహిదా, మస్తానమ్మ, సుజాత, రాజేశ్వరి, శ్రీవల్లి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### బీసీ సంక్షేమ విద్యార్థి విభాగం
## నూతన కార్యవర్గం ఎంపిక

**హిందూపురం టౌన్:** బీసీ సంక్షేమ సంఘ విద్యార్థి విభాగం నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు సంఘం పార్లమెంటు కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. బుధవారం నియోజకవర్గ విద్యార్థి, యూత్ విభాగం కమిటీలను ఏర్పాటు చేశారు. విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా సోము, ప్రధాన కార్యదర్శిగా సందీప్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా ఉదయ్, కార్యదర్శిగా ప్రశాంత్, అలాగే విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా హరీష్, ఉపాధ్యక్షుడిగా నయన్ సాయి కుమార్, ప్రధాన కార్యదర్శిగా యోగేష్, అనిల్, భార్గవ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, శ్రీకాంత్‌గౌడ్, వడ్డే నవీన్ ఆధ్వర్యంలో జరిగింది.


నూతనంగా ఎంపికైన కార్యవర్గంతో బీసీ సంక్షేమ సంఘం నాయకులు

## పింఛన్ కోసం వృద్ధుల పడిగాపులు

**లేపాక్షి :** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ కోసం పంచాయతీ కార్యాలయాల వద్ద పడిగాపులు కాస్తున్నామని మండలపరిధిలోని బిసలమానేపల్లి వృద్ధులు పేర్కొన్నారు. రెండు రోజులుగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పంచాయతీ కార్యాలయం వద్ద ఆకలితో అలమటిస్తూ పింఛన్ డబ్బుకోసం ఎదురుచూస్తున్నామని... అయితే తమకు ఎవరూ సమాధానం చెప్పకపోవడంతో ప్రతిరోజూ ఇలాగే పడిగాపులు కాస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వృద్ధుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలన్నారు. బాధ్యతగా వృద్ధులకు పింఛన్లు అందజేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.


కార్యాలయం వద్ద పింఛన్ కోసం పడిగాపులు కాస్తున్న పింఛన్ లబ్ధిదారులు

## ఇలాగేనా వంట గది..?

**పరిగి :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం చేపట్టిన పథకం సఫలీకృతం అవుతోంది. కానీ సదుపా యాల విషయంలో పూర్తిగా వైఫల్యం చెందినట్లు కనిపి స్తోంది. మెనూ ప్రకారం భోజనం అందించేందు కు కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ దాన్ని తయారుచేసేందుకు మండలంలో చాలా వంట గదులు అధ్వాన స్థితిలో ఉన్నాయి. వాటిలో మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ పాఠశాలలోని వంటగది పైకప్పుకూలిపోయింది. ఆ వంట గది కింద ఏజెన్సీ నిర్వాహకులు వంట చేస్తున్న దృశ్యం వంట గదుల అధ్వాన స్థితికి అద్దం పడుతుంది.


పైకప్పు కూలిపోయిన షెడ్డుకింద వంట చేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
4
కదిరి
గురువారం 03, ఆగస్టు 2017
● కదిరి ● తలుపుల ● తనకల్లు ● నల్లచెరువు ● నంబులపూలకుంట ● గాండ్లపెంట

## నేడు ఆర్టీసీ ఈడీ కదిరికి రాక

**కదిరి** : ఏపీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ (ఆపరేషన్) జీ జయరావ్ గురువారం కదిరికి ఆర్టీసీ డిపో సందర్శించడానికి వస్తున్నట్లు ఆర్టీసీ డిపో కార్యాలయ పర్యవేక్షకుడు హరిమోహన్ తెలిపారు. ఈడీతో పాటు రీజనల్ మేనేజర్ చిట్టిబాబు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ మోహన్‌కుమార్, విజయవాడ కేంద్ర కార్యాలయ ట్రాఫిక్ మేనేజర్ రవికాంత్ వస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో భాగంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, ఇంద్ర బస్సుల నిర్వహణ, వాటి ఆదాయాలు, ఖర్చులు తదితర వాటిని పరిశీలించనున్నారు. వీటితో పాటు డిపోలో ఇతర అంశాలపై చర్చిస్తారని తెలిపారు.

# ఎండుతున్న వేరుశనగ పంట

### రక్షకతడుల కోసం ఎదురు చూస్తున్న రైతులు


ఎండిపోతున్న వేరుశనగ పంట

**తలుపుల** : ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ యేడు కూడా అన్నదాతకు కష్టాలు తప్పడం లేదు. వరుస కరువుతో పంటలు పండక పది మందికి అన్న పెట్టిన రైతన్నలు పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ యేడు ఖరీఫ్‌లో రైతు పలు కష్టాలకోర్చి సాగుచేసిన వేరుశనగకు నీటి కష్టాలు వెంటాడుతున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో వేరుశనగ సాగు చేసిన పంట తీవ్ర వర్షాభావం వల్ల ఎండుముఖం పట్టింది. ఆ తర్వాత విత్తనాలు కనీసం మొలకెత్తలేదు. ప్రతి రోజూ ఊరిస్తున్నమేఘాలు రైతులతో చెలగాటం ఆడుతున్నాయి. దీంతో మరోసారి వ్యవసాయ జూదంలో రైతన్న ఓడిపోక తప్పదన్న భావన కలుగుతోంది. ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా వర్షాధారం కింద 2450 హెక్టార్లలో, బోరు బావుల కింద 225 హెక్టార్లలో వేరుశనగ సాగుచేశారు. అలాగే 110 హెక్టార్లలో కందిపంట సాగు చేశారు. ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా మండలంలోని 1641 మంది రైతులకు 6268 బ్యాగులు, మన విత్తనం ద్వారా 2796 మందికి 10807 బ్యాగుల వేరువనగ విత్తన కాయలు అందిం చింది. గత సంవత్సరం ఖరీఫ్‌లో వర్షాధారం కింద 7430 హెక్టార్లలో, బోరుబావుల కింద 349 హెక్టార్లలో వేరుశనగ పంట సాగు చేసినట్లు రికార్డులు తెలుపుతున్నాయి. గత యేడాది పోల్చితే ఈ యేడాది ఐదు వేల హెక్టార్లులో వేరుశనగ సాగు చేపట్టనట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఎండుతున్న వేరుశనగ పంటలను కాపాడుకోవడానికి ప్రభుత్వం అందిస్తున్న రక్షకతడుల కోసం పంటలు సాగుచేసిన రైతులు ఎదురు చూస్తున్నారు. తలుపుల మండలంలో రక్షకతడులు అందించే బాధ్యతను ప్రభుత్వం ఎన్‌ఎఫ్‌సీఎల్ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. దీంతో రైతులు రైతులు రక్షతడుల కోసం ఏఓ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరా వేరుశనగ పంటకు రక్షకతడులు అందించాలంటే రూ. 150 చెల్లించాల్సి ఉంది. అయితే ప్రభుత్వం ఉచితంగా రక్షకతడులు అందించాలని రైతులు కోరుతున్నారు.

#### వర్షం కురవక పంట ఎండుతోంది



నాకుఉన్న రెండున్నర ఎకరాల మెట్ట పొలంలో అప్పులు చేసి వేరుశనగ సాగు చేశా. పంట పెట్టి 25 రోజులు అవుతోంది. పెట్టుబడుల కోసం రూ. 45 వేలు ఖర్చు చేశా. విత్తన కాయలు బయట కొనుగోలు చేసి మంచి విత్తనం ఎన్నుకున్నా. మొలకలు బాగా వచ్చాయి. అయితే వర్షం లేక పోవడంతో పంట ఎండిపోతోంది. గత యేడాది మాదిరి గా ఈ సారి కూడా ప్రభుత్వం పైపులు, రెయిన్‌గన్‌లు అందించి వేరుశనగ పంటను కాపాడాలి.

**- రఘునాథనాయుడు, రైతు, కాయలపల్లి**

#### రక్షకతడులు ఎప్పుడిస్తారో..!



పరిస్థితి ఇలాగే ఉంటే పంటకు పెట్టుబడి కూడా రాదు. దీనికి తోడు ప్రభుత్వం రక్షకతడులు అందించేందుకు డబ్బులు వసూలు చేస్తోంది. ఆ రక్షకతడులు కూడా ఎప్పుడు ఇస్తారో... ఏమో... తెలియడం లేదు. ప్రస్తుతం సాగుచేసిన పంట ఎండిపోతోంది. ప్రభుత్వం అందించే ఒక తడికే రూ. మూడెకరాలకు 450 చెల్లించాలి, ఈ విధంగా ఐదు తడులకు రూ.2200 అవుతుంది. ఇంత ఖర్చు మేము భరించలేము.

**- కే గంగప్ప, రైతు, బత్రేపల్లి**

#### ఈ సారీ నష్టమే..!



ఖరీఫ్ ప్రారంభంలో ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. నాలుగున్నర ఎకరాల్లో అప్పులు చేసి వేరు శనగ సాగు చేశా. రూ. 70 వేలు వరకు ఖర్చు పెట్టా. మళ్లీ వర్షాలు పడలేదు. దీంతో ఈయేడు కూడా పంట నష్టపోతామన్న భయం కలుగుతోంది. ముందు చేసిన అప్పులు తీర్చకపోగా వాటికి తోడు మళ్లీ అప్పులు చేశాం. ప్రస్తుతం పంట ఎండుమొహం పడుతోంది. ప్రభుత్వ రైతులపై కరుణ చూపి ఉచితంగా రక్షకతడులు అందించాలి.

**- వేణుగోపాల్, రైతు, పులిగుండ్లపల్లి**

## లోకల్ గైడ్

localguide

### కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.26, టమోటా 45, బెండ 40, బీరకాయ 30, కాకరకాయ 50, క్యారెట్ 80, బీట్‌రూట్ 40, బీన్స్ 60, ముల్లంగి 40, పచ్చిమిర్చి 40, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 25, మునగ 60, కాప్సికమ్ 60

### కదిరి సినిమాలు

**సంగం** - గౌతమ్‌నంద, **రాధిక** - మాయామహల్
**,వేమల** - ఫిదా , **మౌనిక** - డీజే దువ్వాడ జగన్నాథం

### ఎమ్మెల్యే డైరీ

**కదిరిటౌన్** : స్థానిక ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష గురువారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండరు.

### గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికకు

## నేటి నుంచి గ్రామసభలు

**నల్లచెరువు** : మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో నూతనంగా పక్కా గృహాల లబ్ధిదారుల గుర్తింపు కోసం గురువారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మక్బుల్‌బాషా, హౌసింగ్ ఏఈ జశ్వంత్‌కుమార్ తెలిపారు. అధికారులు మూడు బృందాలు ఏర్పడి గ్రామసభలు నిర్వహిస్తారన్నారు. గురువారం అల్లుగుండు, పంతులచెరువు, మద్దిమడుగు, శుక్రవారం కే పూలకుంట, ఎం అగ్రహారం, తవళం మర్రి, జోగన్నపేట, 7న ఓరువాయి, ఉబిచెర్ల, 8న నల్లచెరువు హెడ్‌క్వార్టర్, పీ కొత్తపల్లి, 9న నల్లచెరువు గ్రామ సచివాలయాల్లో సర్పంచు అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహిస్తారని ఎంపీడీఓ తెలిపారు.

### ఎన్పీకుంటలో రేపటి నుంచి

**నంబులపూలకుంట** : మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీల పరిధిలో శుక్రవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యోగానందరెడ్డి పేర్కొన్నారు. సాధికారిక సర్వేలో భాగంగా 2208 మంది పక్కా గృహాలు మంజూరు చేయాలని జాబితాలో వెల్లడించారు. బృందం - 1 లో ఎంపీడీఓ, హౌసింగ్ ఏఈ పర్యవేక్షణలో శుక్రవారం బలిజపల్లి, పెడబల్లిలో 94, 5 న పీకొత్తపల్లిలో 57, 7 న ఎ న్పీకుంటలో 417, 9 న మేకలచెరువు 367, 10 న ఎదురుదొన 369 గ్రామ సభలు ఉంటాయన్నారు. అలాగే, బృందం - 2లో మండల విద్యాధికారి , ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో 5న మరికొమ్మదిన్నె 115 , తూర్పు నడింపల్లి, గౌకనపల్లి 222, 7,9 తేదీల్లో పడమరనడింపల్లి, వెలిచలమల 426 , వంకమద్ది 37 జాబితాలను గ్రామ సభల్లో వెల్లడిస్తారన్నారు. అర్హులకు ఇళ్లు మంజూరు చేయాలని గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ తెలిపారు.

## నేడు ఎస్ మొలకలపల్లిలో రెవెన్యూ సదస్సు

**నల్లచెరువు** : మండలంలోని ఎస్ మొలకలపల్లి పంచాయతీలో రైతు కోసం రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని సర్పంచు సుజాతమ్మ అధ్యక్షతన గురువారం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఏ కళావతి పేర్కొన్నారు. గ్రామంలో రైతులు పట్టాదారు పాసుపుస్తకం, 1బీ, అడంగల్, స్కెచ్, మార్పులు, చేర్పులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసీల్దార్ తెలియజేశారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కోరారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ


ఆలయంలో హుండీని పగులకొట్టిన దృశ్యం

**తనకల్లు** : మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి చోరీ జరిగింది. దొంగలు ఆలయానికి వేసిన తాళాలు తీసివేసి , ఆలయంలోకి ప్రవేశించి ఆలయంలో ఉన్న హుండీ తాళాలు పగులకొట్టి అందులో ఉన్న రూ. 10 వేలు పైగా నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ అర్చకుడు తెలిపారు. ఇప్పటికే ఆలయంలో అనేక మార్లు దొంగతనాలు జరిగాయన్నారు. ఈ విషయంలో పోలీసులు చొరవ తీసుకుని దొంగలను పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొని జింక మృతి


మృతి చెందిన జింక

**తనకల్లు** : మండలంలోని సీజీ ప్రాజెక్టు వద్ద దేవలంతండా సమీపంలో బుధవారం ఉదయం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న జింక అక్కడికక్కడే మృతి చెందింది. జింక ఢీ కొనడంతో కింద పడ్డ ద్విచక్ర వాహన దారులు క్రిష్ణారెడ్డి, ఇమామ్‌లకు తీవ్ర గాయాల య్యాయి. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కడప జిల్లా గాలివీడు మండలం, ఓడీచెర్ల వంకపల్లికి చెందిన క్రిష్ణారెడ్డి, ఇమామ్‌బాషా ద్విచక్ర వాహనంలో అమడగూరు మండలం, లోకోజ్‌పల్లికి వెళ్తుండగా దేవలంతండా సమీపంలో జింక అడ్డువచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో జింక అక్కడిక్కడే మృతి చెందింది. జింక ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం నుంచి రోడ్డుపై కింద పడ్డ ఇమామ్‌బాషాకు తీవ్ర గాయాలయ్యాయి.

### ఇద్దరికి గాయాలు

క్రిష్ణారెడ్డి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న తనకల్లు ఎస్ఐ శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలరాజు, కానిస్టేబుల్ రాము సంఘటనా స్థలానికి వెళ్లి గాయపడ్డ వారిని 108 వాహనంలో తనకల్లు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం కదిరి ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన జింకను అటవీ అధికారులకు అప్పగించారు. అటవీ అధికారులు జింకకు పశువైద్యాధికారి మల్లికార్జునతో పోస్టుమార్టం నిర్వహించి కొక్కంటిక్రాస్‌లోని అటవీశాఖ నర్సరీలో అధికారులు, గ్రామస్థుల సమక్షంలో ఖననం చేసినట్లు తెలిపారు.


గాయ పడిన ఇమామ్ బాషా

## రేపు కదిరిలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా

**తనకల్లు** : కదిరి శ్రీతాయి సూర్యనారాయణ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ మేళా కార్యక్రమానికి డ్రైవింగ్ లైసెన్స్‌లు లేని ఆటో డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, ద్విచక్ర వాహన దారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**నంబులపూలకుంట** : మండలంలో చాలా మందికి డ్రైవింగ్ లైసెన్స్‌లు లేవని, వారు శుక్రవారం కదిరిలో జరిగే ఎల్‌ఎల్‌ఆర్ మేళాకు రావాలని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం వాహన తనిఖీలు చేపట్టారు. అధిక లోడుతో వెళ్తున్న వాహన రికార్డులు, డ్రైవర్ లైసెన్స్‌లను పరిశీలించారు. వాహనాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని చదువు లేక పోవడంతో లైసెన్స్‌లు ఇవ్వలేదని కొందరు డ్రైవర్లు ఎస్ఐకి తెలిపారు. కదిరి ఆర్టీఓ శేషాద్రీరెడ్డిని ఫోన్‌లో సంప్రదించగా మేళాకు హాజరు కావాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు శ్రీనివాసులు, రెడ్డెప్ప పాల్గొన్నారు.

## అతిగా మద్యం తాగి యువకుడి మృతి

**కదిరిటౌన్** : పట్టణంలోని నిజాంవలి కాలనీలో షామీర్‌వీధికి చెందిన బాబ్‌జాన్ (35) బుధవారం మద్యం అతిగా తాగి మృతి చెందినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన మేరకు... బాబ్‌జాన్ స్థానిక హిమాలయ సప్లయర్స్‌లో పనిచేసేవాడు. బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం అతిగా తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. తల్లి మైనా గమనించి ఆసుపత్రికి తరలించేలోగా మృతి చెందినట్లు మృతుడి కుటుంబ సభ్యులు తెలిపారు. ఎస్ఐ రాజేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. తల్లి మైనా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆంధ్రాబ్యాంక్ శాఖ మేనేజర్‌గా
# కిరణ్‌కుమార్ బాధ్యతలు స్వీకరణ



**తలుపుల** : మండలకేంద్రంలోని ఆంధ్రాబ్యాంక్ నూతన మేనేజర్‌గా కిరణ్‌కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కర్ణాటక రాష్ట్రం మాడ్యీ పట్టణం నుంచి బదిలీపై తలుపులకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న మేనేజర్ డీ శ్రీనివాసన్ శ్రీకాళహస్తికి బదిలీపై వెళ్ళారు. నూతన మేనేజర్‌ను స్థానిక సిబ్బంది మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉపాధి కూలీలు బ్యాంక్ ఖాతాలకు
# ఆధార్ లింక్ చేసుకోవాలి : ఏపీఓ

**నల్లచెరువు** : మండలంలోని అల్లుగుండు గ్రామ పంచాయతీలో ఉపాధి కూలీలు బ్యాంక్ ఖాతాలకు ఆధార్ లింక్ చేసుకోవాలని ఏపీఓ మరియమ్మ పేర్కొన్నారు. ఏపీఓ బుధవారం గ్రామంలో ఉపాధి కూలీల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వారితో మాట్లాడుతూ బిల్లుల కోసం ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పనులు చేసిన వెంటనే వారంలోగా బిల్లులు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, కూలీలు పాల్గొన్నారు. గురువారం జోగన్నపేట గ్రామంలో ఉపాధి కూలీల సమస్యలపై గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీఓ తెలిపారు.

## వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయండి

**నల్లచెరువు** : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు పూర్తి చేయాలని ఏపీఓ మరియమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎస్సీకాలనీ, బీసీ కాలనీ, కమ్మవారిపల్లి, పొలిమివాండ్లపల్లి, ఎనుములవాండ్లపల్లి గ్రామాల్లో పర్యటించి వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ... గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ అవుతాయన్నారు. మరుగుదొడ్ల నిర్మాణ దారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సాయినాథ్‌రెడ్డి, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన హెల్త్ అసిస్టెంట్‌కు సన్మానం

**కదిరిటౌన్** : పట్టణంలోని మలేరియా సబ్‌యూనిట్‌లో పనిచేస్తున్న హెల్త్ అసిస్టెంట్ ఎస్ విజయ్‌కుమార్ బదిలీపై పట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న సందర్భంగా ఆయనకు బుధవారం కదిరి ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు దుశ్శాలువలు, పూల మాలలతో వైద్యులు ఏఎంఓ రామక్రిష్ణ, ఎంపీహెచ్ఈఓ రామచంద్ర, గోపీనాయక్, సూపర్‌వైజర్లు ఘనంగా సన్మానించారు. ఆయన గతంలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శశిధర్, మహబూబ్‌బాష, హెల్త్ అసిస్టెంట్‌లు లోకేశ్వరరెడ్డి, టీ బీ యూనిట్ సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, విజయ్‌కుమార్, రవిశంకర్, ఏఎన్ఎంలు శాంత, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓబుళేశ్వరస్వామి దేవాలయ
# నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

**తలుపుల** : మండలంలోని బండ్లపల్లిలో ఓబుళేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి బుధవారం ఉదయం 6 గంటలకు బలిజిపేట శ్రీరామదేవాలయం ఆలయ అర్చకుడు గోపీశర్మ శాస్త్రోక్తంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. దేవుడి కాపులు అయిన మాజీ సర్పంచు బీ సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఎన్ రాజశేఖర్‌రెడ్డి , బీపీ ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం విజయవంతంగా ముగించారు. ఆలయ నిర్మాణ పద్ధతి ప్రకారం దేవుని కాపులు అయిన బండ్లపల్లి, పల్లవాండ్లపల్లి, నంగివాండ్లపల్లి గ్రామాలకు చెందిన 11 మంది జంటలు పూజా కార్యక్రమాల్లో కూర్చుని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, నారాయణరెడ్డి, ఓబులసుబ్బారెడ్డి, ఓబుళరెడ్డి, పెద్దఓబులకొండ, వెంకటదాసరి, ఓబుళేశ్వరస్వామి కాపులు పాల్గొన్నారు.

# ముండ్లవారిపల్లిలో దాహం..దాహం..

**తనకల్లు** : మండల పరిధిలోని ముండ్లవారిపల్లిలో గ్రామస్థులు తాగునీటి కోసం అల్లాడి పోతున్నారు. గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తాగునీటి బోర్ల నుంచి నీరు సరఫరా కావడం లేదు. దీంతో గ్రామస్థులు గ్రామానికి దూరంగా ఉన్న వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. అంత దూరం నుంచి నీటిని తీసుకురావడానికి వీలుకాక ఎద్దుల బండ్లలో నీటిని తరలిస్తున్నారు. మంచినీళ్ల కోసం గ్రామస్థులు పడుతున్న బాధలు అన్నీ ఇన్నీ కావు. తమ గ్రామంలో మంచినీ టి పరిష్కారం చేయాలని ఇప్పటికే అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నో సార్లు విన్నపాలు పంపినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వెంటనే గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి ఎంపీడీఓ రమేష్‌బాబు దృష్టికి తీసుకెళ్లగా... ముండ్లవారిపల్లిలో మంచినీటి సమస్య పరిష్కారానికి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వ్యవసాయ బోరు నుంచి ఎద్దుల బండిలో నీటిని తీసుకొస్తున్న దృశ్యం

## 'విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి'



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అచ్చెమ్మ

**నంబులపూలకుంట** : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యంగా చేయక పోతే ఏజన్సీ నుంచి తప్పుకోవాలని పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ అచ్చెమ్మ ఏజెన్సీ నిర్వాహకులను హెచ్చరించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యంగా లేదని, ఇలా ఉంటే పిల్లలు ఎలా తింటారన్నారు. ఈ భోజనం తినలేక చాలా మంది విద్యార్థులు ఇళ్లకు వెళ్తున్నారని, మరి కొంత మంది ఇళ్ళ వద్ద నుంచి క్యారీయర్లు తెచ్చుకుంటున్నారన్నారు. విద్యార్థులకు వడ్డించే భోజనం నాణ్యంగా లేక పోతే ఏజన్సీ నుంచి తప్పుకోవాలని ఏజన్సీ నిర్వాహకులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్‌నాయక్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం సోమశేఖర్, గ్రామస్థులు శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభా విద్యార్థులకు అంబేడ్కర్ పురస్కారాలు

**ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనాయక్**



ప్రతిభా పురస్కారోత్సవ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

**కదిరిటౌన్** : పదో తరగతి, నీట్, మెడికల్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన కదిరి ప్రాంతంలోని విద్యార్థులకు అంబేడ్కర్ ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసనాయక్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆర్‌ఎంపీ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతిభా విద్యార్థులకు ఈ నెల 20వ తేదీన పట్టణంలోని తాయిగ్రాండ్ ఫంక్షన్‌హాలులో పురస్కారాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులలో చైతన్యం, మనోధైర్యం నింపడానికి, చదువు పేదరికానికి అడ్డు కాదని, ప్రతిభావంతులకు ఎక్కడైనా మెరుగైన అవకాశాలు ఉంటాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేద విద్యార్థులను గుర్తించి ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులనాయక్, సేవేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి : తహసీల్దార్

**కదిరిటౌన్** : నియోజకవర్గంలో 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ పీవీ రమణ పేర్కొన్నారు. ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ... ఓటరు జాబితాలో తప్పులు సరిచేసుకోవాలన్నారు. అదే విధంగా రెండు గ్రామాల ఓటరు జాబితాల్లో పేర్లు ఉంటే, ఒక చోట తొలగించుకోవాలన్నారు. చనిపోయిన వ్యక్తుల పేర్లను తొలగించాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. 18 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల లోపు ఉన్న యువతీ, యువకులు ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటు హక్కు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీఆర్‌ఓలు, బీఎల్ఓలకు కానీ, తహసీల్దార్ కార్యాలయంలోకానీ దరఖాస్తులు అందజేయాలన్నారు.

## శ్మశానవాటిక కబ్జాపై
# పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

**కదిరిటౌన్** : కదిరి మండలం కాళసముద్రం గ్రామంలో మైనార్టీల శ్మశాన వాటిక కబ్జాకు గురైందని కదిరి పట్టణ పోలీసుస్టేషన్‌లో మైనార్టీలు బుధవారం ఫిర్యాదు చేశారు. మైనార్టీలు ఎవరైనా మృతి చెందితే వారిని ఖననం చేయడానికి స్థలం కేటాయించారని వారు తెలిపారు. ఆ స్థలం కబ్జాకు గురికావడంతో ఆర్‌డీఓ వెంకటేశుకు, తహసీల్దార్ పీవీ రమణకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అధికారులు వచ్చి కొలతలు వేసి రాళ్లు పాతి వెళ్లారని, అయితే ఆ గ్రామానికి చెందిన షేక్‌బాషు, టీ శ్రీనివాసులు, మునెప్పలు ఆక్రమించారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మైనార్టీలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల సంఘం అధ్యక్షుడు ఇటికెల ఇలియాజ్, బికారీసాబ్, బాష, ఫక్రొద్దీన్, మౌలాసాబ్, రహంతుల్లా, షేక్షావలి, ఖాదర్‌బాష, దాదు, ఆలాంవలి, ఖాసీంపీరా, దస్తగిరి, బాబ్‌జాన్, సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖననం చేసిన మృత దేహానికి పోస్టుమార్టం

**కదిరిరూరల్:** మండలంలోని కే బ్రాహ్మణపల్లికి చెందిన రామిరెడ్డి(78) మూడు రోజుల క్రితం మృతి చెందాడు. అయితే ఆయన మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యుడైన మునిరెడ్డి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం మృతదేహాన్ని వెలికి తీసి డాక్టర్ మారుతీ శంకర్ పర్యవేక్షణలో అక్కడే పోస్టుమార్టం చేయించారు. తహసీల్దార్ పీవీ రమణ, రూరల్ ఎస్సై వెంకటప్రసాద్, హెడ్‌కానిస్టేబుళ్ళు సురేంద్ర, వెంకటరమణ తదితరులు సంఘటనా స్థలంలో ఉన్నారు.

## జడ్పీహెచ్ఎస్‌కు వచ్చిన నూతన ఉపాధ్యాయులు

**నంబులపూలకుంట** : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆరుగురు నూతన ఉపాధ్యాయులు వచ్చారు. వారిని ఎంఈఓ గోపాల్ నాయక్ బుధవారం పాఠశాల విద్యార్థులకు, సిబ్బందికి పరిచయం చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని తెలిపారు.

## రోడ్డుభద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**మడకశిర అర్బన్:** రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ కేఎం లింగన్నపేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు - నివారణకు పాటిం చాల్సిన జాగ్రత్త లపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పించి ప్రమాదాలను అరికట్టేం దుకు భాగస్వాములు కావా లన్నారు. ప్రతి ఒక్కరిలో రోడ్డుభద్రతపై అవగాన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

## పంటెండుతోంది

### అధిక లోడుతో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లకు తరచు మరమ్మతులు

### సాగు, తాగునీటికి ఇక్కట్లు



రెండు ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా రొళ్ల మండలానికి విద్యుత్ సరఫరా అందుతోంది. అధికలోడు వల్ల నిరంతరం విద్యుత్ అంతరాయం కలుగుతోంది. దీంతో పంటలు ఎండుతున్నాయని రైతులు వాపోతున్నారు.అదే విధంగా గుడిబండ మండలంలో ట్రాన్స్ ఫార్మర్ కాలిపోవడంతో గ్రామంలో నీటి ఇక్కట్లు తీవ్రమయ్యాయిని గ్రామస్థులు వాపోతున్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని ప్రజలు వాపోతున్నారు. రొళ్ల/ గుడిబండ

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



బిడ్డ బరువును పరిశీలిస్తున్న సీడీపీఓ

**మడకశిర రూరల్:** తల్లిపాలే బిడ్డకు అమృతమని సీడీపీఓ ఇందిరాదేవి పేర్కొన్నారు. బుధవారం ఏఆర్‌రొప్పం గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలలో సీడీపీఓ పాల్గొని మాట్లాడారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. దీంతో బిడ్డలో రోగ నిరోధక శక్తి పెరిగి ఎలాంటి అంటు వ్యాధు లు రావన్నారు. సూపర్‌వైజర్లు జ్యోతి తిరు పాల్ బాయి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

**రొళ్ల:** మండలంలోని హనుమంతునిపల్లి, గుడ్డుగురికి, గొట్టుగురికి, దాసప్పపాళ్యం, చిగమతిగట్ట తదితర గ్రామా లోని అంగన్‌వాడీ కేంద్రాలలో బుధవారం ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమం లో అంగన్‌వాడీ కార్యకర్తలు గౌరమ్మ, రంగమ్మ, పార్వతి, విజయలక్ష్మీ, భాగ్యమ్మ, జ్యోతి, కళ్యాణమ్మ, ధనలక్ష్మీ, వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

**అమరాపురం:** పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడం వలన రోగని రోధకశక్తి పెరుగుతుందని సూపర్‌వైజర్ శ్యామల పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉదగూరు గ్రామంలో జరిగిన తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సర్పంచు నాగమ్మ, ఉపాధ్యాయురాలు కౌసల్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తిప్పమ్మ, లక్ష్మీదేవి, సీఆర్‌పీ క్రిష్ణవేణి, మల్లమ్మ, రత్నమ్మ, చిన్నారులుపాల్గొన్నారు.

## ఉపాధి పనులపై సమీక్ష

**రొళ్ల:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులపై బుధవారం ఏపీఓ సురేష్ సిబ్బందితో సమీక్షించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో కూలీల సమస్యలు, బిల్లులు తదితర వాటిపై సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు.టెక్నికల్,ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రెవెన్యూ గ్రామ సభలు

**మడకశిర రూరల్:** రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ హరిలాల్ నాయక్ తెలిపారు. . 3న మల్లినాయకనపల్లి, కొత్తలం,4న ఆర్.అనంతపురం, 10న గౌడనహళ్లి, మణూరు, 11న వైబీహళ్లి, జాడ్రపల్లి, 17న గోవిందాపురం, 18న మెళవాయి, 24న హరేస ముద్రం, ఉ ప్పార్లపల్లి, 31న కల్లుమర్రి, సీ.కొడిగేపల్లి, టీడీపల్లి గ్రామాలలో రైతు సేవలో రెవెన్యూశాఖ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**అగళి:** ఈ నెల 3న పీ.బ్యాడిగెర, హెచ్‌డీహళ్లి, 4న నరసంబూది, మధూడి, కోడిపల్లి, 5న ఆర్‌జీపల్లి, రావిడి, 7న హళ్లీకెర, ఇనగలూరు, 8న ఇరిగేపల్లి, అగళి గ్రామ పంచాయతీ కేంద్రాలలో గ్రామసభ లు ఉంటాయని తహసీల్దార్ హనుమంత రాయప్ప, ఎంపీడీఓ సోనీబాయి, హౌసింగ్ ఏఈ సుమన్‌నాయక్ తెలిపారు. ఇళ్లులేని వారు పేర్లు నమోదుచేసుకోవాలని కోరారు.

## అంకిత భావంతో పనిచేస్తే మంచి గుర్తింపు : ఎమ్మెల్సీ



శివన్నను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి ,ఎమ్మెల్యే ఈరన్న

**గుడిబండ:** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధా రణమని, విధుల్లో ఉన్నంత కాలం అంకితభావంతో పనిచేసిన ప్పుడే ప్రజలలో మంచి గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్సీ గుండు మల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్నలు పేర్కొన్నారు. బుధవా రం గుడిబండ ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ ఎల్.శివన్న పదవీవిరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీతీపాటు ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న లు హాజరయ్యారు. అనంతరం ఎంఈఓ శివన్నను పూలమా లలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప, వైస్ ఎంపీపీ తిప్పేస్వామి, మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, నాయకులు దుర్గేష్, శివకుమార్, ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీధర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**అమరాపురం:** మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌ల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తాలూకా కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ వసతి గృహంలో 12 గదులున్నాయని, అందులో 10 గదులకు విద్యుత్ సౌకర్యం లేక రాత్రి వేళల్లో విద్యార్థులు చదువుకునేదుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు వాపోయారు. మరుగుదొడ్ల సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ఆరుబయటకు వెళ్తున్నారని వాపోయారు. హాస్టల్‌ల్లోనెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండు చేశారు. వినతి పత్రాన్ని ఆర్ఐ భాగ్యలక్ష్మీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్‌నాయకులు భరత్, శివరాజ్, తిమ్మప్ప, మంజునాథ్, శ్రీకాంత్ ఉన్నారు.

## అదనపు పాఠశాల భవనం ప్రారంభం

**అగళి:** మండలపరిధిలోని దాసేగౌడనహళ్లి గ్రామంలో అదనపు పాఠశాల భవనాన్ని బుధవారం జడ్పీటీసీ శైలజారామక్రిష్ణయాదవ్, ఎంఈఓ గోపాల్ ప్రారంభించారు. 2013-14లో రూ.5.50 లక్షలతో నిర్మించిన అదనపు పాఠశాల భవనాన్ని ప్రారంభించారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు : కమిషనర్

**మడకశిర అర్బన్:** నగర పంచాయతీ పరిధిలో పారిశుధ్యం పనులు వేగవంతంగా చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ సం ఘం శ్రీనివాసులు బుధవారం తెలిపారు. పట్టణంలో ప్రదాన కాలు వలలో పేరుకుపోయిన మురుగునీరు, చెత్తాచెదారాన్ని జేసీబీ ద్వారా తొలగిస్తున్నట్లు తెలిపారు. దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పవర్‌స్ప్రేయర్ల ద్వారా అబేట్ కాలువల్లో స్ప్రేచేస్తున్నట్లు తెలిపారు. దీంతో లార్వా దశలోనే దోమలను నిర్మూలి స్తున్నట్లు తెలిపారు.

## ఘనంగా వేంకటేశ్వరస్వామి విగ్రహప్రతిష్ఠ



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తదితరులు

**గుడిబండ:** మండల కేంద్రమైన గుడిబండలో బుధవారం వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్ఠింపజేశారు. వెంకటేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సుధాకర్ కొత్తగా ఆలయాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. ఎమ్మె ల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఈరన్నలు హాజరై ఆలయాన్ని నిర్మించి వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠిం చడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో నాయకు లు మద్దనకుంటప్ప, ఎంపీపీ సన్నీరప్ప, పార్టీలకు అతీతంగా అందరూ హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కండి

**మడకశిర టౌన్:** మౌలికవసతులు కల్పించడం వలన పెద్ద ఎత్తున పరిశ్రమలతో పాటు ప్రాంతం అభివృద్ధికి ఆస్కార ముంటుందని, పెద్దమనస్సుతో ఆలోచించి రైతులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పేర్కొన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న, ఆర్డీఓ రామ్మూర్తిలతో కలిసి రైల్వేలైన్‌కు భూములు కోల్పోయే రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ రామ్మూర్తి మాట్లాడుతూ ఎనిమిది గ్రామాల పరిధిలో 158 ఎకరాలు రైల్వేలైన్ కోసం భూమిని సేకరిం చేందుకు గుర్తించినట్లు తెలిపారు. రూ.1.21 కోట్లు మంజూ రైనట్లు రైల్వేశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టీ.ఎస్.చంద్రశేఖర్, తహసీ ల్దార్ హరిలాల్‌నాయక్, జడ్పీటీసీ శ్రీనివాస



మూర్తి, మాజీ ము న్సిపల్ చైర్మన్ ఓబన్న, బాధిత రైతులు పాల్గొన్నారు.

## రూ.86 కోట్లతో ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు

### : మున్సిపల్ చైర్ పర్సన్ శరణ్యసుబ్బరాయుడు



**మడకశిర:** ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం, ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం ద్వారా మడకశిర మున్సిపాల్టీ పరిధిలో రూ.86 కోట్లతో 2116 ఇళ్ల నిర్మాణానికి డీపీఆర్ తయారుచేసి పంపినట్లు మడకశిర మున్సిపల్ చైర్‌ర్సన్ శరణ్యసుబ్బరాయుడు తెలిపారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ శరణ్య సుబ్బరాయుడు మాట్లాడుతూ పీఎంఏవై పథకంలో ఉద్యో గులకు కూడా వడ్డీలేని రుణాలు అందించడం జరుగుతుం దన్నా రు. తెల్లకార్డు కలి గిన వారికి బీఎల్‌సీ( బెనిఫిషరీ లెడ్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ పథకం) పథకం ద్వారా ఉద్యోగులకు సీఎల్ఎస్ ఎస్(క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ పథకం) ద్వారా ఈడబ్ల్యుఎస్, ఎల్ఐజీ, ఎంఐజీ విభాగాలలో రూ.6 లక్షల వార్షిక ఆదాయం కలిగిన ఉద్యోగులకు రూ.4 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు గృహ నిర్మాణానికి వడ్డీలేని రుణాలు అం దించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఏహెచ్‌పీ( ఆఫర్డబుల్ హౌసింగ్ కన్‌స్ట్రక్షన్ పార్ట్‌నర్‌షిప్) స్కీం ద్వారా కూడా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు వారి వేతన సర్టిఫికెట్‌తో సం బంధిత శాఖల అధికారుల ద్వారా దరఖాస్తులు చేసుకుంటే ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 20 ఎర్ఘరాల స్థలం కోసం ఎంఆర్‌ఓకు కోరినట్లు తెలిపారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**పావగడ:** స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన కార్యక్రమం చేపట్టారు. తుమకూరు జిల్లా రక్తనిధి కేంద్ర సూపరింటెం డెంట్ డాక్టర్ రేఖ, పావగడ డాక్టర్ జగదీష్ ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, కరువు ప్రాంతమైన పావగడలో ఇలాంటి ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన రోటరీ సంస్థకు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందంజలో ఉండాలని ము న్సిపల్ చైర్మన్ సుమ తెలిపారు. రోటరీ అధ్యక్షుడు గొర్తినా గరాజు, సభ్యులు మానం శశికిరణ్, ఎన్‌బీకే అధ్యక్షుడు దేవరా జు, నాగేంద్రబాబు, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న రోటరీ సంస్థ సభ్యులు

## జూదరుల అరెస్ట్

### రూ.5350 నగదు స్వాధీనం

**మడకశిర అర్బన్:** గుడిబండ మండలం ఇటికేపల్లి వద్ద బుధవారం ఐదుమంది జూదరులను అరెస్ట్‌చేసినట్లు ఎస్ఐ ఖాజాహుస్సేన్ తెలిపారు. జూదం ఆడుతున్న సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి దాడిచేసి పట్టుకున్నామన్నారు. వారి వద్ద నుంచి 5350 నగదు స్వాధీనం చేసుకుని కేసునమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బూత్ కమిటీల ఏర్పాటుకు కసరత్తు

పెనుకొండ టౌన్ : గెలుపోటములకు ప్రతిష్టాత్మకంగా మారనున్న బూత్ కమిటీల ఏర్పాటుకు టీడీపీ వర్గాలు కసరత్తు ప్రారంభించారు. ఇటీ వల పెనుకొండకు వచ్చిన ఎమ్మెల్యే బీకే పార్థసారధి కార్యకర్తలతో సమావేశమై బూత్ కమిటీ ఏర్పాటు విషయమై చర్చించారు. పకడ్బందీగా కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ క్రమంలో బుధవారం నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా 241 బూత్ లుండగా పెనుకొండ మండలంలో 48 బూత్‌లున్నాయి. ప్రతి వెయ్యి మందికి ఒక కమిటీ, 100 మందికి ఒక సభ్యుడిని నియమించడానికి తలమున కలయ్యారు.

## రోడ్డు ప్రమాదాలపై వినూత్న చర్యలు

పెనుకొండ రూరల్ : మండల పరిధిలోని హరిపురం సమీపంలో 44వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా ఎస్ఐ జనార్దన్ బుధవారం వినూత్న చర్యలు చేపట్టారు. అందులో భాగంగా హరిపురం జాతీయరహదారిపై ప్రమాదపు మలుపులవద్ద ఉన్న చెట్లను ఎక్స్‌కవేటర్ సాయంతో తొలగించారు. అనంతరం జాతీయరహదారిపై అటుగా వస్తున్న వాహనాల ఆటో డ్రైవర్లను ఆపి రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆటోలో ఉన్న మ్యూజిక్, స్పీకర్లను తొలగించి డ్రైవర్లను హెచ్చరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు తప్పనిసరి

పెనుకొండ టౌన్ : పెనుకొండ మండలంలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలని ఎస్ఐ జనార్దన్ తెలి పారు. బుధవారం పట్టణంలోని ప్రగతి పాఠశాలను తనిఖీ నిర్వహించా రు. ఎంతమంది ఉపాధ్యా యులు, విద్యార్థుల సంఖ్య మౌళిక వసతులు, తదితర సమస్యలపై కరస్పాండెంట్ శ్రీనివాసులతో ఆరాతీశారు. విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాల యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పాఠశాలలో, బయట జరిగే ప్రతి కదలికలు సీసీ కెమెరాలో రికార్డ్‌అయ్యేలా వాటిని అమర్చుకోవాలన్నారు. ప్రతి ప్రైవేట్ పాఠశాలలో విధిగా త్వరగా సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యంకు సూచించారు.

## ఘనంగా సామూహిక సీమంతాలు


సీమంతం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

రొద్దం : రాచూరు గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వ హిం చారు. జక్కల చెరువు, రాగిమేకలపల్లి, రాచూరు గ్రామాలకు చెం దిన గర్భిణీలకు పూలు, పండ్లు, పసుపుకుంకుమ అందజేశారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.సూపర్‌వైజర్ పుష్పలత, అంగన్‌వాడీ కార్యకర్తలు నాగమణి, రాధమ్మ, నాగమణి పాల్గొన్నారు.

## మీరుండాలి మాస్టారూ..

- బదిలీ ఉపాధ్యాయుడు వెళ్లకుండా విద్యార్థుల అడ్డగింపు



ఓ ఉపాధ్యాయుని కోసం ఊరు కదిలింది. బదిలీపై వెళ్తున్నాడన్న సంఘటన తెలుసుకుని విద్యార్థులు తల్లిదం డ్రులు అతన్ని చుట్టుముట్టారు. కన్నీరు పెట్టుకున్నారు. వివ రాల్లోకి వెళితే.. కల్లుకుంట ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల రొద్దం పాఠశాలకు బదిలీ అయిన గిరి స్వామి బుధవారం గ్రామాన్ని చేరుకున్నారు. విషయాన్ని మెల్లగా సెలవిచ్చారు. అంతే పిల్లలు అమాంతం ఏడుపు లంకించుకున్నారు. ఇందుకు కారణం వచ్చిన కొత్తలో పిల్లల కుబట్టలు, పుస్తకాలు కొనిచ్చి విద్యాబుద్దులతో పాటు ఆధ్యా త్మిక చింతన పెరిగేలా విద్యార్థులను తీర్చిదిద్దారు. శుభకా ర్యాల్లో ఇంటి మనిషిలా మసులుకుని కలుపుగోలుగా ఉండి గ్రామస్తులతో మమేకమై వారి కష్టనష్టాల్లో పాలుపంచుకు న్నారు. దీంతో గ్రామస్తులతో విడరాని బంధం ఏర్పడింది. అందుకే ఆయన ఉండాలంటూ స్థానిక ఎమ్మెల్యేతో కలిసి బదిలీ నిలిపివేస్తామంటూ గ్రామస్థులు పేర్కొన్నారు. :రొద్దం

# చేయి జారిందో..

నాగలూరు, మావటూరు, సుద్దబట్లపల్లి, మేకలపల్లి, అడదాకులపల్లి, సాని పల్లి నుంచి డిగ్రీ, జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలల్లో విద్యనభ్యసించడానికి ప్రతిరోజూ వందలాది మంది విద్యార్థులు పెనుకొండకు వస్తుంటారు. ఈ రహదారిలో ఆర్టీసీ అధికా రులు అవసర మైన బస్సులు నడపక పోవ డంతో ఉన్న ఒకటి రెండు బస్సుల్లో విద్యా ర్థులు డోర్లవద్ద, కిటికీలు పట్టుకుని వేలాడు తూ ప్రమాకర ప్రయాణం చేస్తుంటారు. వీటివల్ల ఎప్పుడే ప్రమాదం సంభవిస్తుం దోనని తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. బస్సులు నడపాలని కోరుతున్నారు. అధికారులు ప్రమాదాలు జరగక ముందే మేల్కొంటే మేలు. పెనుకొండ



## కేజీబీవీ అభివృద్ధికి పోలీసుల కృషి

గోరంట్ల రూరల్ : మండలంలోని ఖాజాపురం వద్దగల కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో మౌళిక సదు పాయాల కల్పనకు గోరంట్ల ఎస్ఐ వెంకటేశ్వర్లు పాఠశాలను దత్తత తీసుకుని కృషి చేస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్ శిరీష సూచనల మేరకు ప్రహరీగోడ, కిటికీలకు మెష్ ఏర్పాటు, ఆట మైదానం చదును, కొత్త బోరు, ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్ ఏర్పాటు, తదితర మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించారు. ఇప్పటికే పాఠశాల గదులకు విద్యుదీకరణ పూర్తిచేశారు. మంచినీటి శుద్ధి యంత్రాలను సమకూర్చాలని ఎస్ఐ అభ్యర్థన మేరకు బాలన్నగారి రామక్రిష్ణారెడ్డి, బుధవారం పాఠశాలను సందర్శించారు. రూ.1.20లక్షలతో ఏర్పాటు చేయడానికి రామక్రిష్ణారెడ్డి సంసిద్ధత వ్యక్తం చేశారు. అలాగే వాటర్‌ప్లాంట్ నిర్వహణకు ఏడాదిపాటు అవసరమైన ఫిల్టర్లు, కెమికల్స్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. కేజీబీవీ పాఠశాల చుట్టూ 450మీటర్ల ప్రహరీ నిర్మించడానికి బెల్ కంపెనీ వారు ముందుకొచ్చినట్లు పోలీసులు తెలిపారు. అలాగే రూ.80వేలతో మెష్ ఏర్పాటు, బోరు, సంపునిర్మాణానికి దాతల కోసం కృషి చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


పాఠశాలను పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వర్లు, రామక్రిష్ణారెడ్డి

## కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించండి

గోరంట్ల రూరల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలు నిధుల వినియోగం గురించి ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యులు జీఎం శేఖర్ పార్టీ శ్రేణులను కోరారు. గోరంట్లలో బీజేపీ పార్టీ కార్యకర్తల సమావేశంలో బుధవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దీనదయాల్ శంకర్ జయంతిలో భాగంగా కార్యవిస్తారక్ కార్యక్రమంలో భాగంగా బూత్ కమిటీల ఏర్పాటు జరిగిందని శేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా నెలాఖరులో జరిగే నియోజకవర్గ స్థాయి బూత్ కమిటీ నాయకుల మహాసమ్మేళనానికి రాష్ట్ర మంత్రులు, నాయకులు హాజరై దిశానిర్దేశం చేస్తారన్నారు.నాయకులు నాగరాజుయాదవ్, మధుసూదన్‌రెడ్డి, డిష్ నాగరాజు, శంకర్ రెడ్డి, బొట్టుశీన, గంగాధర్, అరుణమ్మ, ముంతాజమ్మ, రామాంజినమ్మ, జరీనమ్మ, సరస్వతి, ప్యారీమా పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కమిటీ సభ్యుడు శేఖర్

## ప్రాచీన కట్టడాలను సందర్శించిన శ్రీకాకుళం, విజయనగరం విద్యార్థులు

పెనుకొండ : యువజన సర్వీసులశాఖ ఆధ్వర్యంలో శ్రీకాకుళం విజయ నగరం జిల్లాలకు చెందిన విద్యార్థులు పెనుకొండలోని ప్రాచీన కాలంనాటి రాయల కట్టడాలను బుధవారం సందర్శించారు. యువజన సర్వీసులశాఖ ఆన్‌సెట్ సీఈఓ వెంకటేశం ఆధ్వర్యంలో రెండు జిల్లాలకు చెందిన విద్యార్థులు జిల్లాలోని పర్యాటక, సాంస్కృతిక చారిత్రక ప్రసిద్ధిచెందిన ప్రాంతాలను సందర్శించారు. అందులో భాగంగా పెనుకొండలోని రాయల కాలంనాటి ప్రాచీన కట్టడం గగన్మహల్, తిమ్మరుసు బందిఖానా, కోటగోడలు, రామభద్రాలయం, కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, బాబయ్యదర్గా, జైన దేవాలయం, గొల్లపల్లి రిజర్వాయర్ తదితర వాటిని సందర్శించారు. జూనియర్‌కళాశాల ఆధ్వర్యంలో ఫెర్రర్ ఆడిటోరియంలో తహసీల్దార్ హసీనాసుల్తానా,

ఎంపీడీఓ శివశంకరప్ప, ప్రిన్సిపాల్ శంకరయ్య సర్పంచ్ అశ్వర్థనారాయణ, బొక్సంపల్లి రామక్రిష్ణ, కుమారస్వామి, కన్వీనర్ శ్రీరా ములు తదితరులు విద్యార్థులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బీకే పార్థసా రధి ఆధ్వర్యంలో వారికి భోజన వసతి ఏర్పాటు చేశారు.


ప్రాచీన కట్టడాలు, కుంభకర్ణ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న విద్యార్థులు

## ఒకరిపై కేసు నమోదు

గోరంట్ల రూరల్ : మండలంలోని ఉగ్రారంపల్లికి చెందిన వడ్డె గోపాల్ ద్విచక్రవాహన ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. జూలై 30న వడ్డె గోపాల్‌ను తాటిమేకలపల్లి నరేష్ వెనుక నుంచి ద్విచక్రవాహనంతో ఢీకొన్నాడు. బాధితుడిని హిందూపురం తరలించగా అక్కడి నుంచి వచ్చిన రిపోర్ట్‌మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## గ్రామసభలు ..

గోరంట్ల రూరల్ : మండలంలోని గంగంపల్లి, కమ్మవారిపల్లి, వానవోలు గ్రామాల్లో గృహనిర్మాణ పథకం లబ్ధిదారులను గుర్తించడానికి బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. గంగంపల్లిలో తహసీ ల్దార్ మసూద్‌వలి, ఆర్ఐ దుర్గేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ కులశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మొత్తం 68మంది పేర్లను పరిశీలించారు. కమ్మవారిపల్లిలో ఈఓఆర్డీ అంజినప్ప, వీఆర్ఓ జాఫర్, కార్యదర్శి కేశవమూర్తి ఆధ్వర్యంలో 170గృహాలకు సంబంధించి పరిశీలించారు. వానవోలులో ఎంపీడీఓ ఆజాద్, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, వీఆర్ఓ వెంక టరమణ ఆధ్వర్యంలో 775ఇళ్లకు సంబంధించి పరిశీలించారు. గంగంపల్లిలో 21, వానవోలు 31, కమ్మవారిపల్లిలో 16మందికి ఇళ్లు నిర్మించుకోవడానికి అర్హులుగా గుర్తించినట్లు ఏఈ చంద్రశేఖర్ తెలిపారు.

రొద్దం : నేటి నుంచి10వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు హౌసింగ్ ఏఈ శ్రీనివా సులు తెలిపారు. 4న చెరుకూరు, 8న తాడంగిపల్లి, ఎం.కొత్తపల్లి, 9న బోమ్మేపర్తి, నల్లూరు, 10న కలిపి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఈఓఆర్డీలు మూడు బృందాలుగా గ్రామసభల్లో పాల్గొంటా రన్నారు.

## నిందితుడి అరెస్ట్

సోమందేపల్లి : భార్యాభర్తలపై కత్తితో దాడిచేసిన సంఘటనపై నిందితుడు రామాంజినేయులును బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామ సమీపంలోని కొత్తపల్లి క్రాస్ వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కత్తిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని పెనుకొండ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు


మరమ్మతులు చేయించిన రోడ్డు

రొద్దం : ఎంపీపీ పద్మావతమ్మ సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. లోచర్ల, కొత్తూరు గ్రామాల నడుమ ఉన్న చెరువుకట్టపై రోడ్డు అధ్వాన్నంగా ఉండ టంతో గ్రామస్థుల కోరిక మేరకు మరమ్మ తులు చేపట్టారు. జేసీబీతో గుంతలను పూడ్చివేశారు. రోడ్డుపై గ్రావెల్‌తోలి చదును చేయించనున్నారు. ప్రస్తుతం రూ.60వేలు ఖర్చుపెట్టినట్లు ఎంపీపీ భర్త అక్కులప్ప తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వండి

**పుట్టపర్తి:** ఎస్సీ వర్గీకరణకు మద్దతివ్వాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డిని కోరారు. పదిరోజులుగా వర్గీకరణ కోరుతూ నాయకులు దీక్ష చేపట్టారు. బుధవారం ఎమ్మెల్యే పల్లె శిబిరం వద్దకు వెళ్లగా, వర్గీకరణకు మద్దతివ్వాలని వారు కోరారు. సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. దీక్ష చేస్తున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు ఓబిలేశు, తిప్పన్న, కౌన్సిలర్ సాయి, నరసింహులు, రామయ్య, సత్తెన్న, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు

**నల్లమాడ :** ఈ నెల 3 వ తేది గురువారం నుండి మండలంలోని వివిధ గ్రామాలలో 9 వ తేది వరకు గ్రామ సభలు పక్కా గృహాల మంజూరు కోసం నిర్వహిస్తున్నట్లు గృహ నిర్మాణ శాఖ ఏఈ హరిప్రకాశ్‌రెడ్డి, తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్‌లు తెలిపారు. 3 వ తేదిన మూడు టీంలు చారుపల్లి, రెడ్డిపల్లి, గోపేపల్లి, 4 న వంకరకుంట, పాతబత్తలపల్లి, యర్రవంకపల్లి, 5 న దొన్నికోట, కురుమాల, వేళ్ళమద్ది, 8 న మసకవంకపల్లి, పులగంపల్లి, 9 న నల్లమాడ గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**బుక్కపట్నం:** మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రాల్లో ఇళ్ల లబ్దిదారుల గుర్తింపుకు గురువారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ విజయలక్ష్మి తెలిపారు. మండల వ్యాప్తంగా 2,331 మంది లబ్ధిదారులను గుర్తించామన్నారు. గురువా రం కృష్ణాపురం, సిద్ధరాపురం, యాదాలంకపల్లి, 4న అగ్రహారం, మారాల, కొత్తకోట, 5న గూనిపల్లి, పాముదుర్తి, బుక్కపట్నం, 8న గశికవారిపల్లి, నార్శింపల్లితండాలో గ్రామసభలు జరుగుతాయి.

## హరి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న టీడీపీ నాయకులు

**ఓబుళదేవరచెరువు ( అమడగూరు ) :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ మండల కన్వీనర్ దొడెంహరి కుటుంబానికి బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు రూ. 2,50,000/-లు అందజేశారు. ఇటీవల జరిగిన హరి సంతాప సభలో హరికుటుంబానికి ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి రూ. 2 లక్షలు, జిల్లా తెలుగు యువత నాయకులు రూ. 50 వేలు ప్రకటిం చారు. ఆ నగదును హరిభార్య లక్ష్మీదేవీకి శ్యాంబాబు , మండల పార్టీ కన్వీ నర్ ప్రభాకర్‌రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, రమణ, శ్రీనాథ్, అంజి పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

**పుట్టపర్తిరూరల్:** మండలాధ్యక్షురాలు రమాదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగింది. బుధవారం జరిగిన ఈ సమావేశంలో ఆయా శాఖల అధికారులు తాము నిర్వహిస్తున్న పలు అంశాలపై వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగదివ్య, పశువైద్యాధికారులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుబహాన్, వైద్యాధికారులు డాక్టర్ నివేదిత, నాగరాజునాయక్, ఏపీఓ సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ బొమ్మయ్య, కోఆప్షన్ అత్తర్‌బాషా, మండల కన్వీనర్ విజయ్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ పాల్గొన్నారు.

## మానవతా విలువలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆల్బర్ట్‌ఫెర్రర్

**పుట్టపర్తి:** విద్యార్థులు విద్యతో పాటు మానవతా విలువలపై అవగాహన పెంచుకోవాలని బార్సిలోనియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆల్బర్ట్‌ఫెర్రర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మానవతా విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నవసమాజ నిర్మాణానికి విలువలే పునాధులు కావాలని, భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. విద్యతో పాటు దీనిపై దృష్టి ఉంచాలన్నారు. సమావేశంలో కళాశాల చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ సంతోశ్‌కుమార్ పాల్గొన్నారు.

# ఒకే మాట ఒకే బాటగా పనిచేయండి

**-మంచి పాలకవర్గంగా పేరు తెచ్చుకోండి-మాజీ మంత్రి పల్లె - మున్సిపల్ చైర్మన్‌గా బెస్త చలపతి ఏకగ్రీవ ఎన్నిక**





నూతన మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, మాజీ మంత్రి పల్లె సన్మానిస్తున్న పాలక వర్గ సభ్యులు, పట్టణంలో ర్యాలీ

**పుట్టపర్తి:** మున్సిపాలిటీ చైర్మన్‌గా నాల్గవవార్డు కౌన్సిలర్ బెస్త చలపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు విద్యాగిరి నుండి ర్యాలీగా మున్సిపల్ కార్యాల యానికి చేరుకున్నారు. టపాసులు పేలుస్తూ, చెక్కభజన, కోలాటాలతో ర్యాలీ భారీగా సాగింది. అనంతరం కౌన్సిల్ సమావేశం నిర్వహిం చారు. ఎన్నికల నిర్వహ ణాధికారి కదిరి ఆర్డీఓ వెంకటేశు వ్యవహరించారు. బెస్త చలపతిని చైర్మన్‌గా పోటీకి నిలబెడుతూ వైస్ చైర్మన్ కడియాల రామ్మోహన్ ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనను 20వ వార్డు కౌన్సిలర్ సుబ్బమ్మ బలపరిచారు. పోటీలో మరొకరు లేకపోవడంతో చైర్మన్‌గా బెస్త చలపతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. మాజీమంత్రి, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డి ఆయన్ని అభినందించారు. ఎన్నికల్లో తెలుగుదేశం కౌన్సిలర్లు 14 మంది, వైసీపీ కన్వీనర్లు ముగ్గురు, కాంగ్రెస్ కౌన్సిలర్ ఒకరు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సదస్సులో చైర్మన్ చలపతికి పలువురు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా పల్లె మాట్లాడుతూ...బెస్త చలపతి సౌమ్యుడని, పాలకవర్గం ఒకేమాట ఒకే బాటలో నడుస్తూ మంచి పాలకవర్గంగా పేరు తెచ్చుకోవాలన్నారు. 2750 మందికి త్వరలో పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. కొందరు తనను బీసీ వ్యతిరేకి అంటూ విషప్రచారం చేస్తున్నారని, తాను ఎవరికీ వ్యతిరేకం కాదన్నారు. అమడగూరు, బుక్కపట్నం ఎంపీపీ పదవులు బీసీలకే కేటాయించానని, ఓడీసీ ఎంపీపీ పదవి మైనార్టీలకే ఇచ్చామన్నారు. మున్సిపాలిటీలోని 9 వేల కుటుంబాలకు చంద్రన్నబీమా ప్రీమియం కింద తన సొంతడబ్బు రూ.1,34,000 చెల్లించారు. ఈసందర్భంగా చైర్మన్‌గా ఎంపికైన బెస్త చలపతి మాట్లాడుతూ తాను అతి పేదకుటుంబం నుంచి వచ్చానని, ఎప్పుడూ సామాన్యుల సేవలో తరిస్తానన్నారు. సేవాభాగ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పుడా చైర్మన్ కడియాల సుధాకర్, ఎంపీపీలు వాణిశ్రీనివాసులు, చింతకాయల రవి, నాయకులు చెన్నకేశ వులు, ఆదినారాయణరెడ్డి, శ్రీరామిరెడ్డి, రామాంజినేయులు, ఓబిలేశు, రామ్, లక్ష్మణ్, నిమ్మల శిరీశ్, లక్ష్మీదేవమ్మ, చింతా దామోదర్, శ్రీరాంనాయక్, ఆంజనేయులు, కేశవరెడ్డి, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్‌బాబు, జ్యోతి కేశవ, బయన్న, గుట్లపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వారానికి మూడు సార్లు కోడిగ్రుడ్లు ఇవ్వాల్సిందే : ఎంఈఓ



మండలానికి చేరిన కోడిగ్రుడ్లను పరిశీలిస్తున్న ఎంఈఓ లలితమ్మ

**ఓబుళదేవరచెరువు :** మండలంలోని ప్రభుత్వ పాఠశా లలకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్తులకు అందించేందుకు మంగళవారం కోడిగ్రుడ్లు మండల కేంద్రానికి చేరాయి. కోడిగ్రుడ్లను ఆయా పాఠశాలల మధ్యాహ్న భోజన ఏజన్సీ నిర్వాహకులకు ఎంఈఓ లలితమ్మ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మే రకు పాఠశాలలో వారానికి మూడు సార్లు పిల్లలకు కోడిగ్రుడ్లు అందించాలని పేర్కొన్నారు. అలా అందించని ఏజన్సీ నిర్వాహకుల పై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సీఆర్‌పీలు సుధాకర్, నరసింహులు, చెన్నక్రిష్ణ, ఎంఐఎస్ కోఆర్డినేటర్ జయమ్మ, కొండకమర్ల రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**ఓబుళదేవరచెరువు :** నేడు ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాల యంలో ఎంపీపీ ఇస్మాయిల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ కావలినాగరాజు తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికా రులతో పాటు జడ్పీటీసీ , సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని ఆయన కోరారు.

## నాడు కూలీ కొడుకు...
# నేడు మున్సిపల్ చైర్మన్

### టీడీపీతోనే ఈ స్థాయికి : బెస్త చలపతి

**పుట్టపర్తి:** నిరుపేద కుటుంబం, తల్లి సంపాదనతోనే ఆ కుటుంబ పోషణ సాగాలి. తల్లి కూలీపని చేసి కుటుంబాన్ని పెంచి పెద్ద చేసింది. నిరుపేద కు టుం బం వచ్చిన బెస్త చలపతి జీవితగమ్యంలో అనేక కష్టాలను ఎదుర్కొన్నాడు. అయి తే రియల్ ఎస్టేట్, బిల్డర్‌గా ఎదిగాడు. బాగా సంపాదించినా వ్యక్తిత్వాన్ని పోగొట్టుకోకుండా అణగిమనిగి ఎదిగాడు. టీడీపీలో చేరి పెద్దల మన్ననలు పొంది 2014 మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేసి గెలుపొం దాడు. ఎన్నికల అనంతరం చైర్మన్ పదవీకాలం కౌన్సిలర్లు పీసీ.గంగన్న, బెస్త చలపతికి సమానంగా కేటాయిస్తూ మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో అగ్రిమెంటు రాసుకున్నారు. అయితే రెండున్నరేళ్లు ముగిసినా పీసీ. గంగన్న చైర్మన్ పదవికి రాజీనామా చేయలేదు. జరిగిన పరిణామాలతో గంగన్న పదవికి రాజీనామా చేశాడు. అనంతరం జరిగిన ఎన్నికలో బెస్త చలపతిని ఏకగ్రీవంగా చైర్మన్ చేశారు. తెలుగుదేశంపార్టీ వల్లనే తాను ఈ స్థాయికి ఎదిగానని, ఆ పార్టీని, మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి సహకారాన్ని మరవలేనన్నారు. సత్యసాయి ఆదర్శాలతో తాను పనిచేస్తానని, అందరి సహకారంతో ముందుకెళ్తానని చైర్మన్ చలపతి పేర్కొన్నాడు.

## ఎన్టీఆర్ సుజల స్రవంతి ఏర్పాటు

**పుట్టపర్తి:** సత్యసాయి భక్తురాలు సాయిమా, తెలుగుయువత నాయ కులు రామలక్ష్మణ్‌ల సహకారంతో పెద్దకమ్మవారిపల్లిలో ఎన్టీఆర్ సుజలస్రవంతిని ప్రారంభించారు. బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆ గ్రామానికి వెళ్లి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం పల్లె మాట్లాడుతూ...సత్యసాయి భక్తులు రామలక్ష్మణ్‌లు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, సత్యసాయి సేవలను స్ఫూర్తి గా తీసుకుని భక్తులు సైతం సేవలు చేస్తున్నారన్నారు. సత్యసాయి సెంట్రల్‌ట్రస్టు ఆధ్వర్యంలో 50 వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి ట్రస్టు సుముఖత వ్యక్తం చేసిందని పల్లె పేర్కొన్నారు.7.50 లక్షలతో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు చెన్నకేశవులు, పుడా చైర్మన్ కడియాల సుధాకర్, మున్సిపల్ వైస్‌చైర్మన్ కడియాల రాము, రామలక్ష్మణ్‌లు, కోణంకి గంగాధర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దోమతెరల పంపిణీ

**పుట్టపర్తి:** వర్షాలసీజన్‌లో దోమల నుంచి విద్యార్థులు రోగాలబారిన పడకుండా పోలీసులు చొరవ తీసుకుని దోమతెరలను పంపిణీ చేశారు. బుధవారం నగరపం చాయతీ పరిధిలో ఉన్న బీసీ, ఎస్సీ హాస్టల్ 150 మంది విద్యార్థులకు డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటేశు నాయక్, సిబ్బంది దోమతెరలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓలు మధుసూ దన్‌రెడ్డి, ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాల విడుదల

**ఓబుళదేవరచెరువు :** ప్రపంచ గిరిజన ఆదివాసీ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ జిల్లా ఉపాధ్యక్షులు రాంప్రసాద్‌నాయక్ బుధవారం మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9 న బుధవారం 11 గంటలకు అనంతపురం లిటిల్‌ఫ్లవర్ ఫంక్షన్ హాలు నందు ప్రపంచ ఆదివాస దినోత్సవ సభను నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి గిరిజన సమాఖ్య జాతీయ అధ్యక్షులు శంకర్‌నాయక్ , రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జుననాయక్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజనులు అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజి, రమేష్, రవినాయక్, గణేనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక తవ్వకంపై ఫిర్యాదు

**ఓబుళదేవరచెరువు :** మండల కేంద్రంలోని పెద్దవంక, పూలతోటవంక ప్రాంతంలో ఉపాధి హామీ పథకం క్రింద ఏర్పాటు చేసిన డకౌట్‌ఫాంట్‌లో అక్రమంగా ఇసుక తవ్వుతున్నారని ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీకర్‌రెడ్డి, క్షేత్ర సహా యకులు గంగాధర్‌లు మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## రేపు ఉచితంగా
# కంటి పరీక్షలు

**ఓబుళదేవరచెరువు :** కొండకమర్లలో ఈ నెల 4 న ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించనున్నారు. అనంతపురం బాలాజీ ఐకేర్ ట్రస్ట్ సిబ్బందితో పాటు నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ ఏ వెంకట్రామిరెడ్డి పాల్గొంటారన్నారు. వచ్చేవారు ఆధార్‌కార్డు, ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు రెండు ఫోటోలు తీసుకురావాలన్నారు. శస్త్ర చికిత్సలకు ఎంపిక కాబడిన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. మరిన్ని వివరాల కోసం ఈశ్వరయ్య 9949407551, ఉత్తప్ప 9963910316 కు సంప్రదించాలన్నారు.

## దొంగ అరెస్టు..

### రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ఓబుళదేవరచెరువు : మహమ్మదాబాద్ క్రాస్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా వాహన రికార్డులను చూపించక పోవడంతో అనుమానం వచ్చి విచారించి, బైకు దొంగను అరెస్టు చేసినట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. వంచిరెడ్డిపల్లికి చెందిన ఇడుగొట్టు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. తాను మొలకలచెరువు, ఓ.డీ.చెరువు గ్లామర్, పల్సర్ రెండు ద్విచక్ర వాహనాలు దొంగలించినట్లు తెలిపాడన్నానే. వాహనాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

## తప్పిన ప్రమాదం

**కనగానపల్లి:** మండలంలోని తగరకుంట గ్రామంలో టమోటా లోడుతో వస్తున్న బొలెరో వాహనానికి ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు...కళ్యాణదుర్గం నియోజకవర్గం వెంకటంపల్లి గ్రామం నుంచి టమోటా లోడుతో బొలెరోవాహనం అనంతపురం వెళ్లోంది. మార్గమధ్యంలోని తగరకుంట గ్రామం వద్ద స్పీడ్‌బ్రేకర్లు దాటుతుండగా ఒక్కసారిగా వాహనం చాసి విరిగిపోయింది. దీంతో లోడు పైకి ఎగిసింది. డ్రైవర్ చాకచక్యంగా వాహనాన్ని నిలిపివేశాడు. దీంతో పెనుప్రమాదం తప్పింది. వాహనం బోల్తా పడకపోగా టమోటాలోడు కూడా సురక్షితంగా ఉంది. వెంటనే స్థానికులు వాహనాన్ని పక్కకు తొలగించారు.

## ఉపాధి సిబ్బందిపై కూలీల దురుసు ప్రవర్తన

### ఇరువర్గాల కూలీల పరస్పర ఘర్షణ : పోలీసులకు సిబ్బంది ఫిర్యాదు

**చెన్నేకొత్తపల్లి:** మండలంలోని నాగసముద్రం గ్రామంలో బుధవారం ఉపాధిహామీ పథకం సిబ్బందిపై కొందరు కూలీలు దురుసుగా ప్రవర్తించారు. అంతేకాకుండా అక్కడున్న రెండువర్గాల కూలీలు పరస్పర దాడులకు దిగడంతో ఒకరు గాయపడ్డారు. తమపై కొందరు కూలీలు దురుసుగా ప్రవర్తించారని ఏపీఓ వరప్రసాద్ పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఉపాధిహామీ కూలీ సొమ్ము ఖాతాల్లో జమ కానివారి వివరాలు సేకరించడానికి ఏపీఓతో పాటు టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు అక్కడికి వెళ్లి ఆరా తీస్తున్నారు. అయితే కొందరు కూలీలు వారి వద్దకు చేరుకుని తమకు కూలీ డబ్బు ఎందుకు జమ కాలేదంటూ టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజుపై దురుసుగా ప్రవర్తించారు. వారిని వారించేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంలో అక్కడ గ్రామానికి చెందిన కొందరు ఒకరిపైఒకరు రాళ్లు రువ్వుకోగా, ఓ వ్యక్తి తలకు గాయాలయ్యాయి. తమపై గ్రామానికి చెందిన ప్రతాప్, రామాంజనేయులు, లింగమయ్య, ఓబిలేశు తదితరులు దురుసుగా ప్రవర్తించారని, వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఉపాధి సిబ్బంది ఫిర్యాదు చేశారు.

**వైసీపీ నాయకుల దాడి అమానుషం : టీడీపీ**

ఉపాధిహామీ పథకంలో భాగంగా కూలీల ఖాతాలకు ఆధార్‌ను అనుసంధానం చేయడానికి గ్రామంలోకి వచ్చిన ఉపాధిహామీ సిబ్బందిపై కొందరు వైసీపీ నాయకులు దాడి చేయడం అమానుష చర్య అని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నాగసముద్రం గ్రామంలో ఉపాధి సిబ్బందిపై వైసీపీ నాయకులు దాడి చేశారని నాయకులు తెలిపారు. సీకే పల్లిలో మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు, ఎంపీపీ అంకే అమరేంద్ర, టీడీపీ మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చందమూరు విజయ్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దాడిని ఖండించారు. ఏదైనా సమస్య ఉంటే కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలే కానీ, దాడులు చేయడం ఎంతవరకు సబబని, ఇది పునరావృతమైతే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు గేటు ఆంజనేయులు, రాజు, ముత్యాలు, లడ్డు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపికకు సర్వే

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** ఎన్టీఆర్ గ్రామీణ ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన్ 2017-18 లబ్దిదారుల ఎంపికపై అనంతపురం రూరల్ మండలం అధికారులు సర్వే చేపట్టారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కురుగుంటలో ఎంపీడీఓ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఎంతో మంది గృహాలకు దరఖాస్తు చేసుకున్నారు. ఎంత మందికి సొంత ఇళ్లు ఉన్నాయి, లేని వారి వివరాలను ఎంపీడీఓ ఓబులమ్మ, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ, సర్పంచ్ లక్ష్మిదేవి, సేకరించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగేంద్ర, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.


గ్రామ సభల్లో అర్జీలు పరిశీలిస్తున్న ఎంపీడీఓ, తదితరులు

## ముస్తాబవుతున్న గణనాథులు

**పరిగి :** వినాయక చవితి అంటేనే యువతకు ఎక్కడాలేని ఉత్సాహం. చవితికి పల్లె, పట్నం తేడా లేకుండా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తారు. కోలాహలంగా పూజలతో హోరెత్తిస్తారు. మూడు అడుగుల నుంచి 30 అడుగుల వరకు గణపతి విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటారు. చవితికి నెలరోజుల ముందే విగ్రహాలను బుక్ చేసుకుంటుంటారు. అవసరానికి తగ్గట్టు విగ్రహాలను తయారు చేయడానికి తయారీదారులు సంవత్సరమంతా కష్టపడతారు. పరిగి, అగ్రంపల్లి, హిందూపురంలో వివిధ రూపాలలో విగ్రహాలు తయారు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

## 4న టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నీ

**హిందూపురం అర్బన్ :** స్థానిక ఎంజీఎం హైస్కూల్ గ్రౌండ్‌లో ఆగస్టు 4 నుంచి 9 వరకు ఎన్‌బీకే టెన్నీస్‌బాల్ క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్టు ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగాధర్ తెలిపారు. మొదటి బహుమతి రూ.10వేలు, రెండో బహుమతి రూ.5వేలుగా నిర్ణయించారు. ఆ సక్తి ఉన్న క్రీడాకారులు ఈనెల 31లోపు జట్ల పేర్లు నమోదు చేసు కోవాలన్నారు. వివరాలకు 9966925715సెల్‌కు సంప్రదించాలన్నారు.

## గుడ్డం సన్నిధిలో వరుణ యాగం

**హిందూపురం అర్బన్:** సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని సంకల్పించి స్థానికంగా ఆదివారం వరుణయాగం తలపెట్టారు. వేద పండితులు గోవిందశర్మ, సోమ శేఖర్ బృందం మంత్రోచ్చారణలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాలతో శాస్త్రోతంగా హోమాలు, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక గుడ్డం రంగనాథస్వామి ఆలయంలో శని, ఆదివారం రెండు రోజుల పాటు హోమాలు చేపట్టారు. ఆదివారం కలశార్చనలు, మహా న్యాస, రుద్రహోమాలు, కాశీ విశ్వేశ్వరుడికి విభూతితో రుద్రకమార్చన, శివ సహస్రనామాలు, విరాటపర్వ పారాయణం చేశారు. సాయంత్రం మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠాపన, గణపతిహోమం, నవగ్రహ హోమాలు, మృత్యుంజయ హోమాలు, రుద్రస్వాహాకార హోమాలు, వరుణ పర్జన్య, ఋష్యశృంగ హోమాలు, పురుషసూక్తం, శ్రీసూక్తపూర్వక లక్ష్మీనారాయణ హోమాలు, శాంతిహోమము, పూర్ణాహుతి చేశారు. పూజల్లో ఆలయకమిటీ సభ్యులు శ్రీలేఖ, కదిరప్ప, డీఈ రమేష్ భక్తులు శివలింగానికి అభిషేకాలు చేశారు.

## క్రాప్ బుకింగ్ తప్పనిసరి : ఏఓ

**రాప్తాడు:** మెట్ట పొలాల్లో రైతులు సాగుచేసిన వేరుశనగ కంది తదితర పంటలను తప్పనిసరిగా క్రాప్ బుకింగ్ చేయించాలని మండల వ్యవసాయాధికారి అరుణ్ కుమార్ తెలిపారు. వ్యవసాయశాఖ వెలుగు సిబ్బంది ప్రస్తుతం అన్ని గ్రామాల్లో క్రాప్ బుకింగ్ చేస్తున్నారు. రైతులందరూ తప్పనిసరిగా పొలాల సర్వే నెంబర్‌ను వ్యవసాయ శాఖ సిబ్బందికి తెలిపి పంటను క్రాప్ బుకింగ్ చేయించాలన్నారు.

## ఏపీ డెయిరీ ఇన్‌చార్జ్ డీడీగా శ్రీనివాసులు

**రాప్తాడు:** ప్రభుత్వ డెయిరీ ఇన్‌చార్జ్ డీడీగా ఎం శ్రీనివాసులును నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఎం శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న డీడీ వై శ్రీనివాసులు దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ప్రభుత్వ డెయిరీ ప్రధాన శాఖ ఎండీ కె మురళి ఇన్‌చార్జ్ డీడీగా ఎం శ్రీనివాసులను నియమించినట్లు తెలిపారు. డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తానని ఎం శ్రీనివాసులు తెలిపారు.

## పల్లెల్లో పారిశుధ్య కార్యక్రమాలు

**కనగానపల్లి:** మండల కేంద్రంతో పాటు తగరకుంట గ్రామంలో బుధవారం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో అపరిశుభ్రత ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈఓఆర్డీ మమతాదేవి, సర్పంచ్ జగదీశ్‌గౌడ్, కార్యదర్శి కీర్తన పనులను పర్యవేక్షించారు. అపరిశుభ్రత వల్ల దోమలు పెరుగుతున్నాయని, దీంతో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యకరం

**కనగానపల్లి:** బిడ్డకు తల్లిపాలు తాగించడం వల్ల వారు ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి నారాయణస్వామినాయక్ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మామిళ్లపల్లి సబ్‌సెంటర్‌లో తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. డబ్బాపాలు తాపరాదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భార్గవి, సూపర్‌వైజర్ విజయలక్ష్మి, ఏఎన్‌ఎం వాణి, అనిత, ఆశావర్కర్లు మహేశ్వరి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు హెల్త్ కార్డుల పంపిణీ

**ఆత్మకూరు:** మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వికలాంగులకు హెల్త్ కార్డులను ఆ సంఘం నాయకులు గంగన్న అందజేశారు. వికలాంగులు ఆరోగ్య వంతంగా ఉండాలని వారికి అనారోగ్య పరిస్థితుల్లో ప్రభుత్వం కల్పించే వైద్యం అందించాలనే లక్ష్యంతో హెల్త్‌కార్డులు అందజేస్తున్నట్టు తెలిపారు. మండలంలో వికలాంగులు అందరికి హెల్త్‌కార్డులు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. పింఛన్‌తో పాటు హెల్త్‌కార్డులు అందజేయడం ఎంతో సంతోషమని తెలిపారు.

## విద్యార్థులకు బాక్సులు, పలకల పంపిణీ

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** అనంతపురం రూరల్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు స్వరూపరాణి విక్టోరియా టిఫిన్ బాక్సులు, మరో ఉపాధ్యాయుడు పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ఎంపీడీఓ ఓబులమ్మ, ఈఓఆర్డీ లక్ష్మీనరసింహ హాజరై బాక్సులను, పలకలను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ సామగ్రి తీసుకెళ్లిన వ్యక్తిపై చర్యలు తీసుకోండి

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** విద్యుత్ సామగ్రి తీసుకెళ్లిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి ఎన్‌ఆర్ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఈ మేరకు కాలనీకి చెందిన లింగమయ్య, రవికుమార్, సర్దానప్ప బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కాలనీలో 500 కుటుంబాలున్నాయన్నారు. ప్రభుత్వం నాలుగు బోర్లు వేయగా, మోటార్ ఇతర వాటిని బిగించి నీటిని వదులుతున్నారన్నారు. అయితే హజరత్ అనే వ్యక్తి సర్పంచ్‌కు తెలియకుండా విద్యుత్ సామగ్రి స్టార్టర్ పెట్టె తీసుకెళ్లి బోరుకు బిగించారన్నారు. దీని వలన తమకు తీవ్రంగా ఇబ్బందిగా మారిందన్నారు. నీరు లేక కాలనీ వాసులు ఇబ్బంది పడుతున్నారన్నారు.

## కెనరా బ్యాంక్ మేనేజర్‌గా పామిలేటయ్య


పామిలేటయ్య

**రాప్తాడు:** రాప్తాడు కెనరా బ్యాంక్ మేనేజర్‌గా పామిలేటయ్య బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో రాప్తాడులో పనిచేస్తున్న బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో గొందిరెడ్డిపల్లిల బ్యాంక్ మేనేజర్‌గా పనిచేస్తున్న పామిలేటయ్యను రాప్తాడుకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా పామిలేటయ్య మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉంటూ సకాలంలో బ్యాంక్ సేవలు అందిస్తామన్నారు.

## సీపీఎం మహాసభను జయప్రదం చేయండి

**కనగానపల్లి:** అనంతపురంలో ఈనెల 10 నుంచి మూడురోజుల పాటు సీపీఎం రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని రాప్తాడు డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, కదిరప్ప బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనంతపురం నగరపాలక కార్యాలయం ఎదుట మూడురోజుల పాటు సమావేశాలు జరుగుతాయని, రాష్ట్ర నాయకులు హాజరవుతారన్నారు. కావున సీపీఎం నాయకులు, అనుబంధ సంస్థ ప్రతినిధులు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు.

## జడ్పీహెచ్ఎస్‌కు 12 మంది కొత్త ఉపాధ్యాయులు

**ఆత్మకూరు:** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌కు బుధవారం 12 మంది కొత్త ఉపాధ్యాయులు బాధ్యతలు స్వీకరించారు. పాఠశాల నుంచి 8 మంది టీచర్లు బదిలీపై వెళ్లడంతో వారికి బదులుగా జిల్లా విద్యాశాఖ కౌన్సెలింగ్ ద్వారా 12 మంది రావడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు కొరత ఉండదని తెలిపా రు. కొత్తగా ప్రధానోపాధ్యాయులుగా రాఘవయ్య రానున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ పనిచేసిన నరసింహులు బదిలీపై వెళ్లనున్నట్లు తెలిపారు. పాఠశాలలో 770 మంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీష్ మీడియాల్లో విద్యార్థులు విద్యనభ్యసిసున్నారు.

## గ్రామాల్లో మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ టీకాలు

**ఆత్మకూరు:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బుధవారం రుబెల్లా వ్యాక్సిన్ టీకాలు వేయించినట్లు వైద్యాధికారి పంకజాక్షి తెలిపారు. టీకా తప్పనిసరిగా వేయించాలని దీంతో అంటు వ్యాధులు రాకుండా చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సుగల పిల్లలకు బాల బాలికలకు ఈటీకా వేయించినట్లు తెలిపారు. గ్రామాల్లో పాఠశాలలు, అంగన్‌వాడీ వైద్య సిబ్బంది తదితర ప్రాంతాల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు.

## తలుపూరు గ్రామ పంచాయతీలో కొత్త పింఛన్లు పంపిణీ

**ఆత్మకూరు:** మండల పరిధిలోని తలుపూరు గ్రామంలో బుధవారం 15 మందికి కొత్తపింఛన్లు అందజేయడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మిగిలిన వారికి త్వరలో అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశ్వర్థరెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ వేగవంతం చేయండి : ఎంపీడీఓ

**రాప్తాడు:** ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసులు తెలిపారు. మండలంలో మొత్తం 4 వేలకు పైగా పింఛన్ లబ్దిదారులున్నారన్నారు. 5వ తేదీలోపు పింఛన్లు పంపిణీ పూర్తి చేయాలని పంపిణీలో సాంకేతిక సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పింఛన్ లబ్దిదారులు, పంచాయతీ కార్యాలయాల వద్దకు పింఛన్ తీసుకురావాలన్నారు.

## నేడు ఆరు గ్రామాల్లో గ్రామ సభలు

**అనంతపురం సప్తగిరిసర్కిల్:** రూరల్ మండలం పరిధిలోని ఆరు గ్రామాల్లో గురువారం గ్రామ సభలు జరుగనున్నాయి. ఎంపీడీఓ బృందం అక్కంపల్లి, కామారుపల్లి, చిన్నంపల్లి, తహసీల్దార్ బృందం రుద్రంపేట, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బృందం కాట్సేకాలువ, కక్కలపల్లిలో గ్రామ సభలు నిర్వహించనున్నారు. ఆ గ్రామాల్లోని ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు.

## పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి

**గార్లదిన్నె:** మండలంలో 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ గణపతి రావ్ వైద్య సిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కల్లూరు ఆర్ఎస్ సబ్‌సెంటర్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంపై ఆరా తీశారు. మండలంలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఎంత మందికి వ్యాక్సిన్ వేశారని వైద్యాధికారిని, సిబ్బందిని ప్రశ్నించారు. డీఎంహెచ్‌ఓ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 2554 మంది పిల్లలుండగా ఇప్పటి వరకూ 2354 మందికి వ్యాక్సిన్ వేసి 91 శాతం నమోదు చేశారన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి అన్వర్‌బాషా, సీహచ్‌ఓ నాగరాజు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో వెలకట్టలేనిది విద్య : విప్

**గార్లదిన్నె:** సమాజంలో విద్య విలువ కట్టలేనిదని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ యామినీబాల పేర్కొన్నారు. స్థానిక ఆదర్శపాఠశాలలో చదువుతున్న బాలికలకు ఆర్ఎంఎస్ఏ కింద రూ.128.81 లక్షల నిధులతో నిర్మించిన బాలికల సంక్షేమ వసతి గృహన్ని బుధవారం విప్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో ఆర్థిక సంక్షోభంలో ఆంధ్రప్రదేశ్‌ను సంక్షేమ దిశగా తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఆదర్శ పాఠశాలల్లో అధునాతన సాంతికేతిక విద్యాబోధన అందిస్తూ నిరుపేద విద్యార్థులకు విద్య అందిస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయులు వెచ్చించి వసతి గృహాలను నిర్మిస్తున్నామన్నారు. బాలికలకు ఉన్నత చదువులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అందులో బాగంగానే ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న బాలికలకు బడికొస్తాం అనే కార్యక్రమం కింద సైకిళ్లు పంపిణీ చేశామన్నారు. మహిళలకు ప్రభుత్వం ఎంతో ప్రధాన్యం కల్పిస్తోందన్నారు. అనంతరం ఆదర్శ పాఠశాలలో ల్యాబ్‌కు 40 కంపూటర్లు అందచేశారు.

**ముంటిమడుగు సేవలు అభినందనీయం :** టీడీపీ జిల్లా నాయకుడు ముంటిమడుగు కేశవరెడ్డి సేవలు అభినందనీయమని ప్రభుత్వ విప్ యామినీబాల తెలిపారు. ఆదర్శపాఠశాలలో 6వ తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు కేశవరెడ్డి సొంతడబ్బుతో యూనిఫాంను అందచేశారు. విప్ మాట్లాడుతూ ముంటిమడుగు సోదరులైన కేశవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మండలంలో పేదలకు నిత్యం అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌నాయుడు, కన్వీనర్ జయరాం, గేటుక్రిష్ణారెడ్డి, గుత్తాబాలక్రిష్ణ, మాజీ జడ్పీటీసీ గుర్రం ఆదినారాయణ, వడ్డేవన్నూర్, పాండు, రామచంద్రారెడ్డి, వెంట్రామిరెడ్డి, పుల్లన్న, సుంకన్న, కిష్టయ్య, కొర్రపాటి చండ్రాయుడు, డీలర్ వెంకటరాముడు, తిరుమలేశు, గాండ్ల మహేష్, సురేష్‌శెట్టి, శ్రీరాములు, తహసీల్దార్ గోపాల్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్, ప్రిన్సిపాల్ పద్మజ, ఈఓఆర్డీ వేణుగోపాల్‌రెడ్డి, ఎస్ఓ నాగవేణి పాల్గొన్నారు.





గార్లదిన్నెలో ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను ప్రారంభిస్తున్న విప్, పండమేరు వంకను పరిశీలిస్తున్న దృశ్యం

### హెచ్చెల్సీ నీరు విడుదల చేయాలి

**బుక్కరాయసముద్రం :** జిల్లాలో అతి పెద్ద చెరువులలో ఒకటి అనంతపురం చెరువు. ఈ చెరువుకి హంద్రీనీవా నీరు విడుదల చేయడానికి విప్‌యామినీబాల, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పండమేరు వంక, చెరువును పరిశీలించారు. బుధవారం అనంతపురం చిక్కావడియార్ చెరువుకు హంద్రీనీవా నీరును ఈఏడాది విడుదల చేయడానికి క్షేత్రస్థాయిలో ఏమైన ఇబ్బందులున్నాయా? నీరు రావడానికి అభివృద్ధి పనులు చేయాలనే అనే అంశంపై క్షుణ్ణంగా చెరువును పరిశీలించారు. విప్‌తో పాటు ఇరిగేషన్ ఈఈ శాంతిస్వరూప్, డీఈ డీఎల్‌నరసింహతో పాటు సర్పంచ్ సాకే రమాదేవి పరిశీలించారు. అనంతపురం, శింగనమల నియోజకవర్గాలో తాగునీటి సమస్య పరిష్కారం కావాలంటే తప్పనిసరిగా హంద్రీనీవా ద్వారా చెరువుకు నీటిని విడుదల చేయాలన్నారు. చెరువుకు హంద్రీనీవా కాలువ కనగానపల్లి మండలం నెమలివరం, బద్దలాపురం గ్రామాల వద్దనున్న 275 కి.మీ కాలువ వద్ద నుంచి నీరు విడుదల చేయాల్సి ఉంటుందని ఈఈ సూచించారు. పండమేరు వంకలో చేయాల్సిన అభివృద్ధి పనులకు వెంటనే నివేదికలు తయారు చేయాలని విప్ ఆదేశించారు. కార్యక్రమంలో జేఈ జనార్దన్, టీడీపీ నాయకులు ఎస్ నారాయణస్వామి, పొడరాళ్ల రవీంద్రా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## నేడు ఎన్టీర్ గ్రామీణ గృహనిర్మాణంపై గ్రామ సభలు

**గార్లదిన్నె:** ఇళ్లులేని పేదలకు ఎన్టీఆర్ పక్కా గృహలు మంజురు చేసేందుకు 3 నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహిస్తునట్లు ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లులేని పేదలకు ఎన్టీఆర్ గృహలు మంజురు చేసేందుకు గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని గుర్తిస్తామన్నారు. మండల స్థాయి అధికారులు మూడు టీంలుగా గ్రామ సభలు నిర్వహిస్తామన్నారు. 3న ఇల్లూరు, పెనకచెర్ల, కోటంక, 4 కల్లూరు, కృష్ణాపురం, ఎంపీఆర్‌డ్యాం, 5న గార్లదిన్నె, కేశవాపురం, కొప్పలకొండ, 7న ముంటిమడుగు, మర్తాడు, కమలాపురం, 8న ముకుందాపురం, యర్రగుంట్ల, తిమ్మంపేట, 9న సిరివరం, కనుంపల్లి, బూదేడు గ్రామాల్లో గ్రామ సభలు ఉంటాయన్నారు.

**శింగనమలలో :** మండలంలోని ఆరు పంచాయతీల్లో ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ లబ్ధిదారుల ఎంపికపై గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ జయరాములు తెలిపారు. మండలంలోని చక్రాయపేట, శింగనమల, ఆకులేడు, మరో మూడు పంచాయతీల్లో తహసీల్దార్ నాగేంద్ర, ఎంఈఓ సాంబశివారెడ్డి గ్రామసభలు ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ప్రజా సాధికార సర్వే ద్వారా ఇళ్లులేని వారి జాబితా గుర్తించి అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శ్రీనివాసులు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

**నార్పలలో :** మండ లంలో గురువారం నుంచి ఎన్టీఆర్ గృహాలకు లబ్ధిదారుల ఎంపికకోసం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు బుధవారం తహసీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ 3న నాయనపల్లి, బండ్లపలి, గూగూడు, 4న వెంకటాంపల్లి, సిద్దరాచర్ల, రంగాపురం, 5న గడ్డంనాగేపల్లి, పప్పూరు, దిగుమర్రి, 7న నడిమిదొడ్డిపల్లి, సోదనపల్లి, కేశేపల్లి, గంగనపల్లి గ్రామాల్లో సదస్సులు ఉంటాయన్నారు.

**పుట్లూరులో :** మండలంలో గురువారం నుంచి ప్రజాసాధికారిక సర్వే గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ నెహమ్య తెలిపారు. సొంతిల్లు లేనివారు ఈ గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. గురువారం ఏ కొండాపురం, అరకటవేముల, కాందికాపుల, గాండ్లపాడు గ్రామాల్లో గ్రామసభలు ఉంటాయన్నారు.

## పింఛన్లు అందక వృద్ధుల పాట్లు



పింఛన్ల కోసం వేచివున్న వృద్ధులు

**శింగనమల:** మండల వ్యాప్తంగా పింఛన్ల పంపిణీలో సాంకేతిక సమస్య తలెత్తడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. 18 పంచాయతీల్లో 4556 పింఛన్లు ఉండగా మొదటి రోజు సర్వర్ సమస్యతో 200 కూడా పంపిణీ చేయలేని పరిస్థితి, రెండో రోజు కొన్ని పంచాయతీల్లో మధ్యాహ్నం వరకు ఒక్కరికి కూడా ఇవ్వలేదు. సర్వర్ సమస్య రావడంతో 15 నమిషాలకు ఒక సారి పనిచేయలేదని లబ్ధిదారులు వాపోతున్నారు. దీని కోసం పంపిణీ కేంద్రం వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందని అంటున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత : డీఎస్పీ



ప్రమాదాలపై సర్వేచేస్తున్న డీఎస్పీ మల్లికార్జున వర్మ

**బుక్కరాయసముద్రం :** రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని అనంతపురం డీఎస్పీ మల్లిఖార్జున వర్మ తెలిపారు. బుధవారం అనంతపురం-తాడిపత్రి డేంజర్ రహదారిని ఆయన పరిశీలించారు. డీఎస్పీ నేతృత్వంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల పొదలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు ఈ ప్రాంతాలలో ఎక్కువగా జరుగుతున్నాయని, వాటిని నివారించేందుకు రోడ్డు మార్పులతో పాటు ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరుస్తామన్నారు. మలుపులు ఉన్న చోట రెడియం స్టికర్స్‌ను పెడుతున్నట్లు తెలిపారు. వాహనాలను ఓవర్‌టేక్ చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ పాల్గొన్నారు.

### బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడికి సన్మానం

**పుట్లూరు :** మండలంలోని తక్కళపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంబగిరి బదిలీ కావడంతో బుధవారం ఉపాధ్యాయబృందం ఆయన్ను సన్మానించింది. ఆయనకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానం చేశారు. విధినిర్వహణలో ఆయన చేసిన సేవలను కొనియాడారు.

### సబ్‌మేనేజర్‌గా పుల్లయ్య

**యల్లనూరు :** స్థానిక ఆంధ్రాబ్యాంకు సబ్‌మేనేజర్‌గా పుల్లయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకినాడ సబ్‌మేనేజర్‌గా పనిచేస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. గతంలో సబ్‌మేనేజర్‌గా పనిచేసిన భాస్కర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపట్టారు. ఆయనను ఖాతాదారులకు మేనేజర్ నాగేశ్వరరావు పరిచయం చేశారు.

## జ్వరాల నివారణకు ప్రజలు సహకరించాలి : డీఎంహెచ్ఓ

**యల్లనూరు :** గ్రామంలో విస్తరిస్తున్న జ్వరాలను అదుపు చేయడానికి ప్రజల సహకారం తప్పనిసరి అని డీఎంఅండ్‌హెచ్‌ఓ వెంకటరమణ తెలిపారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన తనిఖీచేసి వివిధ వార్డుల్లో పర్యటించారు. కాలనీవాసులతో ఆయన జ్వరాల గురించి విచారించారు. జ్వరాలు ప్రబలినవారి ఇళ్ల వద్దకు వెళ్లి పరిసరాలను పరిశీలించారు. పాతపేటలో పెద్దక్క ఇంటిలో తొట్టిలో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి అందులో లార్వాలుండడం గుర్తించారు. ఇలా తొట్లలో ఎక్కువరోజులు నీరు నిల్వఉంటే లార్వాలు ఏర్పడి దోమలుగా వ్యాప్తి చెందుతాయన్నారు. అనంతరం తేరు సమీపంలోని ట్యాంకు వద్ద కాలువలో నిలిచిపోయిన మురుగును పరిశీలించారు. మరుగునీరు బయటకు వెళ్లడానికి అవకాశం లేదని, పక్క పొలంలో కాలువ తవ్వడానికి రైతు నిరాకరిస్తున్నాడని ఈఓఆర్‌డీ శివాజీరెడ్డి తెలిపారు. పంచాయతీ యాక్టును పరిశీలించి వెంటనే ప్రజాప్రయోజనాల దృష్ట్యా కాలువ తవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్కడే ఉన్న పైపులైను లీకేజీలను చూసి ఇలాంటివి ఎక్కువగా ఉండడం వల్లనే జ్వరాలు అధికమవుతున్నాయన్నారు.

**డాక్టర్‌పై ఫిర్యాదు :** స్థానిక ఆస్పత్రిలో వైద్యం సరిగా అందడంలేదని పాతపేటకు చెందిన మున్నా డీఎంఅండ్‌హెచ్‌ఓకు ఫిర్యాదుచేశాడు. రోగి చెయ్యి పట్టుకోకుండానే వైద్యం చేస్తాడని, బీపీ, జ్వరం ఎంత ఉండేది కూడా పరీక్షించరని తెలిపాడు. అక్కడే ఉన్న డాక్టర్‌ను పిలిపించి ఇలా ఎందుకు చేస్తారు, పేషెంట్ ఎలాంటి కండీషన్‌లో ఉన్నా మనవరకు చికిత్స చేయించి పంపించాలి కదా అన్నారు. ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు అందుబాటులో లేకపోవడంతో అసలు వీరు పనిచేస్తున్నారా లేదా, జ్వరాలు గ్రామంలో ఇంత సీరియస్‌గా ఉంటే సిబ్బందిని ఎక్కడికీ వెళ్లకూడదని ఆదేశించాం కదా, ఎందుకు వెళ్లారంటూ ప్రశ్నించారు. ఏఎన్‌యం ఎక్కడున్నదీ వెంటనే నాకు తెలియాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. ఈయన వెంట జిల్లా అధికారులు పురుషోత్తం, మరికొందరు అధికారులున్నారు.





ప్రజలకు సూచనలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ, పరిసరాలను పరిశీలిస్తున్న దృశ్యం

## సమయపాలన పాటించని అధికారులు!





అధికారులేక ఖాళీగా ఉన్న కుర్చీ, చెట్ల కింద సేదతీరుతున్న ప్రజలు

**శింగనమల:** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు సమయానికి రాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం ఉదయం 11 గంటలైనా తహసీల్దార్ కార్యాలయంలో ఒక్క అధికారి కూడా రాలేదు. సమస్యలపై వచ్చిన రైతులు, ప్రజాప్రతినిధులు చెట్ల కింద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. ఉదయం 10:30 గంటలకు ఇద్దరు అటెండర్లు రాగా 11 గంటలకు టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్ మాత్రమే వచ్చారు. మిగిలిన సిబ్బంది మధ్యాహ్నం కార్యాలయానికి చేరుకున్నారు. అధికారుల కోసం మధ్యాహ్నం వరకు చూసి రైతులు, ప్రజలు తిరిగి గ్రామాలకు వెళ్లారు.

## 9 నుంచి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు

**యల్లనూరు :** మండలంలోని కల్లూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు 9వ తేదీ నుంచి మూడురోజుల పాటు నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. 9, 10 తేదీల్లో వివిధ పూజాకార్యక్రమాలు, 10న విగ్రహప్రతిష్ఠ, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## నలుగురి బైండోవర్

**నార్పల:** మండలంలో మట్కా నిర్వహిస్తున్న నలుగురు బీటర్లను బుధవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ రాంప్రసాద్ తెలిపారు. వారిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచామన్నారు. మరికొందరు బీటర్లను త్వరలోనే బైండోవర్ చేస్తామన్నారు.

## నేడు యువతీయువకులకు అనంతలో పోటీలు

**నార్పల:** మండలంలోని యువతీ యువకులకు గురువారం అనంతపురంలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఈఓఆర్డీ సాల్మన్ బుధవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ సంగీతం, కర్ణాటక, హిందుస్థానీ సంగీతం, కూచిపూడి, భరత నాట్యం, కథక్, మణిపురి, ఒడిస్సీ, హార్మోన్, గిటార్ తదితర వాటిలో పోటీలు ఉంటాయన్నారు. యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి జిల్లాస్థాయిలో నిర్వహిస్తామన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**తాడిపత్రిటౌన్ :** కుట్టుమిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్ కోరారు. పట్టణంలోని అశోక్‌పిల్లర్ సమీపంలో ఉన్న రోటరీక్లబ్ కార్యాలయంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణా కార్యక్రమం ప్రారంభమైంది. ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయంఉపాధి పొంది తద్వారా ఆర్థికాభివృద్ధి సాధించే ప్రయత్నంలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టుమిషన్ శిక్షణను ఇస్తున్నామన్నారు. శిక్షణకు మహిళలు, యువతులు క్రమం తప్పకుండా హాజరై వృత్తిలో నైపుణ్యం సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సభ్యులు మద్దిలేటయ్య, మాజీ అధ్యక్షుడు సంజన్న పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాల ప్రగతిపై ఆరా



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి

**యాడికి :** మండలకేంద్రంలోని మండల పరిషత్ సమావేశపు హాలులో మండలంలో జరిగిన ప్రభుత్వ అభివృద్ధి పథకాల ప్రగతిపై మండల ప్రత్యేకాధికారి జగన్నాథశెట్టి బుధవారం మండల అధికారులతో చర్చించారు. మండలంలో ఎన్ని ప్రభుత్వ గృహాలు మంజూరయ్యాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి అని స్థానిక హౌసింగ్ అధికారులను ఆరాతీశారు. అలాగే మండలంలో తాగునీరు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులపై చర్చించారు. సమావేశంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగమ్మ, వెలుగు ఏపీయం హేమలత, ఉపాధి హామీ ఏపీఓ మద్దిలేటి పాల్గొన్నారు.

## విద్యార్థులకు పఠనా సామగ్రి పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దాతలు

**పెద్దవడుగూరు :** మండలంలోని కిష్టిపాడు ప్రభుత్వ మెయిన్ పాఠశాలలో విద్యార్థులకు వివేకానందరెడ్డి, హేమలత దంపతులు తమ కుమారుడు గౌతమ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పలకలు, పెన్సిళ్లు, పెన్నులు, పుస్తకాలు, డిక్షనరీలను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన విగ్రహం

**పెద్దవడుగూరు :** మండలంలోని అప్పేచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన షిరిడిసాయి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. హోమం, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలు అందచేసి అన్నదానం చేశారు.

## బోర్డుపై కొత్త సమాచారం ఏర్పాటు

**తాడిపత్రిరూరల్ :** ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో సమాచార బోర్డుపై పాత సమాచారమే ఉంచిన వైనంపై 'మారని సమాచార హక్కు చట్టం బోర్డు' అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సమాచార బోర్డుపై ఉన్న పాత సమాచారం స్థానంలో కొత్త సమాచారాన్ని ఏర్పాటుచేశారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



సమాచారాన్ని అతికించిన దృశ్యం

# స్థానికులకు ఉద్యోగాలివ్వాలి



ప్రజాభిప్రాయ సేకరణలో స్థానికులు

సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాదరావు, చిత్రంలో జేసీ రమామణి

**యాడికి :** మండలంలోని బోయరెడ్డిపల్లి గ్రామం వద్దనున్న పెన్నాసిమెంటు ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగాలివ్వాలని పలు గ్రామాలకు చెందిన యువకులు కోరారు. బుధవారం పెన్నా సిమెంటు యాజమాన్యం వారు రెండో యూనిట్‌ను నిర్మించేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ రమామణి, పర్యావరణ ఇంజనీర్ ప్రసాద్‌రావు హాజరుకాగా వారి అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. బోయరెడ్డిపల్లి, నిట్టూరు, చింతలాయపల్లి తదితర గ్రామాలకు చెందిన యువకులు తమకు సమీపంలో ఫ్యాక్టరీ ఉన్నా ఉద్యోగాలు ఇవ్వడంలేదన్నారు. గ్రామాలకు తాగునీటిని కల్పించాలన్నారు. దీనికి ఫ్యాక్టరీ యాజమాన్యం స్పందిస్తూ అర్హులైన వారికి ఉద్యోగాలిస్తామని హామీ ఇచ్చారు. తాగునీటి కోసం బోర్లు వేసినా నీరు పడలేదని పేర్కొన్నారు. అంతకుముందు ఫ్యాక్టరీ స్థాపించినప్పటి నుంచి చుట్టుపక్కల గ్రామాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వినిపించారు. పెన్నా ఫ్యాక్టరీలో సమీప గ్రామాల విద్యార్థులకు స్కూల్‌ను ఏర్పాటుచేసి విద్యను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ యల్లమ్మ, పెన్నాసిమెంటు ఫ్యాక్టరీ టెక్నికల్ డైరెక్టర్ లక్ష్మీకాంతం, చీఫ్ జనరల్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ భీమేశ్వరరెడ్డి, స్థానిక గ్రామపెద్దలు శివరామిరెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ కత్తిశ్రీనివాసులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సెంటర్ల విలీనాన్ని ఆపాలి

**తాడిపత్రిరూరల్ :** రాష్ట్రప్రభుత్వం మూడు అంగన్‌వాడీ సెంటర్లను కలిపి ఒకేచోట నిర్వహించాలనే విధానాన్ని చేపట్టిందని, వీటిని వెంటనే నిలిపివేయాల'ని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసీడీఎస్ ద్వారానే అంగన్‌వాడీ సెంటర్లను నిర్వహించాలన్నారు. అలాగే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలు సెంటర్ పరిధిలోనే నిర్వహించాలన్నారు. సెంటర్లు క్లబ్ చేయడం వల్ల 1 కి.మీ దూరం నుంచి సెంటర్‌కు రావడానికి పిల్లలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, తల్లిదండ్రులు పంపడానికి ఇష్టపడడంలేదని వారు తెలిపారు. పిల్లలు లేకుండా ఎలా విలీనం చేస్తారని ప్రశ్నించారు. అలాగే అన్న అమృతహస్తంకు గర్భవతులు, బాలింతలు కూడా దాదాపు కిలోమీటర్ దూరం నడిచి రావడానికి ఇష్టపడడంలేదన్నారు. వీటితో పాటు వర్కర్లకు ఇతర పనులు అప్పగించి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులుకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఈరేష్, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేయండి : బీజేపీ

**తాడిపత్రిటౌన్ :** రద్దీగా ఉన్న రహదారులపై స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేసి ప్రమాదాలను నివారించాలని బీజేపీ నాయకులు ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ మహాలింగప్పకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ కడప రోడ్డులోని ఐశ్వర్య విల్లాస్ నుంచి అనంతపురం ఫోర్‌వే వరకు క్రాసింగ్స్‌లో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేయాలన్నారు. పెద్దపప్పూరు రోడ్డులోని ఆదర్శ పాఠశాల వద్ద స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటుచేసి పిల్లలు ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. అలాగే పట్టణంలోని సీబీ రోడ్డుపై పలు చోట్ల చీలికలు ఏర్పడి ప్రమాదాలకు కారణమవుతోందని, మరమ్మతులు చేపట్టాలన్నారు. దీనికి స్పందించిన ఈఈ సీబీ రోడ్డు విషయంలో నేషనల్ హైవే అథారిటీ వారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీఇచ్చారు. వినతిపత్రం ఇచ్చినవారిలో బీజేపీ పట్టణాధ్యక్షుడు ఆంజనేయులు, కిసాన్‌మోర్చా జిల్లాప్రధాన కార్యదర్శి శివారెడ్డి, మజ్దూర్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చవ్వా రంగనాథరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు నాగార్జున, మజ్దూర్ మోర్చా పట్టణాధ్యక్షుడు నాగేంద్రబాబు, పట్టణ ఉపాధ్యక్షుడు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.



ఆర్‌అండ్‌బీ డీఈఈకి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

## లోకల్ గైడ్

localguide



### తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.50, టమోట-60, ఉల్లిగడ్డలు-20, ఉర్లగడ్డలు-20, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-40, మొటిక్కాయలు- 25, బెండకాయలు-25, బీరకాయలు-30, కాకరకాయలు-40, క్యారెట్-50, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-25, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.40.

### తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : మాయామాల్ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : డీజే (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: బాహుబలి-2 (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558-223078), సాయితేజ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: దండుపాళ్యం-2

**యాడికి:** లక్ష్మీప్రియ: నిన్నుకోరి (సెల్‌ఫోన్: 90592 90284)

### మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

### గ్యాస్ సమాచారం

**అందుబాటులో ఉన్న సిలిండర్లు**
**ఇండియన్ : 340 హెచ్‌పీ గ్యాస్ : 330**

### ఎమ్మెల్యే డైరీ

**తాడిపత్రి :** ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

## రైతు సంక్షేమ సేవా సంఘం కమిటీ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న రైతుసంఘం నాయకులు

**తాడిపత్రిరూరల్ :** రైతులకు, ప్రభుత్వానికి మైత్రీబంధాన్ని పెంచేందుకు కులమతాలకతీతంగా కమిటీలు ఏర్పాటు చేయడమైందని ప్రకాశం జిల్లా రైతు సంక్షేమ సేవాసంఘం అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారావు తెలిపారు. స్థానిక రెవెన్యూ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో తాడిపత్రి నియోజకవర్గ సంఘం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఫలాలను ప్రతి పేదవాడికీ అందించే విధంగా ఈ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి కోట గాలిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించేందుకు సర్వే

**పెద్దవడుగూరు :** మండలంలోని పంచాయతీ గ్రామాల్లో ఉన్న ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించేందుకు 4వ తేదీ నుంచి పంచాయతీ కార్యాలయాల వద్ద సాధికారిక సర్వే నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. 4న పెద్దవడుగూరు, లక్షుంపల్లి, బుర్నాకుంట, ముప్పాలగుత్తి, 5న చిన్నవడుగూరు, మల్లేపల్లి, విరుపాపురం, జీ వెంకటాంపల్లి, 7న మేడిమాకులపల్లి, చింతలచెరువు, భీమునిపల్లి, రావులుడికి, పీ కొట్టాలపల్లి, వీరన్నపల్లి, 8న దిమ్మగుడి, కండ్లగూడూరు, అప్పేచర్ల, ఏ తిమ్మాపురం, చిట్టూరు, రాంపురం, చిత్రచేడు, 9న మిడుతూరు, క్రిష్టిపాడు, కాశేపల్లి, గుత్తిఅనంతపురం గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి సర్వే చేపడతామన్నారు. నేటికీ పక్కాగృహాలు లేనివారు దరఖాస్తు చేసుకుంటే గృహాలను మంజూరు చేస్తామన్నారు.

**యాడికిలో :** మండలంలో గురువారం నుంచి సొంతిల్లు లేని వారి వివరాలను సేకరించేందుకు ప్రత్యేక సర్వే చేయనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నాగమ్మ తెలిపారు. ప్రజా సాధికారిక సర్వేలో సేకరించిన వివరాల ఆధారంగా ఇల్లులేని వారి ఇళ్ల వద్దకు వెళ్లి అర్హులా కాదా అని ఆరా తీయనున్నట్లు తెలిపారు. ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓలతో మూడు ప్రత్యేక టీంలను ఏర్పాటుచేసి సర్వే చేయనున్నట్లు ఆమె తెలిపారు.

# నేడు ఆదర్శ హాస్టల్‌ను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

**యల్లనూరు :** మండలంలోని చిలమకూరు ఆదర్శ పాఠశాలలో బాలికల హాస్టల్‌ను ఎమ్మెల్యే యామినీబాల గురువారం ప్రారంభించనున్నట్లు టీడీపీ కన్వీనర్ శివయ్య తెలిపారు. ఉదయం 10 గంటలకు హాస్టల్‌ను ఆమె ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరుకావాలని ఆయన కోరారు.

**పుట్లూరులో :** మండలంలో గురువారం ఎమ్మెల్యే యామినీబాల పర్యటించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ బాలరంగయ్య తెలిపారు. ఆదర్శ పాఠశాలలో వసతి గృహాన్ని, బీసీ హాస్టల్‌ను ఆమె ప్రారంభిస్తారని తెలిపారు.

## సామాజిక తనిఖీపై శిక్షణ

**పెద్దవడుగూరు :** మండల కేంద్రంలోని స్త్రీనిధి భవనంలో ఉపాధిహామీ పనుల్లో జరిగిన అవినీతిపై సామాజిక తనిఖీ చేసేందుకు వీఎస్‌ఏలకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు బీఆర్పీ మురాక్ తెలిపారు. మండలంలో ఉపాధిహామీ పథకంలో రూ.5.80కోట్ల పనులు చేపట్టారన్నారు. వీటిని సామాజిక తనిఖీ బృందం 4వ తేదీన తనిఖీ చేస్తుందన్నారు.

## ఉపాధ్యాయుల నియామకం

**పెద్దవడుగూరు :** మండలంలోని విరుపాపురం, వీరన్నపల్లి, అప్పేచర్ల, మిడుతూరు గ్రామాల్లో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో వారి స్థానంలో 16 మంది నూతన ఉపాధ్యాయులను నియమించినట్లు ఎంఈఓ రాముడు తెలిపారు.

## అవెన్యూ ప్లాంటేషన్


మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతున్న కూలీలు

**తాడిపత్రిరూరల్ :** మండలంలోని 26 పంచాయతీలకు 26 కిలోమీటర్ల మేర ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మహిళా సంఘాలకు ప్రభుత్వం నుంచి అవెన్యూ ప్లాంటేషన్ మంజూరైందని వెలుగు ఏపీఎం వీరాస్వామి తెలిపారు. పథకంలో భాగంగా రోడ్డుకిరువైపులా కిలోమీటర్‌కు 400 పూలు, పండ్లమొక్కలను నాటుతున్నామన్నారు. ప్రతి పంచాయతీకి ఒక కిలోమీటర్ మేర ఈ కార్యక్రమాన్ని చెపట్టామని ఆయన తెలిపారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం


ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సిబ్బంది, విద్యార్థులు

**తాడిపత్రిరూరల్ :** మండలంలోని పెద్దపొలమడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న విజయలక్ష్మి బదిలీపై వెళ్లడంతో ఆమెను బుధవారం పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు హరినారాయణరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి 8 సంవత్సరాల నుంచి ఎంతో క్రమశిక్షణతో పనిచేస్తూ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కృపావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

**గార్లదిన్నె:** మండలంలో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు గాయపడ్డారు. సంజీవపురం గ్రామం వద్ద బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాలు మేరకు అనంతపురం పట్టణానికి చెందిన ఓబులేసు పని నిమిత్తం యర్రగుంట్లకు వెళ్లి తిరిగి వస్తుండగా సంజీవపురం వద్ద ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో ఓబులేసుకు గాయాలయ్యాయి. అతనిని 108 వాహనం ద్వారా అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పుట్లూరు మండలం శెనగలపాడు గ్రామానికి చెందిన సావిత్రమ్మ ముంటిమడుగులో ఉన్న తన కూతురు వద్దకు వెళ్లేందుకు ఎగువపల్లి గ్రామం వద్ద దిగింది. ఎగువపల్లిలో రోడ్డు దాటుతుండగా అనంతపురం నుంచి గుత్తివైపుకు వెళ్తున్న కారు ఢీకొనింది. ఈ ప్రమాదంలో సావిత్రమ్మకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు జమేదార్ సత్యనారాయణ తెలిపారు.




నెహ్రూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దృశ్యం, ఆలనాపాలన కరువైన నెహ్రూ పార్కు ఆక్రమణల చెరలో గాంధీకట్ట

# నెహ్రూ పార్కు, గాంధీకట్ట అభివృద్ధికి మోక్షమెప్పుడో?

**● కౌన్సిల్‌లో నిధుల కేటాయింపుతో సరి... ● ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగని వైనం**

**తాడిపత్రి :** పట్టణ సుందరీకరణలో భాగంగా గాంధీకట్ట, నెహ్రూ పార్కులను అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ అధికారులు ముందుకొచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాలననుసరించి వీటికి సంబంధించి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం కూడా చేశారు. వీటికోసం రూ.50లక్షలను కేటాయించారు. గతంలో కూడా పలు పర్యాయాలు వీటి అభివృద్ధి కోసం ప్రయత్నాలు జరిగినా ఆచరణకు నోచుకోలేదు. అధికారుల నిర్లక్ష్యమో, నిధుల కొరతో లేక మరే ఇతర కారణాలో తెలియదుకానీ జాప్యం జరుగుతూవస్తోంది. ఒకప్పుడు ఒక వెలుగు వెలిగిన నెహ్రూ పార్కు నేడు దిష్టిబొమ్మను తలపిస్తోంది. స్వాతంత్ర్యం పూర్వం నుంచి నెహ్రూ పార్కు ఉంది. 1990వరకు నెహ్రూ పార్కు అత్యంత సుందరంగా ఉండేది. పెద్దపెద్ద చెట్లు ఉండి ఆహ్లాదకరంగా కనిపించేది. అప్పట్లో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు కూడా ఈ పార్కులో జరిగేవి. 1952 అక్టోబర్ 30న అప్పటి మున్సిపల్ చైర్మన్ కర్నాటి రంగయ్య ఈ పార్కులో నెహ్రూ పాలరాతి విగ్రహాన్ని ఏర్పాటుచేశారు. పార్కులో రేడియోను ఏర్పాటుచేశారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ తెలుగు వార్తలు వినేందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్దఎత్తున జనాలు పార్కుకు వచ్చేవారు. వారిలో ప్రముఖ వ్యక్తులు కూడా ఉండేవారు. కానీ రానురాను ఈ పార్కు ఆలనాపాలనా కరువైంది. ప్రస్తుతం పాలరాతి నెహ్రూ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. కేవలం విగ్రహానికి సంబంధించిన చిహ్నాం మాత్రం ఉంది. పలుమార్లు మరమ్మతుల పేరుతో వేలాది రూపాయలు ఖర్చుచేశారు. ప్రస్తుతం పార్కులో వాటర్‌ట్యాంకును ఏర్పాటుచేశారు. వ్యక్తిగత మరుగుదొడ్లకు సంబంధించిన వాటిని తయారుచేసే కార్యక్రమం కూడా కొంతకాలం జరిగింది. నెలరోజుల వరకు పార్కు సమీపంలో హెల్త్ కమ్యూనిటీ హాలులో పోలీస్‌స్టేషన్ ఉండేది. పోలీస్‌స్టేషన్ పుట్లూరు రోడ్డు సర్కిల్‌కు వచ్చినా సీజ్ చేసిన వివిధ వాహనాలు పార్కులో ఉంటున్నాయి. అధ్వానస్థితిలో ఉన్న పార్కును పునరుద్ధరించేందుకు రూ.40లక్షలు కేటాయించారు. ఈ కేటాయింపులు కేవలం పేపర్‌కే పరిమితం కాకుండా సాధ్యమైన త్వరలో ఆచరణకు నోచుకొని నెహ్రూ పార్కుకు పూర్వవైభవం తీసుకొస్తే తాడిపత్రి చరిత్రలో మచ్చుతునకగా నిలిచిపోతుంది. మరోవైపు పట్టణంలోని వారాంతపు మార్కెట్ వద్ద ఉన్న గాంధీకట్ట కూడా ఎలాంటి ఆదరణకు నోచుకోలేదు. గతంలో కూడా గాంధీకట్ట చుట్టూ పార్కు, గాంధీ విగ్రహం ఏర్పాటు తదితర వాటికోసం ప్రయత్నాలు కూడా జరిగాయి. అప్పట్లో కౌన్సిల్ తీర్మానం కూడా జరిగింది. కానీ ఇంతవరకు పట్టించుకోలేదు. స్వాతంత్ర్య సంగ్రామం కాలంలో విరాళాల కోసం మహాత్మాగాంధీ తాడిపత్రికి వచ్చిన సమయంలో ఈ ప్రాంతంలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆయన ప్రసంగించిన ప్రాంతాన్ని గాంధీకట్టగా నామకరణం చేశారు. ప్రస్తుతం ఎలాంటి ఆలనాపాలనా లేకుండా మందుబాబులకు వేదికగా మారింది. గాంధీకట్ట సుందరీకరణ కోసం కౌన్సిల్ రూ.10లక్షలను కేటాయించడం పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు. గాంధీకట్టను కూడా గతంలో మాదిరి కౌన్సిల్ తీర్మానానికి మాత్రమే నిధులను పరిమితం చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు వ్యవహరించి మహాత్ముని పాదస్పర్శకు చిహ్నాంగా నిలిచిన గాంధీకట్టను ఒక స్మారకచిహ్నాంగా మార్చాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**పెద్దవడుగూరు :** ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ఎస్‌ఐ రమణారెడ్డి సూచించారు. మండలకేంద్రంలో ద్విచక్రవాహనదారులకు హెల్మెట్లు వినియోగించడంపై బుధవారం ఎస్‌ఐ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినపుడు హెల్మెట్ ధరించకపోతే మృత్యువాత పడే అవకాశం ఉందన్నారు. మీపై మీ కుటుంబసభ్యులు ఆధారపడి జీవిస్తుంటారని, వారిని దృష్టిలో ఉంచుకొని ద్విచక్రవాహనాలను నడపాలని సూచించారు.

**ఎస్‌ఐ పల్లెనిద్ర :** మండలంలోని గుత్తిఅనంతపురం గ్రామంలో ఎస్‌ఐ రమణారెడ్డి సిబ్బందితో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలు శాంతియుతంగా జీవించాలని, ఎలాంటి ఘర్షణలకు పాల్పడకూడదన్నారు. సమస్యలేవైనా వస్తే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేసి న్యాయం పొందాలే తప్ప ఘర్షణలకు పాల్పడవద్దన్నారు.

**యాడికిలో :** మండలంలోని వేములపాడు గ్రామం వద్ద బుధవారం ఎస్‌ఐ కత్తిశ్రీనివాసులు వాహనాలు తనిఖీ చేశారు. హెల్మెట్లు, సీటుబెల్టులు ధరించకుండా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడుపుతున్న 30 మందికి రూ.5వేల అపరాధరుసుం విధించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మరోసారి ఇలా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్‌ఐతో పాటు సిబ్బంది వెంకటరాముడు, రాజు, సుదర్శన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి ఉన్నారు.

## 'హెచ్చెల్సీ కాలువకు లైనింగ్ వేస్తే ఉద్యమిస్తాం'

**గార్లదిన్నె:** ఎంపీఆర్‌డ్యాం దక్షిణ కాలువకు లైనింగ్ పనులు చేపడితే ఉద్యమిస్తామని సీపీఐ జిల్లా సభ్యుడు ప్రసాద్ హెచ్చరించారు. ఎంపీఆర్ డ్యాం దక్షిణ కాలువకు లైనింగ్ పనులు చేస్తున్నట్లు తెలుసుకున్న సీపీఐ నాయకులు బుధవారం మర్తాడు సమీపంలో కాలువ వద్దకు వెళ్లి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ హెచ్చెల్సీ కాలువ లైనింగ్ పనులు చేస్తే భూగర్భ జలాలు అడుగంటిపోతాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, మండల కార్యదర్శి రాజశేఖర్ శెట్టి, లక్ష్మీనారాయణమ్మ, నాగమ్మ, రమేష్‌రెడ్డి, రాముడు, చంద్రశేఖర్, పరశురాముడు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

## పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నారులు

**శింగనమల:** అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలు, గర్భిణులు, పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం సక్రమంగా అందించాలని ఐసీడీఎస్ కో-ఆర్డినేటర్ రామాంజనేయులు సిబ్బందికి సూచించారు. బుధవారం స్థానిక 4వ అంగన్‌వాడీ సెంటర్, ఎస్సీ మినీ సెంటర్‌తో పాటూ రాచేపల్లి గ్రామంలో పిల్లలు, గర్భిణులకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు లక్ష్మీదేవమ్మ, రుషింగమ్మ, రామంజినమ్మ పాల్గొన్నారు.

**పుట్లూరులో :** పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు తాపించాలని వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి సూచించారు. మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం గర్భిణులు, బాలింతలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## 123 మందికి జింక్, జిప్సం పంపిణీ

**నార్పల:** మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో బుధవారం 123 మంది రైతులకు జింక్, జిప్సం పంపిణీ చేశామని వ్యవసాయాధికారి వెంకట్ కుమార్ తెలిపారు.

**సినిమా గైడ్**

**ఉరవకొండ**

| | | |
|---|---|---|
| మల్లేశ్వరి | : | ఫిదా |
| వెంకటేశ్వర | : | దువ్వాడ జగన్నాథమ్ |
| బాలాజీ | : | గౌతమ్‌నందా |

## వర్షం కోసం విరాటపర్వ పారాయణం

**బెళుగుప్ప:** మండలకేంద్రంలో బుధవారం వర్షం కోసం ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక వినాయక ఆలయంలో గణపతి పూజ చేసి విరాట పర్వాన్ని పఠించారు. దీంతో పాటు గ్రామస్థులు బొడ్రాయికి 108బిందెలతో జలాభిషేకం నిర్వహించి పూజలు చేపట్టారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, దొణప్ప, వన్నూరప్ప, తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి, హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నాళ్లో ఈ తంటా..?

**- ఆరు బయటే మధ్యాహ్న భోజనం**
**- వంట గదులు లేక ఏజెన్సీ నిర్వాహకుల ఇబ్బందులు**

**విడపనకల్లు:** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరుబయటే మధ్యాహ్న భోజనాన్ని వండుతున్నారు. దీంతో వర్షాకాలం తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తోందని ఏజెన్సీ నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గాలికి చెత్తాచెదారం తినుబండారాలపై పడుతున్నాయని విద్యార్థులు వాపోతున్నారు. నిత్యం 600 మందికి పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తుంటారు. వంట గది లేక పోవడంతో తరగతిగది గోడ పక్కన మధ్యాహ్నం భోజన వంటలు చేస్తున్నారు. వంటలను ఆరుబయట చేస్తున్నా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. మండలంలోని గడేకల్లు, కొట్టాలపల్లి, హావళిగి, కరకముక్కల, పాల్తూరు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా వంట గదులు లేక ఆరుబయటే వంటలు చేస్తున్నారు. అధికారులు స్పందించి వంట గదులు ఏర్పాటు చేయాలని ఏజెన్సీ నిర్వాహకులు కోరుతున్నారు.



గోడ వారగా వంట చేస్తున్న దృశ్యం

### కళ్లు పోయే పరిస్థితి



ప్రతి రోజు మధ్యాహ్న భోజనాన్ని ఆరుబయటే చేస్తున్నాం. వంట చేసేటప్పుడే వచ్చే పొగతో మా కళ్లు పోయే పరిస్థితి ఏర్పడింది. అధికారులు, రాజకీయ నాయకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. వంట గది నిర్మిస్తే సమస్య తీరుతుంది.

**- ఆదెమ్మ, ఏజెన్సీ నిర్వాహకురాలు**

### దుమ్ము, ధూళిపడుతోంది



ఆరుబయటే కాయగూరలు, ఆకు కూరలను కోస్తున్నాము. దీంతో దుమ్ము, ధూళి పడుతోంది. ఒకరు పొయ్యి వద్ద ఉంటే నలుగురు కాయగూరల వద్ద ఉండాల్సి వస్తోంది, వంట గది ఉంటే కాయగూరలు, బియ్యాన్ని అక్కడే సిద్ధం చేసుకుంటాము.

**- లింగమ్మ, ఏజెన్సీ నిర్వాహకురాలు**

### ప్రతిపాదనలు పంపాం

వంట గదుల కోసం ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే వంట గదులు నిర్మిస్తాము. కొన్ని ప్రాథమిక పాఠశాలలో వంట గదులు లేవు. అన్ని పాఠశాలలకు వంట గదులను నిర్మించే ఏర్పాటు చేస్తాం.

**- చలపతి, ఎంఈఓ**

## అర్హులందరికీ పక్కా ఇళ్ల మంజూరుకు చర్యలు



కాలువపల్లిలో గ్రామసభను నిర్వహిస్తున్న అధికారులు

**బెళుగుప్ప:** ఇల్లులేని నిరుపేదలందరికి ప్రభుత్వం పక్కా ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటోందని అధికారులు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కాలువపల్లి, శ్రీరంగాపురం, అంకంపల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కాలువపల్లిలో 398, అంకంపల్లిలో 202, శ్రీరంగాపురంలో 304మంది తమకు ఇళ్లు లేవని ప్రజాసాధికారిక సర్వేలో అర్జిలిచ్చారు. వీటిపై బుధవారం విచారణ చేపట్టారు. అంకంపల్లిలో తహసీల్దార్ వెంకటాచలపతి, శ్రీరంగాపురంలో ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, కాలువపల్లిలో హౌసింగ్ ఏఈ హరినాయక్ మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ జయరాములు, వీఆర్‌ఓ గంగన్న, గ్రామ కార్యదర్శి జగదీష్, సర్పంచ్ మల్లికార్జున నాయక్, ఉపసర్పంచ్ నీలకంఠారెడ్డి, టీడీపీ నాయకులు జీవరత్నం, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద తప్పించాలని వినతి

**విడపనకల్లు:** మండలంలోని మాళాపురం గ్రామాన్ని కోతుల బెడద నుంచి కాపాడాలని జడ్పీటీసీ సభ్యుడు తిప్పయ్య, వైసీపీ నాయకుడు జయరాములు బుధవారం ఎంపీడీఓ షకిలాబేగంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు తిప్పయ్య మాట్లాడుతూ మాళాపురం గ్రామంలో వందల సంఖ్యలో కోతులను ఎక్కడి నుంచో తెచ్చి వదిలారన్నారు. కోతులు పొలాలల్లో మహిళలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. వీటిని పంచాయతీ అధికారుల ద్వారా ఫారెస్ట్ అధికారులకు తెలియజేసి ప్రజలను కోతుల బెడద నుంచి కాపాడాలని కోరారు.

## ఘనంగా ఎర్ర చెరువు మారెమ్మదేవత విగ్రహ ప్రతిష్ఠ

**బెళుగుప్ప:** మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ కట్టపై నూతనంగా నిర్మించిన ఆలయంలో ఎర్ర చెరువు మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణలతో హోమాలు చేశారు. రామసాగరం జయ న్న స్వామి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాన్ని చేపట్టారు. మండలంలోని వీరాంజనేయ కొట్టాల, కోనంపల్లి, దుద్దేకుంట, కాలువపల్లి, రామసాగరం, అంకంపల్లి, తదితర గ్రామాల ప్రజలు విరాళాలతో ఈ ఆలయాన్ని నిర్మించారు.



ప్రత్యేకాలంకరణలో మారెమ్మ దేవత

# వర్షం వస్తే చాలు...

**వజ్రాల కోసం అన్వేషిస్తున్న వివిధ ప్రాంతాల ప్రజలు**



వజ్రాల కోసం అన్వేషిస్తున్న మహిళలు(ఫైల్)

**వజ్రకరూరు:** మండలంలో వర్షం కురిసిందంటే చాలు వివిధ ప్రాం తాలకు చెందిన వ్యక్తులు వజ్రలు దొరకుతాయేమోనని వాలిపోతారు. అదృష్టం కలిసి వస్తే ఆర్థిక ఇబ్బందుల నుంచి బయడపడవచ్చన్న ఆశతో ప్రజలు వజ్రల కోసం అన్వేషిస్తున్నారు. విత్తనం వేసిన రైతులు ప్రజలను పొలాల్లోకి రాకుండా అడ్డుకుంటుంటారు.

ఈ క్రమంలో బీడు భూములుగా ఉన్న పొలాల్లోకి వెళ్లి రాళ్లలో తమ అదృష్టాన్ని వెతుక్కుంటారు. మండల కేంద్రంతో పాటు సూళ్లూరుపేట, అద్దంకి, గుంటూరు, కడప, అనంతపురం నుంచి ప్రజలు వజ్రాల కోసం తరలివస్తుంటారు.

## రామచంద్రాపురంలో తల్లిపాల వారోత్సవాలు

**కూడేరు:** మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని చెప్పారు. గర్భవతులు, బాలింతలు పౌష్ఠికాహారాన్ని విరివిగా తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా, బలంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లీలావతి, చంద్రామహేశ్వరి పాల్గొన్నారు.

## నేడు రైతు సేవలో రెవెన్యూ శాఖ

**బెళుగుప్ప:** రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు మండలంలోని ఎర్రగుడి గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వెంకటాచలపతి తెలిపారు. రైతులు తమ భూ సమస్యలు అధికారులకు తెలిపితే పరిష్కరిస్తారన్నారు. శుక్రవారం తగ్గుపర్తిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

## వైభవంగా ఆంజనేస్వామి విగ్రహ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన ఆంజనేయస్వామి విగ్రహం



పూజా కార్యక్రమంలో పాల్గొన్న పయ్యావుల శ్రీనివాసులు

**ఉరవకొండ:** మండలంలోని రాచేపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి, లలితాదేవి, నవగ్రహాల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో దీక్షా హోమం చేపట్టారు. ఉదయం 9-35 గంటలకు దేవతా యంత్ర ప్రతిష్ఠ, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం పూర్ణాహుతి చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో పయ్యావుల శ్రీనివాసులు, తెలుగు యువత అధికార ప్రతినిధి మదమంచి శ్రీనివాసులు, సర్పంచు వెంకటేశ్ ప్రభు, మాజీ సర్పంచు వేలూరి కేశన్న, తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు కేజీబీవీకి నూతన ఎస్‌ఓ

**కూడేరు:** స్థానిక కేజీబీవీకి నూతన ఎస్‌ఓ నియమితులైన ఉమాదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తాడిపత్రి మైనార్టీ కేజీబీవీ నుండి ఆమె కూడేరుకు బదిలీ అయ్యారు. గత కొంత కాలంగా కూడేరు కేజీబీవీకి ఇన్‌చార్జ్ ఎస్‌ఓగా అరుణాదేవి విధులు నిర్వహిస్తుండేవారు. ఈ క్రమంలో ఉన్నతాధికారులు రెగ్యులర్ ఎస్‌ఓగా ఉమదేవిని నియమించారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్ఠికాహార వారోత్సవాలు

**విడపనకల్లు:** మండలంలోని మాళాపురం, వేల్పుమడుగు, కరకముక్కల గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్ఠికాహార వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు పౌష్ఠికాహారాన్ని తీసుకుని ప్రసవ సమయాల్లో తల్లీబిడ్డల ఆరోగ్యా న్ని కాపాడుకోవాలన్నారు. చిన్నపిల్లల్లో శారీరక పెరుగుదల ఉండాలంటే గుడ్డు, పాలు, పౌష్ఠికాహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేసే పౌష్ఠికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కృష్ణవేణి, వరలక్ష్మి, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



మాళాపురంలో పౌష్ఠికాహార వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం